సంపుటము–3
సమావేశము–XXX
నంబరు. 2

వెల : రూ. 9–00
23 మార్చి, 2018
శుక్రవారము
విళంబి నామ సం.
చైత్ర శు. 6

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు
# ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

## విషయ సూచిక

| క్రమ సంఖ్య | విషయం | పేజీ నం. |
|---|---|---|
| (1) | ప్రశ్నోత్తరాలు | 01–29 |
| (2) | సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు | 29–31 |
| 1. | ఆర్థిక శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు, 2017, ఆంధ్రప్రదేశ్ వస్తువులు, సేవల పన్ను చట్టం నియమావళి యొక్క క్రింది నోటిఫికేషన్ల ప్రతులను, 2017, ఆంధ్ర ప్రదేశ్ వస్తువులు, సేవల పన్ను చట్టంలోని 166 సెక్షన్ క్రింద ఆవశ్యకమైన విధంగా సభా సమక్షంలో ఉంచుతారు. | |
| i. | 08.12.2017 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు–II) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్. నం.581. | |
| ii. | 10.01.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు–II) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్. నం.18. | |
| iii. | 24.01.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు–II) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్. నం.35. | |
| iv. | 16.02.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు–II) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్. నం.82. | |
| 2. | ఆర్థిక శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు, జారి చేసిన ఈ క్రింది నోటిఫికేషన్ల ప్రతులను 2017, ఆంధ్రప్రదేశ్ వస్తువులు, సేవల పన్ను చట్టంలోని 166 సెక్షన్ క్రింద ఆవశ్యకమైన విధంగా సభా సమక్షంలో ఉంచుతారు. | |

i. 24.01.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-॥) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.32.
ii. 24.01.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-॥) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.33.
iii. 24.01.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-॥) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.34.
iv. 24.01.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-॥) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.36.
v. 16.02.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-॥) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.83.
vi. 16.02.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-॥) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.84.
vii. 16.02.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-॥) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.85.
viii. 16.02.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-॥) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.86.
ix. 16.02.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-॥) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.87.
x. 14.02.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-॥) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.76.
xi. 12.12.2017 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-॥) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.582.
xii. 12.12.2017 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-॥) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.583.
xiii. 12.12.2017 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-॥) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.584.
xiv. 12.12.2017 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-॥) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.585.
xv. 12.12.2017 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-॥) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.586.
xvi. 12.12.2017 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-॥) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.587.

xvii. 12.12.2017 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.588.

xviii. 12.12.2017 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.589.

xix. 12.12.2017 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.590.

xx. 12.12.2017 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.591.

xxi. 12.12.2017 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.592.

xxii. 12.12.2017 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.593.

xxiii. 12.12.2017 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.594.

xxiv. 12.12.2017 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.595.

xxv. 12.12.2017 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.596.

xxvi. 12.12.2017 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.597.

xxvii. 12.12.2017 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.598.

xxviii. 12.12.2017 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.599.

xxix. 12.12.2017 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.600.

xxx. 19.02.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.88.

xxxi. 19.02.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.89.

xxxii. 19.02.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్.నం.90.

xxxiii. 19.02.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ. ఎం.ఎస్.నం.91.

xxxiv. 19.02.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ. ఎం.ఎస్.నం.92.

xxxv. 19.02.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ. ఎం.ఎస్.నం.93.

xxxvi. 19.02.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ. ఎం.ఎస్.నం.94.

xxxvii. 19.02.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ. ఎం.ఎస్.నం.95.

xxxviii. 19.02.2018 తేదీగల రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జి.ఓ. ఎం.ఎస్.నం.97.

(3) సభా కార్యక్రమం – ప్రత్యేక ప్రస్తావనలు 32-33

(4) సభా కార్యక్రమం – అర్జీ సమర్పణ 33-33

(5) గృహ నిర్మాణంపై లఘు చర్చ 34-65

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | శ్రీ ఎన్. ఎం.డి. ఫరూక్ |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీమతి పామిడి శమంతకమణి |
| | | శ్రీ వాకాటి నారాయణ రెడ్డి |
| | | శ్రీ బొడ్డు నాగేశ్వర రావు |
| కార్యదర్శి (ఇన్‌ఛార్జ్) | : | శ్రీ ఎమ్. విజయరాజు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ కె. రాజకుమార్ |
| | | శ్రీమతి ఆర్. వనితారాణి |
| | | డా. వై. కామేశ్వరి |
| | | శ్రీ ఇ. సంజీవరావు |
| | | శ్రీ కె. వెంకటేశ్వరరావు |
| | | శ్రీ డి. జగన్‌మోహన్‌రావు |
| | | శ్రీ బి. ప్రభాకరరావు |
| | | శ్రీమతి కె. భారతి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్

## శుక్రవారం, 23వ తేది, మార్చి, 2018

----

(సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది)

( మిస్టర్ చైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు )

## 1.ప్రశ్నోత్తరాలు

**MR. CHAIRMAN:** Question No.9966.

### అర్ టి ఇ చట్టాన్ని అమలు చేయడం

ప్రశ్న నెంబరు.9966 (111)

**శ్రీమతి టి. రత్నాబాయి, ఎం.ఎల్.సి.,**

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

**అ)** రాష్ట్రంలో పిల్లల ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు (అర్ టి ఇ) చట్టం – 2009 అమలుపై మరియు విద్యా నాణ్యతపై ఆ చట్టం ప్రభావం గురించి ప్రభుత్వం ఏదేని మదింపు చేపట్టిందా;

**ఆ)** అయితే, అందుకు సంబంధించిన వివరాలేమిటి?

**గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు) :**

అ & ఆ)

విద్యా నాణ్యతను మెరుగుపరచడానికి 2009, ఆర్ టి ఇ చట్టంలో స్పష్టంగా నిర్ణయించిన విధంగా అన్ని సదుపాయాలను కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం అవసరమయిన చర్యలన్నింటిని చేపడుతున్నది. అర్ టి ఇ చట్టం అమలును జిల్లా కలెక్టరు నియంత్రణ క్రింద పాఠశాల స్థాయిలో పాఠశాల నిర్వహణా కమిటి మరియు ప్రధానోపాధ్యాయులు, మండల స్థాయిలో మండల విద్యాధికారి/డిప్యూటీ విద్యాధికారి, జిల్లా స్థాయిలో జిల్లా విద్యాధికారులచే క్షుణ్ణంగా పర్యవేక్షింపచేయడమవుతున్నది. ఆర్ టి ఇ చట్టం – 2009ని పటిష్టవంతంగా అమలు చేయడానికి ప్రజల నుండి అందిన సమస్యలను తగురీతిగా పర్యవేక్షించడం కోసం రాష్ట్రస్థాయిలో ఆర్ టి ఇ సెల్ ను ఏర్పాటు చేయడమయింది.

ఆర్ టి ఇ చట్టం ప్రకారంగా, ప్రతి స్థాయిలో (ఆర్ టి ఇ చట్టంలో సూచించిన ఎన్ టైటిల్‌మెంట్స్) విద్యా నాణ్యతను మెరుగు పరిచే లక్ష్యంతో ప్రభుత్వం అనేక చర్యలను తీసుకుంటున్నది. కొన్ని చర్యల జాబితాను ఈ దిగువ పేర్కొనడమయింది.

i. బాలుడు/బాలిక జనావాసానికి 1 కి.మీ. నడక దూరంలో ప్రాథమిక పాఠశాలలు మరియు 3 కి.మీ. నడక దూరంలో ప్రాథమికోన్నత పాఠశాలలను ఏర్పాటు చేయడం.

ii. పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు మెరుగుపర్చడం.

iii. సరిపడినన్ని తరగతి గదులు.

iv. గ్రంథాలయాలు, ప్రయోగశాలలను ఏర్పాటు చేయడం.

v. త్రాగునీటి సదుపాయాలు, బాల బాలికల కోసం విడివిడిగా మరుగుదొడ్లు, ప్రహరీగోడలు.

vi. ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయడం/స్థాయిని పెంచడం.

vii. మధ్యాహ్న భోజనం (3 రోజులు గ్రుడ్డుతో సహా) సమకూర్చడం.

viii. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులందరికి ఏకరూప దుస్తులు మరియు పాఠ్యపుస్తకాలు సమకూర్చడం.

ix. ఆడియో, విజువల్ బోధనా పద్ధతులను తీసుకురావడానికి తరగతి గదులలో కంప్యూటర్లు, ఎల్.సి.డి ప్రొజెక్టర్లు, స్క్రీన్లను సమకూర్చడం.

x. ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల బయోమెట్రిక్ హాజరు.

xi. ఇన్-సర్వీసు టీచరు శిక్షణలు నిర్వహించడం.

xii. తరగతిలో వెనుకబడిన విద్యార్థులకు సంబంధించి రెమిడియల్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం.

xiii. సుదూర ప్రాంతాలలోని విద్యార్థులు పాఠశాలలకు హాజరు కావడానికి రవాణా సదుపాయం కల్పించడం.

xiv. బడికి వెళ్లాలని, మధ్యలో బడి మానివేసిన మరియు వలస వచ్చిన పిల్లల కోసం రాష్ట్రం అంతటా కాలానుగుణమైన హాస్టళ్లను మరియు ఎక్కడికక్కడ పాఠశాలలను ఏర్పాటు చేయడం.

xv. బడికి వెళ్లని పిల్లలను పాఠశాలల్లో పేర్లు నమోదు చేయడం, తిరిగి పాఠశాలల్లో చేర్చడానికి కార్యక్రమాలు.

xvi. బాలికలు పట్టణంలోని అణగారిన వర్గాలకు చెందిన పిల్లలు మున్నగు వారి కోసం రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం.

**శ్రీమతి టి. రత్నాబాయి (నామినేటెడ్):** అధ్యక్షా, ఇప్పుడు మంత్రి గారు చాలా వివరాలు ఇచ్చారు. నేనైతే ఒక గిరిజన ప్రాంతం వారి విషయం కూడా వారితో మీ ద్వారా చెప్పదలచుకున్నాను. చాలా చోట్ల స్కూల్స్ ఉన్నాయి కానీ, బిల్డింగ్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. జడ్డంగి అనే గ్రామానికి సంబంధించి వార్తా పత్రికలో ఒక Photo Item కూడా వచ్చింది. ఒక పశువుల పాకలో అక్కడ వాళ్లు స్కూలు నిర్వహించడం జరుగుతుంది. మరి చాలా బిల్డింగులు కట్టినా కూడా ఈ పరిస్థితి ఎందుకుంటుందో దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. నిన్న గాక మొన్న ఎఫ్.ఎమ్.రేడియోలో నాకు చదువుకోవాలని ఉంది. నాలుగిళ్లలో పాచిపని చేసుకుంటున్నాను, నేనొక అమ్మాయిని, ఎవ్వరైనా దాతలుంటే నేను చదువుకుంటాను. దయచేసి చెప్పండి అని, చాలా ఒక రోజంతా కూడా ఎఫ్.ఎమ్.రేడియోలో ఎడ్వర్టైజ్‌మెంట్ చేస్తున్నారు. మరి దానికి మన ప్రభుత్వం తరఫున ఏమైనా సమాధానం ఇవ్వగలుగుతామా? మరి ఎందుకు ఈ రకంగా జరుగుతుంది? దయచేసి గౌరవ మంత్రిగారిని చెప్పవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

**డా. ఎ.ఎస్.రామకృష్ణ (ఉపాధ్యాయ నియోజకవర్గం – కృష్ణా, గుంటూరు):** అధ్యక్షా, ఈ ఆర్.టీ.ఇ యాక్ట్ అనేటటువంటిది మన ఏ.పీ.లోనే కాదు మన రాష్ట్రంలో బడి ఈడు గల పిల్లలందరిని బడిలో చేర్చడానికి సంబందించినది. నిర్బంధ ప్రాథమిక విద్యను తప్పనిసరిగా అమలు పరచాలని 2009 సంవత్సరంలో ఏర్పరచారు. 2010 సంవత్సరం ఏప్రిలు 01 తేదీ నుంచి ఇది అమలులోకి వచ్చింది. అయితే మన మంత్రిగారు చెప్పినట్లుగా చాలా కార్యక్రమాలు మన రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్.టీ.ఇ యాక్ట్‌ను అమలు పరచడానికి చర్యలు తీసుకుంది. అందుకు అభినందనీయం. కానీ, ఇవాళ దీని అమలు తీరు తెన్నులపై అనేకమైన సమావేశాలు జరిగినవి. చాలా మందికి దీని అమలు పైన అసంతృప్తి అనేటటువంటిది ఉన్నది. చేయాల్సినటువంటి పని చేయట్లేదు అనేటటువంటి అభిప్రాయం ముఖ్యమైనటువంటి విద్యా వ్యవస్థలలో ఉన్నది. ప్రధానంగా ఆర్.టీ.ఇ యాక్ట్‌లో ఉన్నదేమిటంటే, 25శాతం ప్రైవేటు స్కూళ్లలో వీకర్ సెక్షన్లవారికి అడ్మిషన్స్ కల్పించాలి అనే అంశం ఉంది. అది అమలు కావడం లేదు. అలాగే ఈ కార్పోరల్ పనిష్‌మెంటు అంటే భౌతిక శిక్ష అనేటటువంటిది ఇవ్వకూడదనే అంశం ఉంది. ప్రైవేటు స్కూల్‌లో పిల్లల దగ్గరనుంచి డొనేషన్లు కూడా తీసుకోకూడదు అనే అంశం ఉంది. అంతే కాకుండా, ఆర్.టీ.ఇ యాక్ట్‌ను అమలు పరచడానికి ప్రధానంగా రాష్ట్రస్థాయిలో బాలల పరిరక్షణ కమీషన్లు ఆర్.టీ.ఇ యాక్ట్ అమలు తీరు తెన్నులను అది పరిశీలించాలి అని ఆర్.టీ.ఇ యాక్ట్‌లో స్పష్టంగా ఉంది. మరి ఈ బాలల పరిరక్షణ కమీషన్ అనేటటువంటిది ఈ విషయంలో పని చేస్తుందా పని చేయడం లేదా, మరి 25 శాతం అడ్మిషన్స్ వీకర్ సెక్షన్స్‌కి ఇవ్వాల్సినటువంటి ప్రొవిజన్ ఏదైతే ఉందో 2009 యాక్టులో ఆ ప్రొవిజన్ అమలు జరుగుతుందా లేదా? కార్పొరల్ పనిష్‌మెంటుకు సంబంధించినటువంటి కేసులు ప్రభుత్వం దృష్టికేమయినా వచ్చినాయా? మరి ప్రైవేటు పాఠశాలల్లో డొనేషన్స్ వసూలు చేయకూడదంటున్నారు, డొనేషన్స్ వసూలు చేస్తున్నారా అనేటటువంటిది తెలుసుకోవలసినటువంటి ఆవశ్యకత వుంది. ఈ సందర్భంగా అమర్త్యసేన్

ఓత్ అనే పుస్తకంలో The country of first boys, "Our children remain in the dire state in which they are mainly because of the lack of political and social engagement and not because of the lack of resources" అనే మాటన్నారు. అంటే ఇవాళ రిసోర్సెస్ సమస్య కాదు, కమిట్‌మెంట్ అనేటటువంటిది చాలా ముఖ్యం. ప్రజల భాగస్వామ్యం అనేటటువంటిది చాలా ముఖ్యం. అందుకనే నిన్న ఎమ్మెల్సీలతో మీటింగ్ పెట్టినప్పుడు నేను మంత్రి గారితో కూడా ఏంచెప్పానంటే– గ్రామీణ ప్రాంతాలలో పట్టణ ప్రాంతాలలో ఎక్కడికక్కడ ప్రజలను భాగస్వామ్యం చేయడానికి ఈ యాక్టును అమలు పరచడానికి కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పి ఆవిధంగానే కేరళలో ఆవిధమైనటువంటి ప్రయత్నం జరిగింది కాబట్టి అక్కడ పూర్తి అక్షరాస్యత కూడా సాధించడం జరిగింది. మీ ద్వారా మంత్రి గారికి ఆ విధమైనటువంటి విన్నపం చేస్తున్నాను.

**శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ఉపాధ్యాయ నియోజకవర్గం – చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు):** అధ్యక్షా, అంశాలన్నిటిలోకి కీలకమైనది 14 ఏళ్ల లోపు పిల్లలు ఖచ్చితంగా బడిలో ఉండటం. మరి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో 14 ఏళ్లలోపు పిల్లలు బడిలో లేకుండా ఉన్నటువంటి వాళ్లు ఎంతమంది? అనేక రకాలైనటువంటి సర్వేలు, సమీక్షలు చేసిన తరువాత ఈ నంబరు తేలలేదు. ఇప్పుడు లేటెస్టుగా కొంచెం జాగ్రత్తగా పట్టుకొచ్చినందువల్ల 1.03 లక్షల మంది పిల్లలు బడి బయట ఉన్నారు అనే ఒక అంచనాకు వచ్చారు. ఇది దాదాపు రెండు లక్షల దాకా కూడా పెరగొచ్చు. ఈ రెండు లక్షల మందికి లేదా లక్ష మందిని బడి లోపలికి తీసుకు రావడానికి ఒక కాంక్రీటు ప్రోగ్రామ్ ఏదైనా మీ దగ్గర ఉందా? దీనిని గురించి మంత్రి గారిని కోరుతున్నాను అధ్యక్షా. నా సూచన ఏమిటంటే మండలం లెవెల్‌లో దీనికొక నైవాసిక వ్యవస్థను ఏర్పాటు చేసి, కనీసం రెండు సంవత్సరాల పాటు ఆ బడి బయట ఉన్న పిల్లలను తీసుకువచ్చి, వాళ్లకు మినిమమ్ ప్రమాణాలు కలిగించి, రెగ్యులర్ పాఠశాలల్లో చేర్చేదానికి ఒక వ్యవస్థ ఉండాలి. ఈ సంవత్సరం రూ.100కోట్ల వరకు దానికి కేటాయించడం కూడా జరిగింది కాబట్టి, ఇదేదో స్వచ్ఛంద సంస్థలకు అప్పచెప్పి చేతులు దులుపుకోవడం కాకుండా వ్యవస్థీకృతం చేసి, బడి బయట ఉన్నటువంటి పిల్లలందరికి రైట్ టు ఎడ్యుకేషన్–మిగతావన్నీ ఎందుకు రైట్ టు ఎడ్యుకేషన్‌లో ఇప్పుడు మనకి 31వ స్థానంలో 26వ స్థానంలో ఉన్నామని మాటిమాటికి ఎందుకు చెప్పకోవలసి వస్తుందనంటే అసలు డైటు లెక్కల ప్రకారం చూస్తే బడి వయసులో ఉండే పిల్లలెంతమంది ఉన్నారు? బడిలో ఎంతమంది ఉన్నారు అనే రెండు లెక్కలు చూస్తే ఆరు లక్షలు తేడా వస్తుంది. సరే ఈ లెక్కలు ప్రొజెక్షన్లు, మదర్సాలు లాంటి వాటిల్లో ఉండే పిల్లలను లెక్కించకపోవడం వల్ల కరెక్టు కాదనుకోండి. అయినా కూడా మేమేమి అభిప్రాయపడుతున్నామంటే ఎంత తక్కువేసుకున్నా 14 ఏళ్ల లోపు పిల్లలు బడి బయట ఉండేటటువంటి వాళ్లు రెండు లక్షలమంది చాలా సులభంగా ఉన్నారు. దీని గురించి అన్నిటికంటే ముందు పట్టించుకోవాలని చెప్పి నేను కోరుతున్నాను. మంత్రి గారు దీని పైన ఒక స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను.

ఉ.10.10

**డా. గాదె శ్రీనివాసులు నాయుడు (ఉపాధ్యాయ నియోజకవర్గం – శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం):** అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి సహకారంతో విద్యాశాఖ మంత్రిగారు విద్యాపరంగా చాలా రిఫార్మ్స్

తీసుకువస్తున్నారు. అదేవిధంగా ఎన్నో రకాలుగా మాతో కూడా తరచూ సమావేశాలు నిర్వహిస్తూ, సూచనలు, సలహాలు తీసుకుని విద్యార్థి కేంద్రీకృతంగా మన ప్రభుత్వ పాఠశాలలను ఏ రకంగా బలోపేతం చేయాలనే అంశం మీద శ్రద్ధ పెడుతున్నందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అయితే ప్రధానంగా ఆర్.టి.ఇ యాక్ట్ అనేది పిల్లల్ని సంరక్షించడం కోసం, వారికి విద్యాహక్కును బాధ్యతగా అప్పగించడం కోసం ఏర్పాటు చేశారు. ఈ యాక్ట్‌లో 14 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న విద్యార్థులందరికీ ఉచితంగా విద్యను అందించాలనేది ప్రధాన అంశము. అయితే విద్యను ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా అందిస్తున్నారు, ఏరకంగా కూడా ఒక్క రూపాయి కూడా తీసుకోవడం లేదు. అయితే ఈ యాక్ట్ అనేది కేవలం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందా, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వర్తించదా అనే దాని గురించి కూడా సమీక్షించాలని కోరుతున్నాను.

రెండవ అంశము, 14 సంవత్సరాలలోపు ఉన్న విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు ప్రైవేటు పాఠశాలలు సహకరించని పక్షంలో ఒక చట్టం చేసి ఈ రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలన్నీ కూడా 14 సంవత్సరాలు దాటిన విద్యార్థులకు మాత్రమే పాఠశాలలు నిర్వహించుకోవాలి, 14 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యనభ్యసించేలా వసతులు ఏర్పాటు చేసుకుని చట్టంలో మార్పు చేసుకునే అవకాశం ఉన్నదా అని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

**శ్రీ పి.వి.ఎన్ మాధవ్ (పట్టభద్రుల నియోజకవర్గం – శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం):** అధ్యక్షా, ఆర్.టి.ఇ యాక్ట్ అనేది ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే కాకుండా ప్రైవేటు స్కూల్స్‌కు కూడా వర్తింప చేయాలని చెబితే కూడా అనేక కార్పోరేట్ స్కూల్స్ విపరీతంగా ఫీజులు వసూలు చేయడం, అనేక రకాలైన ఇబ్బందులకు గురిచేయడం జరుగుతోంది. నిర్బంధ విద్యను కొన్ని ప్రాంతాలలో అమలు చేయడం జరుగుతోంది. దీనితోపాటు మాతృభాషలోనే ప్రైమరీ ఎడ్యుకేషన్ ఉండాలని చెప్పడం జరిగింది. అయితే మాతృభాష పట్ల మన ప్రాంతంలోనే కొంత వివక్షత ఉన్నది. పిల్లలకు తెలుగు మాధ్యమంలో నేర్పడం కారణంగా వారి వికాసానికి ఉపయోగపడుతుంది. ఆవిధంగా ప్రభుత్వం తీసుకునే చర్యల గురించి గతంలో మాట్లాడడం జరిగింది. తప్పనిసరిగా ప్రాథమికస్థాయిలో మాతృభాషలోనే విద్యాబోధన జరగాలి. ఆవిధంగా జరిగేలా చేయాల్సిందిగా మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

**శ్రీ కత్తి నరసింహారెడ్డి(ఉపాధ్యాయ నియోజకవర్గం – కర్నూలు, అనంతపురం, కడప):** అధ్యక్షా, విద్యాహక్కు చట్టం ఏప్రిల్ 2010వ సంవత్సరం నుండి మన రాష్ట్రంలో అమలులోకి వచ్చిన నేపథ్యంలో 5 సంవత్సరాలలోపు ఆ లక్ష్యాలు నెరవేరాలి. అయితే ఐదు సంవత్సరాల తరవాత కూడా అధికారిక లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 1,03,000మంది పిల్లలు బడి బయట ఉన్నారు. కాబట్టి వారందరినీ బడిలో చేర్పించి వారందరి కోసం ప్రాథమిక పాఠశాల విద్యను కొనసాగించేలా చేయాలి. అలాగే వివిధ ప్రైవేటు పాఠశాలలకు ఒలంపియాడ్ అని, రకరకాలైన

పేర్లతో పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నారు, అటువంటివి లేకుండా చేయాలి. ప్రధానంగా నాణ్యత విషయంలో అసెర్ నివేదిక ప్రకారం 2012వ సంవత్సరంలో మూడవ తరగతి మ్యాథ్స్‌లో మన దేశంలో 54 నుండి 48కి డౌన్‌ఫాల్ అయ్యింది. ప్రపంచ వ్యాప్తంగా సర్వే చేస్తే ప్రపంచంలోనే సామర్థ్యంలో నెంబర్ వన్ స్థానంలో ఫిన్‌ల్యాండ్ ఉంది, మన భారతదేశం అట్టడుగు స్థాయినుండి రెండవ స్థానంలో ఉంది. ఫిన్‌ల్యాండ్‌లో టీచర్ ట్రైనింగ్ ఏడు సంవత్సరాల పాటు ఇస్తారు. ప్రతి విద్యార్థి ఆరవ తరగతి నుండి ఇంగ్లీష్‌లో చేరతారు, నాలుగు భాషలు మాట్లాడతారు. ఇక్కడ సామర్థ్యాల పైన అస్సెర్ నివేదిక గాని, మన విద్యాశాఖ చేసే కార్యక్రమాలు అనుకున్న విధంగా, విద్యాహక్కుకు అనుగుణంగా లక్ష్యాలు నెరవేరలేదు. కేరళ, ఫిన్‌ల్యాండ్, తమిళనాడు వంటి రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధానాలు మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

**శ్రీ రాము సూర్యారావు (ఉపాధ్యాయ నియోజకవర్గం – తూర్పు, పశ్చిమ గోదావరి):** అధ్యక్షా ఈ విధానాలు అమలు చేయాలంటే మానవ వనరుల శాఖ మాత్రమే కాకుండా హోంశాఖ, కార్మిక శాఖల సహకారం తీసుకోవాలి. అలా తీసుకున్నప్పుడు ఈ విధానం సమర్థవంతంగా అమలుపరచేందుకు అవకాశముంటుంది. ఆ రెండు శాఖల సహకారం తీసుకుని కచ్చితంగా అమలు చేసేలా చూడాలని మీద్వారా మంత్రి వర్యులను కోరుతున్నాను.

**శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి (పట్టభద్రుల నియోజకర్గం – చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు):** అధ్యక్షా, నిన్న కూడా మంత్రిగారితో ఈ అంశాల గురించి చర్చించడం జరిగింది. కానీ ఈ రోజు ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యత విషయంలో 67% ఉంది. ప్రపంచ దేశాలలో మనకన్నా పేదదేశాలు డిగ్రీ వరకూ ఉచిత విద్యను అందిస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో ఇంటర్మీడియట్ వరకూ ఉచిత విద్యను అందజేస్తున్నారు. ప్రైవేటు, కార్పోరేట్‌కాని, గవర్నమెంట్ గాని ఏ విద్యాసంస్థ అయినా సరే కనీసం ప్రాథమిక విద్య వరకూ ఉచిత విద్యను అందించే చట్టాన్ని అమలులోకి తీసుకురాకపోతే మన రాష్ట్రం లిట్రసీ రేటు వైపు అభివృద్ధి చెందదు అనే విషయం తేటతెల్లం అయ్యింది. ఎందుకంటే ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో ఎన్ని మార్పులు వచ్చినా సరే ఇంత మంది పిల్లలకు ఒకటీచర్, ఒక తరగతి గది అనే ఫ్లోరల్ టీచర్ విధానాన్ని ధైర్యంగా తీసుకురాలేకపోతున్నాము. ఇంగ్లీష్ మీడియంలో చదివితేనే చదువు వస్తుందనే వైపుకు వెళ్లిపోయాము. కనీసం ఇంగ్లీషు మీడియం ఏర్పాటు చేసుకున్నా మీడియం వైజు పోస్టులు ఉండాలి, ఇలాంటివి ఏవీ లేవు గానీ, అకడమిక్‌గా టీచర్స్‌ను ఇవ్వకుండా బిల్డింగ్స్, టాయిలెట్స్ లెక్కలు, మధ్యాహ్న భోజన లెక్కలకు మాత్రమే పరిమితమవుతున్నారు. ఈ దిశలో వీటన్నింటిని సంస్కరించాలంటే సాహసోపేతంగా నిర్ణయం తీసుకుంటే తప్ప జరగదని ప్రజల అభిప్రాయం.

**శ్రీ గంటా శ్రీనివాసరావు:** అధ్యక్షా, గతంలో మీరు సూచించిన విధంగానే గౌరవ ఎమ్మెల్సీలతో నిన్ననే ఒక సమావేశం నిర్వహించాము. చాలా ముఖ్యమైన విషయాలు చర్చించి ఎలా ముందుకెళ్లాలి అనే అంశాలమీద కొంత పురోగతి సాధించాము. మిగిలిన అంశాల గురించి పరిశీలించేందుకు మరలా సమావేశం నిర్వహిస్తాము. ముఖ్యంగా ఈ రోజు గౌరవ సభ్యులు శ్రీమతి టి.రత్నాబాయి, రామకృష్ణ, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు నాయుడు, పి.వి.ఎన్.మాధవ్, నరసింహారెడ్డి, సూర్యారావు, శ్రీనివాసులు రెడ్డి గార్లు ఈ ఆర్.టి.ఇ గురించి మాట్లాడడం జరిగింది.

ఇందులో ప్రధానంగా 25% ప్రైవేటు స్కూల్స్‌లో విద్యార్థుల ప్రవేశాల గురించి, దానితోపాటు బడి బయట ఉన్న పిల్లలను మరలా బడికి తీసుకురావడం కోసం ఏ కార్యక్రమాలు చేపడుతున్నారని అడిగారు. ప్రైవేటు, కార్పోరేటు స్కూల్స్‌లో 25% అనేది మన రాష్ట్రంలో అమలు కావడం లేదు. మన రాష్ట్రంలోనే కాదు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదు. దానికి ప్రధాన కారణం ఏమంటే 25% అడ్మిషన్స్ ఇస్తే దానికి ఫీజు రీయింబర్స్ చేయాల్సి ఉంటుంది. అయితే మనం ఫిక్స్ చేసిన ఫీజులు ప్రైవేటు స్కూల్స్ అంగీకరించడం లేదు. దానిమీద రిట్ పిటిషన్ వేసి కోర్టుకు వెళ్లడం జరిగింది. రిట్ పిటిషన్ నెం.28819/10, 31189/10 ద్వారా కోర్టులో పెండింగ్‌లో ఉన్నందున దానిని అమలు చేయలేకపోతున్నాము. కాబట్టి దానిని ఎలా చేయాలనే దానిని కోర్టు క్లియరెన్స్ అయిన తర్వాత ఓటింగ్ తీసుకుంటాము.

రెండవ అంశము, బడికి వెళ్లని పిల్లలను ఆర్.టి.ఇ. యాక్ట్ ద్వారా చదువుకోవాల్సిన వయస్సుగల పిల్లలందరూ వందశాతం పాఠశాలలకు వెళ్లాల్సిన అవసరముంది. దానికోసం ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ పెట్టింది. 2014వ సంవత్సరంలో ప్రభుత్వం అధికారంలోకి రాగానే బడిపిలుస్తోందనే ప్రోగ్రాం పెట్టి బడి బయట ఉన్న పిల్లల్ని తిరిగి బడిలో చేర్చడం జరుగుతోంది. ఏ జిల్లాలో బడికి వెళ్లని పిల్లలు ఎంతమంది ఉన్నారనే సమాచారం జిల్లాల వారీగా ఉంది, వారికి సంబంధించి కూడా రెసిడెన్షియల్ స్పెషల్స్, ట్రైనింగ్ సెంటర్లు, సీజనల్ హాస్టల్స్, బ్రిడ్జి స్కూల్స్ ఇలా అనేక ప్రోగ్రామ్స్ పెట్టి ఆ గ్యాప్ ఫిల్‌చేయాలని చూస్తున్నాము. తప్పకుండా ఈ అంశానికి సంబంధించి గౌరవ సభ్యుల సూచనలు, సలహాలు తీసుకుని భవిష్యత్తులో ఎలా ముందుకెళ్లాలనేది కూడా ఆలోచిస్తాము.

## <u>ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషను సర్టిఫికేట్లు</u>

ప్రశ్న నెం.10256(112)

**సర్వశ్రీ వెన్నపూస గోపాల్ రెడ్డి, కోలగట్ల వీరభద్ర స్వామి, గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.లు.,**

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

**అ)** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస అవసరాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి;

**ఆ)** అయితే, ఇప్పటి వరకు ఖర్చు చేసిన మొత్తం ఎంత; ఈ సంవత్సరంలో కనీస అవసరాలపై ఖర్చుచేయాలని ప్రతిపాదించిన మొత్తం ఎంత ?

**గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు):**

**అ)** గడిచిన ఏడాది కాలంలో కొత్త ప్రాథమిక పాఠశాలలతో సహా ప్రభుత్వ పాఠశాలల్లో ఈ క్రింది కనీస ప్రాథమిక సదుపాయాలను సమకూర్చడమయింది.

| | | | |
|---|---|---|---|
| 1. | అదనపు తరగతి గదులు | – | 529 |
| 2. | మరుగుదొడ్లు | – | 1225 |
| 3. | త్రాగునీటి సౌకర్యం | – | 184 |
| 4. | ప్రహరీ గోడలు | – | 171 |
| 5. | విద్యుదీకరణ | – | 2013 |
| 6. | బ్లాక్ రీసోర్స్ సెంటర్‌లలో శిక్షణా సౌకర్యాలు | – | 314 |
| 7. | పాఠశాలలకు భారీ మరమ్మతులు | – | 279 |
| 8. | కొత్త ప్రాథమిక పాఠశాలలు | – | 25 |

**ఆ)** 2017-18 సంవత్సరానికి ప్రాథమిక సదుపాయాలను సమకూర్చడం కోసం రూ.289.15కోట్ల మొత్తాన్ని కేటాయించడమయింది; మరియు 28-02-2018 తేదీ వరకు రూ.57.68కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

**శ్రీ కత్తి నరసింహారెడ్డి:** అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతుల కోసం కొన్ని సౌలభ్యాలను సమకూరుస్తోంది. అలాగే కొత్త విద్యా సంవత్సరానికి కూడా రూ.4,882కోట్ల కేటాయింపుతో మౌలిక సదుపాయాలను కల్పిస్తామని గౌరవ మంత్రిగారు ఇదివరకే ప్రకటించి ఉన్నారు. అధ్యక్షా, 70 సంవత్సరాల స్వాతంత్ర్యం తరవాత కూడా మన రాష్ట్రంలో ఇప్పటికీ త్రాగునీటి సౌకర్యం లేని పాఠశాలలు 19.3%, ఆటస్థలాలు లేని పాఠశాలలు 44.5% ఉన్నాయి.

**ఉ.** 10.20

అధ్యక్షా, విద్యార్థులకు ఫర్నీచర్ లేనటువంటి పాఠశాలలు 46.5 శాతం, ఉపాధ్యాయులకు స్టాఫ్ రూం లేనటువంటి పాఠశాలలు 71.7 శాతం ఉన్నాయి. ఇలాంటి మౌలిక వసతుల కొరతలతో పాఠశాలలు నిర్వహించబడుతున్నాయి. అలాగే, నాన్ టీచింగ్ కానీ, కంప్యూటర్ టీచర్లు కూడా లేనటువంటి పరిస్థితి ఉన్నది. వాటిల్లో కూడా విద్యార్థులు తక్కువ ఉండే చోట ఎక్కువ మంది ఉపాధ్యాయులు, ఎక్కువ విద్యార్థులు ఉన్నచోట తక్కువ మంది ఉపాధ్యాయుల ఉండే పరిస్థితి కనిపిస్తోంది. ఈ నాన్ టీచింగ్ స్టాఫ్‌ను కూడా రేషనలైజింగ్ చేసి ఇప్పుడు వచ్చేటటువంటి నిధులలో బాలికల పాఠశాలల్లో ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే, అబ్బాయిలైతే ఎక్కడికైనా వెళతారు. అమ్మాయిలు, టీచర్లు ఎక్కువగా ఉండే చోట బాలికలకు వసతులు లేకుండా పోతే వారి ఇబ్బందులు ఇంతా అంతా కావు. ప్రభుత్వం ఇచ్చే నిధులలో బాలికలు ఉండే పాఠశాలలకు ప్రాధాన్యతా క్రమంలో నిధులు మంజూరు చేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ (స్థానిక సంస్థలు – కృష్ణా)**: అధ్యక్షా, ఇది చాలా మంచి ప్రశ్న. వాస్తవానికి అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలల్లో ఇదే సమస్య ఉంది. కాకపోతే, ప్రస్తుతం మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేసినటువంటి పాఠశాలల్లో మాత్రం వాటి మెయింటెనెన్స్ కూడా ఉండడం లేదు. ఉదాహరణకు మరుగుదొడ్లు ఉంటే, వాటిని పరిశుభ్రం చేయడం, ఒక ఆర్డరులో పెట్టడం మొదలైనవి సక్రమంగా జరగడం లేదు. అవి అధ్వాన్నంగా, గబ్బుపట్టిపోయి మూసివేసే పరిస్థితి వస్తోంది. అలాగే కంప్యూటర్లు గానీ ఇంకా ఇతరత్రా అంశాలు కూడా ఇదే కోవలో ఉంటున్నాయి. ప్రభుత్వ పరంగా పాఠశాలలకు ఏ ఏ సౌకర్యాలు కలగజేసినా కూడా దాని రోజువారి మెయింటెనెన్స్ అనేది చాలా ముఖ్యం. మరి ఆ బాధ్యత ప్రభుత్వం వైపు నుంచి ఉండడం లేదు, ఉపాధ్యాయులు కూడా పట్టించుకోవడం లేదు. మరి అది ఏమిటనేది ఒకసారి అందరూ పట్టించుకోవలసిన అవసరం ఉంది. అసలు వాటి నిర్వహణ బాధ్యతను ఎవరు తీసుకుంటారనేది కూడా కీలకమైన అంశం. పాఠశాలల్లో కూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మొదలైనవి చూసుకుంటే, అక్కడ పెద్ద పెద్ద పాఠశాలలను పెట్టడం జరిగింది. అక్కడ కంప్యూటరైజేషన్, కంప్యూటర్ రూమ్స్ కూడా పెట్టడం జరిగింది. కొన్ని పాఠశాలల్లో అయితే కంప్యూటర్లను, టీ.వీ.లను కూడా ఎత్తుకెళ్ళిపోయారు. కొన్ని పాఠశాలల్లో ఉన్న టీ.వీ.లు కూడా పనిచేయనటువంటి పరిస్థితి ఉన్నది. అక్కడ జిల్లాపరిషత్ స్కూళ్ళల్లో కాపలాదారులను పెట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. వాళ్ళని మినిమం ఔట్‌సోర్సింగ్‌లోనైనా తీసుకుని ఖచ్చితంగా పెట్టాలి. అలాగే, వివిధ సౌకర్యాలను కూడా అన్ని స్కూళ్ళకు కల్పించాలి. ఇప్పటికి సౌకర్యాలు ఉన్న పాఠశాలల్లో మెయింటెనెన్సు ఎలా అనే విషయాన్ని కూడా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని ఆలోచించవలసిన అవసరం ఉందని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ బొడ్డు నాగేశ్వరరావు (పట్టభద్రుల నియోజకవర్గం – కృష్ణా, గుంటూరు)**: అధ్యక్షా, పాఠశాలల్లో మౌలిక వసతులు, పాఠశాలల అభివృద్ధికి సంబంధించి సభ్యులందరూ చాలా విషయాలు చెప్పారు. తమ ద్వారా ఒక సప్లిమెంటరీ చెప్పదలచుకున్నాను. గతంలో ప్రాథమిక పాఠశాలలకు, అప్పర్ ప్రైమరీ పాఠశాలలకు హైస్కూల్స్‌కు ఎస్‌ఎస్‌ఏ నుంచి ఆర్‌ఎంఎస్‌ఏ నుంచి స్కూల్ గ్రాంట్స్, స్కూల్ మెయింటెనెన్స్ గ్రాంటు అని చెప్పి ఇచ్చేవారు. అందులో నుంచే పాఠశాలల్లో మరుగుదొడ్లు శుభ్రపరచుకోవడానికి, విద్యుత్తు బిల్లులు చెల్లించేందుకు నిధులను కేటాయించేవారు. దానితోపాటు ఆర్‌డబ్ల్యుఎస్ వాళ్ళు ప్రవేశించాక ఏదో ఒక పథకం ద్వారా వాళ్ళు కూడా మేము కొంత ఇస్తాము అని ప్రకటించారు. హెడ్‌మాస్టర్లు కూడా చాలామందిని పెట్టుకుని చేయించారు. కానీ, వాస్తవంగా ఈ నిధులు రాకపోవడం గానీ, లేక వీటివలన ఎంతో ఇబ్బందిపడే పరిస్థితి ఉన్నది. ఖచ్చితంగా ఈ పాఠశాలల్లో ఉన్నటువంటి వసతుల మెయింటెనెన్స్ కోసం ఒక చర్య విద్యాశాఖ తీసుకోవాలని కోరుతున్నాను. అంటే, అది ఏ రకంగా ఇస్తారో అంటే చిన్న పాఠశాలలకు అయితే ఏ విధంగా ఇస్తారు ? పాఠశాలలకు, పెద్ద పాఠశాలలకు అయితే ఎంత ఇస్తారో వాటన్నింటిని నిర్ణయించి, ఆ రకంగా మెయింటెనెన్స్‌ను ఏర్పాటు చేస్తే, అవి ఖచ్చితంగా జరుగుతాయనేది మా అభిప్రాయం. అలాగే మౌలిక వసతులు లేనిచోట త్రాగునీరు, మొదలైన సౌకర్యాలను కూడా కల్పించవలసిన అవసరం ఉంటుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం**: అధ్యక్షా, ఈ మౌలిక సదుపాయాలకు సంబంధించినంతవరకు మనం కేరళకు, ఫిన్‌ల్యాండుకు వెళ్ళనక్కరలేదు. మంత్రిగారి స్వంత జిల్లా అయిన ప్రకాశం జిల్లాకు వెళితే సరిపోతుంది. మనసుంటే మార్గం ఎలా ఉంటుందనే దానికి ప్రకాశం జిల్లాలోని జిల్లాపరిషత్ మరియు ప్రకాశం జిల్లాలోని అన్ని హైస్కూల్స్‌కి అద్భుతమైన ప్రహరీ గోడలను నిర్మించడం జరిగింది. చాలా ఎక్సలెంట్‌గా నిర్మించింది. బహుశా రాష్ట్రంలో ఎవరూ చేయని విధంగా నిర్మించింది. జిల్లాపరిషత్ నిధులు మొత్తం ఖర్చు పెట్టి, దానికి స్వయంగా ఒక తనిఖీభాగాన్ని ఏర్పాటు చేసి, ఏ మాత్రం అందులో అవినీతి ఉండేదానికి, నాణ్యత లోపించే దానికి ఎటువంటి అవకాశం లేకుండా అన్ని హైస్కూల్స్‌కు ఒకేసారి మూడేళ్ళ లోపల ప్రహరీ గోడలు కట్టడమనేటటువంటిది మీకు తెలుసు. మరి ఒక జిల్లా పరిషత్తు ఆ రకంగా చేసి, దాదాపుగా రూ.30,000 కోట్ల రూపాయల ఆస్తులను కాపాడినప్పుడు ఎందుకని మిగతా జిల్లాలలో రాష్ట్రప్రభుత్వం ఆ విధంగా చేయలేకపోయింది? కాబట్టి, నిధుల కొరత అని కాదు, మనసు కొరత అని నేను అభిప్రాయపడుతున్నాను.

**శ్రీ గంటా శ్రీనివాసరావు**: అధ్యక్షా, గౌరవ సభ్యులు మౌలిక సదుపాయాలు మరియు వివిధ అంశాల గురించి చెప్పడం జరిగింది. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎప్పుడూ జరగని విధంగా విద్యారంగానికి ఈ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. మనం మొన్న బడ్జెట్‌లో కూడా చూశాము. దాదాపు రూ.25,000కోట్లు విద్యారంగం కోసం ఈ ప్రభుత్వం అలొకేట్ చేయడం జరిగింది. ఇది ఒకసారి చూస్తే రాష్ట్రబడ్జెట్‌లో 15 శాతంగా ఉంది. మిగిలిన ముఖ్యమైన డిపార్టుమెంట్ల కంటే కూడా విద్యారంగానికే అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చారు. దానికి కూడా ప్రధాన కారణం ఏమిటంటే – ముఖ్యమంత్రిగారికి విద్యారంగం పైన ఉన్న ప్రత్యేకమైన శ్రద్ధే కారణం. ఈ సొసైటీని మార్చే శక్తి ఒక్క విద్యకే ఉంది కాబట్టి, ఆ విద్యకు సంబంధించి ఎక్కడా రాజీపడకూడదని, మనకు లోటు బడ్జెట్ ఉన్నా కూడా విద్యారంగంపై పడకూడదనే ఉద్దేశంతో, ప్రత్యేకంగా దీనికి ఇంత బడ్జెట్ ఇచ్చారు.

అధ్యక్షా, ఒకసారి వీటన్నింటిని పరిశీలిస్తే దాదాపు రూ.4,848కోట్లు ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం మౌలిక సదుపాయాల కోసం కేటాయించడం జరిగింది. ఎందుకంటే, మనకు ప్రభుత్వ పాఠశాలలంటే ఎప్పుడూ గుర్తుకువచ్చేది పెచ్చులూడిపోతున్న తరగతి గదులు, అలాగే పిచ్చిమొక్కలు పెరిగిన పరిసరాలతో కూడిన ఒక చిత్రం మనకు కనిపిస్తూ ఉంటుంది. అటువంటిది ఉండకూడదనే ఉద్దేశంతోనే మనకు ఉపాధ్యాయులు ఎంత ముఖ్యమో, అలాగే మౌలిక వసతులు కూడా ఉండాలని చెప్పి ప్రతి పాఠశాలలో కూడా ఈ తరగతి గదులు, ఫర్నీచర్, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు, విద్యుదీకరణ, రంగులు, త్రాగునీరు మొదలైనవి పాఠశాలలకు వసతులు సమకూర్చే విధంగా ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. మీరు ఒకసారి వీటిని చూసినట్లయితే కేవలం ఫర్నీచరే దాదాపుగా 40,665 పాఠశాలల్లో దాదాపు రూ.1,035కోట్లతో ప్రొవైడ్ చేస్తున్నాం. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడా కూడా ఏ ప్రభుత్వ పాఠశాలల్లోవి విద్యార్థినీ విద్యార్థులు క్రింద కూర్చునే పరిస్థితులు లేకుండా నూరుశాతం ఫర్నీచర్‌ను ప్రొవైడ్ చేస్తున్నాం.

అధ్యక్షా, అలాగే అదనంగా క్రొత్తగా రెండు లక్షల వరకు తరగతి గదులను నిర్మిస్తున్నాము. భవిష్యత్తులో చెట్ల క్రింద, వరండాలోను, ఆరుబయట కూర్చోకుండా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ని తరగతి గదులు అవసరమవుతాయో, ఎందుకంటే పిల్లలు 10 మంది ఉండవచ్చు, ముగ్గురు, ఇద్దరు ఉండవచ్చు, తరగతి గదులు తప్పనిసరిగా ఉండాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం వాటికోసం కృషి చేస్తోంది. దాదాపు రూ.12.5 కోట్ల స్క్వేర్ ఫీట్ కన్‌స్ట్రక్షన్ అవుతోంది. ఇది తీసుకుంటే దాదాపు రూ.2,640కోట్లు తరగతి గదులకు నిధులను కేటాయిస్తున్నాము.

అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో ప్రహరీగోడలను నిర్మించారని గౌరవ సభ్యులు చెప్పారు. అవి బాగా సక్సెస్ అయ్యాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు తప్పనిసరిగా ప్రహరీగోడలను నిర్మించుకోవడమే కాకుండా ఒక కాపలాదారుని కూడా తప్పనిసరిగా నియమించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వీటికి సంబంధించి మొదటి విడతగానే బాలికల పాఠశాలలకు సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. బాలురకు సంబంధించి బయోఫెన్సింగ్ చేద్దామని నిర్ణయించుకున్నాము. అయితే, బయట పీపుల్ రిప్రజెంటేటివ్స్, పబ్లిక్‌లో కూడా ఈ బయోఫెన్సింగ్ వల్ల లాభం లేదని, ప్రహరీ గోడల నిర్మాణమే కావాలని అడుగుతున్నారు. దానిని మళ్ళీ ఒకసారి గౌరవ ముఖ్యమంత్రిగారితో కూడా మాట్లాడి వాటికి సంబంధించి కూడా ఆలోచించే అవకాశం ఉందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, వీటన్నింటితోబాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా పాఠశాలల్లో మరుగుదొడ్ల ఏర్పాటుకు సంబంధించి మొదటి ప్రాధాన్యతను ఇస్తున్నాయి. అలాగే, మన ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లను నిర్మించడమే కాకుండా వాటి మెయింటెనెన్స్ కూడా చాలా ముఖ్యమైనదే. ఆ మరుగుదొడ్లను ఒక్కరోజు ఉపయోగించి, తరువాత దానిని శుభ్రం చేయకపోతే మరునాడు దానిని ఉపయోగించలేము కాబట్టి వీటి మెయింటెనెన్సుకు కూడా అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నాము. విశాఖపట్టణంలోని భీమిలి ప్రాంతంలో పైలెట్ ప్రాజెక్ట్‌గా ఒక ప్రయోగం చేశాము. వాటి మెయింటెనెన్స్‌ను బయటి వ్యక్తులకు ఇచ్చి చూస్తే, మంచి ఫలితాలే వచ్చాయి. దానినే రాష్ట్రవ్యాప్తంగా ఇంప్లిమెంట్ చేయాలనే ఆలోచనతో ఉన్నాము. దానికి బడ్జెట్‌లో కూడా రూ.100కోట్లు మరుగుదొడ్ల మెయింటెనెన్స్ కోసం కేటాయించడం జరిగింది.

అధ్యక్షా, వాటితోబాటు బడికి వెళ్ళే ఆడపిల్లల్లో డ్రాపవుట్స్ లేకుండా ఉండాలనే ఉద్దేశంతో 8, 9 తరగతులు చదువుతున్న ఆడపిల్లలకు సైకిళ్ళను పంపిణీ చేయడం కూడా జరిగింది. గత సంవత్సరం మీరు కూడా ఇవన్నీ చూశారు. ఈ సంవత్సరం 8వ తరగతి విద్యార్థులకు కూడా ఇవ్వాలనే ఆలోచనతో ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నాము. వాటితోబాటు ఈ వర్చువల్ తరగతులు, డిజిటల్ తరగతులకు సంబంధించి అన్ని పాఠశాలల్లో అంటే జిల్లా పరిషత్తు, మునిసిపల్, మోడల్, కేజిబివి, రెసిడెన్షియల్ అన్ని పాఠశాలల్లో కూడా ఇవన్నీ పెట్టే ప్రయత్నం చేస్తున్నాము. దానితోపాటు మధ్యాహ్నభోజన పథకాన్ని ఇంటర్‌మీడియట్ విద్యార్థులకు కూడా పెట్టాలని నిర్ణయం తీసుకున్నాము. ఈ విధంగా మన రాష్ట్రంలోనే ఎందుకు చేస్తున్నామంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్వాలిటీ ఎడ్యుకేషన్ స్టేట్‌గా, నాలెడ్జ్ స్టేట్‌గా, ఎడ్యుకేషన్

హబ్‌గా చేయాలనే ఉద్దేశంతో ఈ రిఫార్మ్స్ అన్నీ తీసుకువస్తున్నాము. వాటితోబాటు తమ ద్వారా ఈ ప్రజాప్రతినిధులను కోరేదేమిటంటే – ప్రతి ఒక్క ఎం.ఎల్.ఎ., ఎం.ఎల్.సి. గానీ, వాళ్ళ వాళ్ళ నియోజక వర్గంలో నిత్య కార్యక్రమాలలో భాగంగా ఒక పాఠశాలను తనిఖీచేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. ఎందుకంటే గౌరవ సభ్యులు శ్రీ రాము సూర్యారావు గారు ఆసుపత్రులలో ఏ విధంగా చేస్తున్నారో, వాటి ఫలితాలు ఎలా వస్తాయో మనమందరం చూశాము. అలాగే ప్రతి ఒక్క ఎం.ఎల్.ఎ., ఎం.ఎల్.సిలు ఆయా జిల్లాలకు వెళ్ళినప్పుడు అకస్మాత్తుగా ఆ పాఠశాలలను తనిఖీచేయడం, చేస్తే మంచి ఫలితాలు వస్తాయని తమ ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. వాటివలన నేరుగానే మనకు ఫీడ్‌బ్యాక్ వస్తుంది కాబట్టి, భవిష్యత్తులో ఏ విధంగా చేద్దామనే దానిపై నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి, ఆ దిశగా అందరూ తమ వంతు కృషి చేయాలని తమ ద్వారా గౌరవ సభ్యులకు అప్పీల్ చేస్తున్నాను.

## విశ్వవిద్యాలయాల్లో ఉమ్మడి క్యాలెండరు

ప్రశ్న నెం. 10440 (113)

**సర్వశ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం, రాము సూర్యారావు, బొడ్డు నాగేశ్వరరావు, ఎం.ఎల్.సి.లు.,**

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

**అ)** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు అనుబంధంగా ఉన్న డిగ్రీ కళాశాలలకు వివిధ అకడమిక్ క్యాలెండర్లు ఉన్న విషయం వాస్తవమేనా;

**ఆ)** అన్ని విశ్వవిద్యాలయాలలో 2018–19 విద్యా సంవత్సరానికి ఉమ్మడి క్యాలెండర్‌ను అమలు పరచడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా;

**ఇ)** అయితే, ఆ వివరాలేమిటి?

**గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాస రావు):**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) విశ్వవిద్యాలయాలతో కలిసి మాదిరి అకడమిక్ క్యాలండర్ తయారీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ప్రారంభించింది. మాదిరి అకడమిక్ క్యాలెండర్‌ను విశ్వవిద్యాలయాల సూచనల కోసం పంపడమయింది. అకడమిక్ క్యాలెండర్‌ను ఆమోదించి, అమలు పరచేందుకు విశ్వవిద్యాలయ అకడమిక్ సెనేట్ తుది శాసన బద్ధ అధికారం కలిగి ఉంది. 2018–19 విద్యా సంవత్సరం నుండి ఖరారు చేసిన అకడమిక్ క్యాలెండర్‌ను అమలుపరచవలసిందిగా విశ్వవిద్యాలయాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కోరడమవుతుంది.

ఉ.10.30

**శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం:** అధ్యక్షా, సామాన్యంగా మేము వేసే ప్రశ్నలకి లేదండి, ఈ సమస్య ఉత్పన్నం కాదండీ, అనే జవాబులు వస్తాయి. కానీ ఈ ప్రశ్నకు మాత్రం రెండు సార్లు అవునండీ అని రావడం చాలా సంతోషంగా ఉంది. అయితే ఇప్పుడు ఉన్నత విద్యాశాఖలో పెద్ద సమస్య ఏమిటంటే ఒక్కొక్క యూనివర్సిటి ఒక్కొక్క సమయంలో పరీక్షలు పెట్టి ఫలితాలను ప్రకటిస్తున్నాయి. ఉదాహరణకు కృష్ణా యూనివర్సిటి, నాగార్జున యూనివర్సిటి ఏప్రిల్‌లో పరీక్షలు పెడితే, ఆంధ్ర యూనివర్సిటి, రాయలసీమ యూనివర్సిటి మేలో పరీక్షలు పెడితే, మా సింహపురి యూనివర్సిటి జూన్‌లో పరీక్షలు పెడుతుంది. దీనివలన నేషనల్ పీజీ సెట్ రాసే విద్యార్థులకు బాగా ఇబ్బంది అవుతుంది. అలాగే సిబిఎస్‌సి వచ్చిన తరువాత యూనిఫాం సిలబస్ వచ్చింది. యూనిఫాం సిలబస్ వచ్చింది కానీ, యూనిఫాం ఎగ్జామినేషన్ సిస్టం, యూనిఫాం ఇన్‌స్ట్రక్షన్స్ లేకుండా పోయాయి. అలాగే యూనివర్సిటిలో ఉన్న వర్కింగ్ డేస్ 220 వరకు ఉండాలనేది జనరల్ నిబంధన. ఇది ఒక్కొక్క రాష్ట్రంలో, ఒక్కొక్క యూనివర్సిటిలో ఒక్కొక్క రకంగా 30,40 రోజుల తేడాతో ఉంటాయి. ఉదాహరణకు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటిలో జూన్‌లో రిజల్ట్స్ ఇచ్చి, జూన్‌లోనే కాలేజీలు తెరవడం వల్ల సమ్మర్ వెకేషన్ అనేది అనుభవించే అవకాశం లేనటువంటి పరిస్థితి వచ్చింది. మొదట్లో క్లస్టర్ సిస్టమ్ హైయ్యర్ ఎడ్యుకేషన్‌లో వచ్చింది. ఎలక్టివ్స్ వచ్చాయి. మరి ఇలా వచ్చినప్పుడు పరీక్షలకు కూడా యూనిఫాం లేకపోయినట్లయితే ఇది కూడా ఒక మేజర్ సమస్యగా మారుతుంది కాబట్టి, సిసి ఎగ్జామినేషన్ వర్క్‌కి అడ్డంకిగా మారుతుంది కాబట్టి, మేము ఈ ప్రశ్న వేయడం జరిగింది. మంత్రి గారు దీనికి సానుకూలమైన సమాధానం చెప్పినందుకు ధన్యవాదాలు. అయితే ఇందులో ఏముందంటే సూచనల కోసం పంపడమయింది. అకడమిక్ సెనేట్ తుది శాసనబద్ధ అధికారం కలిగి ఉంది. అకడమిక్ క్యాలెండర్‌ను అమలుపరచవలసిందిగా కోరడమవుతుంది. ఇక వాళ్లు ఏమి చేస్తారో కాకుండా వాళ్ల నుంచి కూడా దీనిని ఆమోదింప చేసి వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ విధానాన్ని అమలుపరుస్తామనేటటువంటి స్పష్టమైన హామీని ఇవ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ పామిడి శమంతకమణి (శాసనసభా నియోజకవర్గం):** అధ్యక్షా, మన రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీలన్నింటికి సంబంధించి ఉన్నది ఉన్నట్లుగా మంత్రి గారు ఘంటా పథంగా చెప్పేశారు. అవునండీ, అవునండీ అని, ఒక్కొక్క యూనివర్సిటికి ఒక్కొక్క కాలెండర్ ఉంటుంది. ఆ అఫ్లియేటెడ్ కాలేజీలన్నిటికి కూడా యూనివర్సిటీకి అనుబంధంగా ఆ కాలెండర్ ప్రకారంగా జరుగుతాయి. నేను మనవిచేసేదేమిటంటే సెంట్రల్ యూనివర్సిటి మార్చిలోనే ఎగ్జామ్స్ పెట్టి ఏప్రిల్ నాటికి రిజల్ట్స్ విడుదల చేస్తుంది. కానీ మన స్టేట్స్‌లో ఉన్న యూనివర్సిటీల్లో దాదాపు జూన్, జులైకి ఎగ్జామ్స్ జరగడం జులైకి మార్కులు వెల్లడించడం జరుగుతుంది. దీని వల్ల సెంట్రల్ జాబ్స్ అప్లై చేసుకోవడానికి కానీ, అక్కడున్న టెస్టులకు అప్లై చేసుకోవడానికి కానీ, ఫెలోషిప్‌కి వెళ్లడానికి కూడా వీలులేని పరిస్థితి ఉంది. ఎందుకంటే ఆ టైమ్ ఈ టైమ్ వేరే అయినందు వల్ల వీళ్లు ఇక్కడ పాస్ అయితే కదా? వాళ్లు అక్కడకు వెళ్లడానికి. కాబట్టి దయచేసి మంత్రి గారు చాలా వరకు స్పందించారు. కానీ ఏమి చెప్పారంటే చివరిలో

ప్రపోజల్స్ పంపించాము కానీ, వాళ్లు చర్యలు ఏమీ తీసుకోలేదని మాత్రమే చెప్పారు. ఆయన అనుకుంటే గంట వాయించినట్లు చేస్తారు. నాకు ఆయన మీద ఆ నమ్మకం ఉంది. కాబట్టి ఆ గంట మోగిస్తే యూనివర్సిటీ లో ఉన్న విద్యార్థులందురూ సెంట్రల్ జాబ్స్‌కు, ఫెలో షిప్స్‌కు వెళ్లడానికి వీలవుతుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ రాము సూర్యారావు:** అధ్యక్షా, విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు మ్యాండేటరీగా అమలుపరిస్తే బాగుంటుందని సభ్యులు అడిగారు కాబట్టి, ఆ విధంగా చేస్తే బాగుంటుందని మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి:** అధ్యక్షా, విశ్వ విద్యాలయాలు స్వయం ప్రతిపత్తి కలిగినవి. మా కాలంలో అయితే ఇది హైయ్యర్ ఎడ్యుకేషన్ కంటే కూడా ఇంకా ఉన్నతమైనవి. విశ్వవిద్యాలయాల్లో అకడమిక్ కాలెండర్ రూపకల్పన చేసే ప్రయత్నం చేసినందుకు చాలా సంతోషం. కానీ అకడమిక్ కాలెండర్ రూపకల్పన చేసినా నిర్దుష్టంగా ఆయా యూనివర్సిటీల సబ్జెక్టు పోర్షన్లు డిఫరెంట్‌గా ఉంటాయి కాబట్టి, ఎప్పుడు అకడమిక్ పరీక్షలు నిర్వహిస్తారు, ఏవిధంగా ఉంటుందని చెప్పి ఉంటే బాగుండేది.

ఇక రెండవది, వివిధ విశ్వవిద్యాలయాల్లో నాకు తెలిసి 40 నుండి 50 శాతం ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్ట్‌లు ఖాళీలుగా ఉన్న నేపథ్యం మూడు సంవత్సరాలుగా కొనసాగుతోంది. యూనివర్సిటీ లు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులను తయారు చేసేవి మాత్రమే కాదు, పరిశోధనా రంగానికి కూడా వైభవం తెచ్చేవి. అటువంటి పరిస్థితుల్లో ఇవి ఒక రకంగా ఉన్నత విద్యకు ప్రమాణాలైన యూనివర్సిటీల్లో ఇంత భారీ స్థాయిలో ఖాళీలు ఉంటే విద్యార్థులకు ఎవరు బోధిస్తారు? నేను శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని తెలుగు డిపార్ట్‌మెంట్‌కు వెళితే 11 పోస్టులు రేషనలైజేషన్‌కు గురయ్యాయని చెప్పారు. కానీ తెలుగు డిపార్ట్‌మెంట్‌లో పరిశోధనకు సంబంధించిన గైడ్ చేయవలసిన ప్రొఫెసర్స్ గానీ, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ గానీ లేకపోవడంతో వారి యొక్క రీసెర్చ్ ప్రాజెక్టులు వస్తే ఇంకా అక్కడ 10 మంది ఆచార్యులు కావాల్సిన అవసరం ఉంది. ఈ ఖాళీలన్నింటిని భర్తీ చేస్తేనే అకడమిక్ సెనేట్ అనే దానికి రూపకల్పన వస్తుంది. అప్పుడు మాత్రమే ఇవి విజయవంతం అవుతాయని తెలియజేస్తున్నాను. రకరకాల కోర్సుల్లో అడ్డంకులు ఉంటాయి అయినా, వాటన్నింటిని అధిగమించి నిర్ణయాలు తీసుకోవాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ గంటా శ్రీనివాసరావు:** అధ్యక్షా, గౌరవ సభ్యులు విటపు బాలసుబ్రమణ్యం గారు, పామిడి శమంతకమణి గారు, రాము సూర్యారావు గారు, యండపల్లి శ్రీనివాసులు రెడ్డి గారు చెప్పిన విషయాలతో నేను కూడా పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఒక సెమిస్టర్‌కు 90 రోజులు బోధించాలనేది యుజీసి నార్మ్స్, గైడ్‌లైన్స్. అయితే ఇప్పటి వరకు అది ఎక్కడా అమలుచేయడం లేదు. అందుకనే ఖచ్చితంగా ఈ అకడమిక్ కాలెండర్‌ను అమలు చేయాలనే ఉద్దేశంతోటి రూపొందించాము. అయితే గౌరవ సభ్యులు చెప్పినట్లుగా మేము తయారు చేసి పంపిచేశాము, మా పని మేము చేశాము, దానిని వారు ఇంప్లిమెంట్ చేస్తారో లేదో అనేది వాళ్ల ఇష్టం అనే ఉద్దేశం మాత్రం కాదు. వంద శాతం దీనిని

ఈ అకడమిక్ ఇయర్‌లో ఇంప్లిమెంట్ చేయాలనే ఉద్దేశంతోటే క్లియర్‌గా అకడమిక్ కాలెండర్‌ను తయారు చేసి పంపించడం జరిగింది. సెనేట్ ఆమోదం కూడా తీసుకొని ఈ అకడమిక్ ఇయర్ నుంచి దీనిని ఇంప్లిమెంట్ చేస్తాము. మనం ఒకసారి చూస్తే యూజీ కోర్సు అకడమిక్ కాలెండర్ 2018-19కి డిగ్రీ Choice Based Credit System (CBCS) లో సెమిస్టర్స్‌ను చూస్తే సెమిస్టర్ – 1,3,5 కు సంబంధించి జూన్ 5 న కాలేజీస్ రీఓపెన్ కావాలి . కేవలం పంపించడం కాదు సెనెట్ ఆమోదం తీసుకొని ఖచ్చితంగా ఈ సంవత్సరం అమలుపరుస్తాము. రెండవది క్లాసెస్ ఎప్పటి నుంచి స్టార్ట్ అమలు అవుతాయంటే జూన్ 7 నుంచి స్టార్ట్ అవుతాయి. అలాగే ఫస్ట్ సెమిస్టర్‌కు సంబంధించి జూన్ 12న ఇంటర్నల్స్, ఎగ్జామ్స్ ఆగస్టు 6 నుండి 10 వరకు ఒక 5 పనిదినాల్లో , అలాగే క్లోజ్‌డ్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఫర్ 1,3,5 సెమిస్టర్స్ అక్టోబర్ 6న, సెమిస్టర్ ఎగ్జామినేషన్ బిగిన్ నుంచి అక్టోబర్ 11న మొదలు పెట్టి నవంబర్ 3న ఒక 8 పనిదినాల్లో చేయాలనేది సెమిస్టర్స్ 1,3,5 కు సంబంధించింది. అలాగే సెమిస్టర్ 2,4,6 కు సంబంధించి నవంబర్ 5న క్లాసులు మొదలవుతాయి. ఇంటర్నల్ ఎగ్జామ్స్‌కు వచ్చేసరికి జనవరి 7 నుంచి 11 వరకు. క్లోస్‌డ్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఫర్ 2,4,6 కు వచ్చేసరికి ఫిబ్రవరి 28, సెమిస్టర్ ఎండ్ ఎగ్జామినేషన్స్ మార్చి 4న ప్రారంభమవుతాయి. ఇది CBSE కు సంబంధించినది.

అలాగే బిఇడి, బిపిఇడి అండ్ లా కి సంబంధించి కూడా అకడమిక్ కాలెండర్ తయారు చేయడం జరిగింది. ఈ కాలేజీల రీఓపెనింగ్ తేది జులై 3. క్లాసులు ప్రారంభం సెమిస్టర్ 3,5 కి సంబంధించి జులై 5, ఫస్ట్ సెమిస్టర్‌కి సంబంధించి కూడా జులై 5, ఇంటర్నల్ ఎగ్జామినేషన్స్ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 7 వరకు జరుగుతాయి. ఈ సెమిస్టర్ యండ్ ఎగ్జామినేషన్స్ వచ్చే సరికి నవంబర్ 15. అలాగే సెమిస్టర్ 2,4,6 కు సంబంధించి డిసెంబర్ 6న క్లాసులు ప్రారంభమవుతాయి. ఇంటర్నల్ ఎగ్జామినేషన్స్ వచ్చి ఫిబ్రవరి 6 నుంచి 12 వరకు ఉంటాయి. ఈ సెమిస్టర్ యండ్ ఎగ్జామినేషన్స్ ఏప్రెల్ 12 న .ఇలా అన్నింటికి సంబంధించి అకడమిక్ కాలెండర్ పంపించాము. సెనేట్ ఆమోదం తీసుకొని అందరికీ కామన్‌గా అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటాము. దానితోపాటుగా యండపల్లి శ్రీనివాసులు రెడ్డి గారు ఫ్యాకల్టీ సంబంధించి, రీసెర్చ్‌కు సంబంధించిన అంశాలను చెప్పారు. ప్రభుత్వం ఈ సమస్యలను గుర్తించింది. అందుకే 198ం తరువాత మొన్నటి వరకు కూడా రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి ఖాళీలు ఎన్ని ఉన్నాయనే ఆ కమిటీ అధ్యయనం చేసి వైస్‌ఛాన్సలర్ రాఘవ్ గారి ఆధ్వర్యంలో ఒక కమిటీని నియమించడం జరిగింది. దాని మీద మొత్తం యూనివర్శిటిల్లో కూడా రేషనలైజేషన్ ద్వారా ఏయే పోస్టుల అవసరమో నిర్ధారించడం జరిగింది. దానికి సంబంధించిన ప్రాసెస్ జరుగుతోంది. మొత్తం 1345 ప్రొఫెసర్, అసోసియేట్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌కు సంబంధించిన పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. అసోషియేట్స్ మరియు ప్రొఫెసర్స్‌ను యూనివర్సిటీలే ఇంటర్వ్యూల ద్వారా సెలక్ట్ చేసి తీసుకుంటామన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్స్ దాదాపు 1109 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని గతంలో కొన్ని యూనివర్సిటీల్లో రిటైర్‌మెంట్‌కు దగ్గరగా ఉన్న వైస్‌ఛాన్సలర్స్ కొన్ని ఇర్రెగ్యులారిటీస్ చేశారని ఎంక్వైరీలో బయటపడింది. అందువల్లనే ఈ నియామకాలు ట్రాన్స్‌పరెంట్‌గా ఉండాలనే ఉద్దేశంతోటి స్క్రీనింగ్

టెస్టును ఎపిపిఎస్‌సికి ఇవ్వడం జరిగింది. దానికి ఏప్రిల్ 09 నుంచి పరీక్షలు ఎపిపియస్‌సి నిర్వహిస్తామన్నారు. వాళ్లు యూనివర్సిటీలో రీసెర్చ్ అనేది చాలా ముఖ్యమైనది. కాబట్టి దాని మీద కూడా ఫోకస్ పెడుతున్నాము. గతంలో మేము యూనివర్సిటీలో చదువుకున్న రోజుల్లో యూనివర్సిటీలలో ఎప్పుడు స్ట్రైకులు, ధర్నాలు, గొడవలు, పోట్లాటలు జరుగుతుండేవి. ప్రస్తుతం అటువంటివి ఎక్కడా జరగడం లేదు. అయితే ఖచ్చితంగా ఈ అకడమిక్ కాలెండర్‌లో ఏదైతే సెమిస్టర్ 90 రోజులు క్లాసులు జరగాలో అది అన్ని యూనివర్సిటిల్లో గానీ, అఫిలెయేటెడ్ కాలేజీల్లో ఇంప్లిమెంట్ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

ఉ.10.40

**MR.CHAIRMAN:** Question No.10031, 9974, 10257, 10344 are postponed at the request of the Members.

Now, I request the Minister for Tourism.

## <u>బౌద్ధుల సర్క్యూట్‌ను అభివృద్ధి చేయుట</u>

ప్రశ్న నెం. 10340(118)

**సర్వశ్రీ వట్టికూటి వీర వెంకన్న చౌదరి, డా. ఎం.వి.వి.ఎస్ మూర్తి, ఎం.ఎల్.సి.లు.,**

గౌరవనీయులైన పర్యాటక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించుటకు నాగార్జున కొండ, అమరావతి, శాలిహుండం, తోట్లకొండ, బావికొండ వంటి బౌద్ధారామాలను బుద్ధిస్టు సర్క్యూట్స్‌గా అభివృద్ధి చేస్తున్నారా;

ఆ) అయితే, వాటి యొక్క వివరాలేమిటి?

**గౌరవనీయులైన పర్యాటక శాఖ మంత్రి (కుమారి భూమా అఖిల ప్రియ):**

అ) అవునండీ.

ఆ) (i) 2015-16 - 2016-17 రాష్ట్ర బడ్జెట్ మరియు 13వ ఆర్థిక సంఘం క్రింద భావికొండ కోసం రూ.245 లక్షలు మరియు తోట్లకొండ కోసం రూ.215 లక్షల మొత్తంతో పరిరక్షణ మరియు పునరుద్ధరణ పనులు, పర్యాటక సదుపాయాలు, విశ్రాంతి గదుల భవనం, కేఫిటేరియా, ఇంటర్ప్రెటేషన్ కేంద్రం, సావనీర్ షాపులు మొదలైనవాటి నిర్మాణం కొరకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

(ii) భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ స్వదేశ్ దర్శన్ పథకం క్రింద పర్యాటక పురోభావన నుండి ఆంధ్రప్రదేశ్‌లో బౌద్ధ స్థలాల అభివృద్ధి కొరకు మహాయాన బుద్దిస్టు సర్క్యూట్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ సర్క్యూట్ క్రిందకు, దిగువ కేంద్రాలను చేర్చడమయింది.

- శాలిహుండం
- తోట్లకొండ / బావి కొండ
- బొజ్జన కొండ
- అమరావతి
- నాగార్జున సాగర్ వద్ద అనువు

రూ. 52.34 కోట్ల విలువతో ఈ ప్రాజెక్టు మంజూరు చేయబడింది. ప్రస్తుతం శాలిహుండం, తోట్లకొండ / బావికొండ మరియు బొజ్జనకొండ వద్ద అభివృద్ధి పనుల కొరకు టెండర్లను ఆహ్వానించడమయింది. మిగిలిన రెండు కేంద్రాలు అంటే, అమరావతి మరియు అనువు కొరకు ఆర్కిటెక్చరల్ ప్రణాళికలు మరియు నిర్మాణ ఆకృతులు ఖరారు దశలో ఉన్నాయి.

**శ్రీ వట్టికూటి వీరవెంకన్న చౌదరి (శాసనసభా నియోజకవర్గం):** అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వంతోబాటు, ఈ బౌద్ధారామాల అభివృద్ధికి కొంతమంది బుద్ధిస్టులు కూడా ఉత్సాహం చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా థాయ్‌లాండ్ దేశస్తులు, ఉడా పర్యవేక్షణలో ఉన్న తొట్లకొండ ప్రాంతంలో కూడా అమరావతి తరహాలోనే బౌద్ధారామం నిర్మించాలని, అక్కడొక దేవాలయం నిర్మించాలని ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీని మీద ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? అదేవిధంగా థాయ్‌లాండ్ నుండి వస్తున్న ఇతర దేశస్తులను మనం ఎంతవరకు ప్రోత్సహిస్తున్నామనేది కూడా తెలియజేయాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**కుమారి భూమా అఖిలప్రియ:** అధ్యక్షా, మన రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ప్రతి ఒక్క జిల్లాకు ఒక ప్రత్యేకత ఉంది. కేరళ రాష్ట్రమంటేనే మనకు మొదట గుర్తుకు వచ్చేది బ్యాక్‌వాటర్స్. హైదరాబాదంటే అందరికీ చార్మినార్ గుర్తుకు వస్తుంది. కానీ, మన రాష్ట్రంలో చూస్తే Beaches, Hill Stations, Temples, Forest, Buddhist Places, Backwaters, different Art forms, food habits, culture ... ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. మరి రాష్ట్రంలో పర్యాటక ప్రదేశాలు ఇంప్రూవ్ కావాలంటే ఫుడ్ కోర్ట్స్ కూడా ఇంప్రూవ్ కావాలి. అవి ఇంప్రూవ్ కావాలంటే, కన్సెక్టివిటీ పెరగాల్సిన అవసరముంది. Buddhist places గురించి మాట్లాడుకుంటే మన ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 150 వరకు ఉన్నాయి. మన రాష్ట్రంలో ఇన్ని ప్రదేశాలున్నాయనే విషయం చాలా మందికి తెలియదు. కానీ, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, సౌకర్యాలు లేని ప్రదేశాల్లో సౌకర్యాలను మెరుగుపరచాలని వాటిని ఐడెంటిఫై చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మహాయాన బుద్దిస్ట్ సర్క్యూట్ ఏర్పాటుకు ఒక ప్రపోజల్‌ని సిద్ధం చేసి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించడం జరిగింది. అందుకుగాను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు స్వదేశీ దర్శన్ క్రింద రూ.52.34 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఇందులో శాలిహుండం, తొట్లకొండ, బొజ్జనకొండ, అమరావతి, అనువు వంటి బౌద్ధ ప్రాంతాలున్నాయి. ఈ ప్రదేశాల్లో Amity Centres, Rest rooms,

Cafeteria, toilets వంటి వసతి సౌకర్యాలను కల్పించడం జరుగుతుంది. అనుపు మరియు అమరావతి బౌద్ధ స్థలాల అభివృద్ధికి అవసరమైన ఆర్కిటెక్చరల్ ప్లాన్స్, స్ట్రక్చరల్ డిజైన్స్ కూడా ఫైనలైజ్ కావాల్సిన అవసరముంది. అవి కూడా తొందర్లోనే ఫైనలైజ్ చేయడం జరుగుతుంది.

అధ్యక్షా, ఇటీవల విజయవాడలో బుద్ధిస్టులకు సంబంధించి ఒక ఈవెంట్‌ని నిర్వహించడం జరిగింది. ఆ ఈవెంట్‌లో పాల్గొనడానికి సుమారు 2000 మంది బౌద్ధ సన్యాసులు ఇతర దేశాల నుండి ఇక్కడకు రావడం జరిగింది. మరీ ముఖ్యంగా సింగపూర్, శ్రీలంక, కొరియా, నేపాల్, థాయ్‌లాండ్ మున్నగు దేశాల నుండి రావడం జరిగింది. తొట్లకొండలో రూ.13.41 కోట్లు స్వదేశ్ దర్శన్ క్రింద మేము ఖర్చుపెట్టడం జరిగింది. విజయవాడకు వచ్చిన ఈ బౌద్ధ సన్యాసులందరూ ప్రపంచంలో ఇంత పెద్దస్థాయిలో బుద్ధిస్టులకు సంబంధించిన ఈవెంట్ ఎక్కడా జరగలేదని చాలా సంతోషంగా చెప్పడం జరిగింది. అదేవిధంగా ఇటువంటి దేశాల నుండి ఎక్కువ మంది టూరిస్టులను ఆకర్షించేందుకు కూడా ప్రయత్నాలు చేస్తున్నాము. ఇటీవల వైజాగ్ నుండి శ్రీలంకకు డైరెక్టుగా ఫ్లైట్ కూడా ఒకటి ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా డిమాండ్ పెరగడంతో ఇంకొక ఫ్లైట్ కూడా కావాలని వారు అడగటం జరిగింది. ఇటువంటి చిన్న చిన్న సౌకర్యాలు, కనెక్టివిటీ కల్పించడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నాము. దీనివల్ల మిగతా దేశాల నుండి కూడా టూరిస్టులు పెద్ద సంఖ్యలో మన రాష్ట్రానికి రావడానికి కూడా అవకాశముంటుంది కాబట్టి, ఈ చర్యలన్నీ త్వరలోనే తీసుకుంటామని మీ ద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

**శ్రీమతి పి.శమంతకమణి:** అధ్యక్షా, అనంతపురం జిల్లాలో Mid Penna Reservoir అనేది ఉంది. అక్కడ గతంలో మంచి కాటేజీలు, గెస్ట్‌హౌస్‌లు, క్యాంటిన్ ఉండి ప్రతి వారం చాలా మంది అక్కడకి వెళ్లి చక్కగా ఆ రోజంతా ఆహ్లాదకరంగా గడిపేవారు. కానీ, మధ్యలో నక్సలిజం వచ్చిన తరువాత, ఆ గెస్ట్‌హౌస్ ధ్వంసం చేయడం జరిగింది. ప్రస్తుతం అలాంటి సమస్యలేవీ లేవు. వాస్తవానికి అది మంచి టూరిజం ప్లేస్. చాలా సినిమా షూటింగ్‌లు కూడా అక్కడ జరిగాయి. మీ ద్వారా నేను మనవి చేసేదేమంటే– తిరిగి ఆ కాటేజీలను పునర్నిర్మాణం చేసి, ఎట్లాగూ ఆ డ్యాంలో నీళ్లుంటాయి కాబట్టి ఒక బోట్‌ని ఏర్పాటు చేసినట్లయితే, వారాంతంలో ఉద్యోగులు గాని, సందర్శకులు గాని అక్కడకు వచ్చి రోజంతా హాలిడే ట్రిప్‌లాగా గడపడానికి వీలౌతుంది కాబట్టి, ఆ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గార్ని అడుగుతున్నాను.

**కుమారి భూమా అఖిలప్రియ:** అధ్యక్షా, తప్పకుండా Mid Penna Reservoir దగ్గర ఏవైతే వసతులు లేవని గౌరవ సభ్యులు చెప్పారో, అవన్నీ ఐడెంటిఫై చేసి వెంటనే అక్కడ కాటేజీలు గాని, బోటింగ్ ఫెసిలిటీస్ గాని కల్పిస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## వ్యవసాయ పనిముట్లు

ప్రశ్న నెం. 10044(119)

**శ్రీమతి పి. శమంతకమణి, ఎం.ఎల్.సి.,**

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) డీజిల్ ఇంజన్లు మరియు వాటర్ గన్స్ వంటి వ్యవసాయ పనిముట్లు కొనుగోలు చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) లబ్ధిదారులకు పంపిణీ చేయకపోవడం వల్ల పనిముట్లు తుప్పుపట్టి పోవటం వాస్తవమేనా;

ఇ) అయితే, దానిపై తీసుకున్న చర్యలేమిటి?

**గౌరవనీయులైన వ్యవసాయం, ఉద్యానం, పట్టు పరిశ్రమ మరియు అగ్రి ప్రాసెసింగ్ శాఖ మంత్రి (శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి):**

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

**శ్రీమతి పి.శమంతకమణి:** అధ్యక్షా, గత సంవత్సరం అనంతపురం జిల్లాలో ఎవ్వరూ ఊహించని విధంగా త్వరగా వర్షాలు రావడం జరిగింది. ఆ విధంగా వర్షాలు రాగానే, వర్షాలు పడ్డాయి కాబట్టి మళ్లా సెప్టెంబరు నాటికి వర్షాలు వస్తాయనే ఉద్దేశంతో పేద రైతులు ఎక్కువ మంది వేరుశెనగ పంట వేసుకోవడం జరిగింది. తీరా ఆ కాయలు.. మీక్కూడా తెలుసు. మీ ప్రాంతంలో బుడ్డలు అంటారు. అవి ఊరే టైంలో వర్షాలు రాకుండా పోయాయి. అప్పుడు అనంతపురం జిల్లాలో చాలా పెద్దఎత్తున ఆందోళనలు జరిగిన సమయంలో సాక్షాత్తూ ముఖ్యమంత్రి గారే అక్కడికి వచ్చి నాలుగు రోజులపాటు అక్కడుండటం జరిగింది. మంత్రులతోబాటు, సెక్రటేరియట్ అంతా అక్కడే ఉన్నట్లు అనిపించింది. అప్పట్లో ముఖ్యమంత్రి గారు రెయిన్‌గన్స్ ద్వారా అక్కడున్న పంటల్ని కాపాడాలనే మంచి ఉద్దేశంతో రూ.121 కోట్లతో రెయిన్‌గన్స్, ఆయిల్‌మెషిన్స్, మోటార్లు కొని రైతులందరికీ ఇచ్చి పంటల్ని, రైతుల్ని కాపాడుకోవాలనే విధానంలో చాలా కష్టపడ్డారు. ఆయన కష్టాన్ని చూసి అనంతపురం జిల్లా రైతులే ఆశ్చర్యపోయారు. ఆ విధంగా రూ.121 కోట్ల వ్యయంతో రెయిన్‌గన్స్ కొనుగోలు చేసి పెడితే, ఎవరంతట వారు ఆయనకిచ్చింది ఆయనింట్లో, నాకిచ్చింది నాయింట్లో అన్నట్లు పెట్టుకోవడం జరిగింది. తీరా మళ్లీ అధికారులందరూ అవి గవర్నమెంట్‌వి తీసుకురండని చెబితే, ఒక 90 శాతం వరకు వెనక్కు తీసుకువచ్చారు. కాని, వాటిని భద్రపరిచే విధానంలో మాత్రం అధికారులు

చాలా అలసత్వం వహించారు. నేను తమ ద్వారా ఈ పేపర్ క్లిప్పింగ్స్ కూడా పంపిస్తాను. అంత మంచి రెయిన్‌గన్స్, ఆయిల్‌మెషిన్స్ తుప్పుపట్టిపోతే, రేపు ఏదన్నా అవసరమొచ్చినప్పుడు రెడ్డొచ్చే మళ్లా మొదలెట్టు అన్నట్లుగా మళ్లీ కొంటారా అధ్యక్షా! అవి కాపాడుకుంటే రేపు ఎవరికైనా పనికొస్తాయి. కాబట్టి, ఆ రెయిన్‌గన్స్‌ని, ఆయిల్ మెషిన్స్‌ని సరైనచోట భద్రపరచాల్సిందిగా మీ ద్వారా నేను మంత్రి గార్ని కోరుతున్నాను.

**ఉ.10.50**

**శ్రీ గౌనివారి శ్రీనివాసులు (నామినేటెడ్):** అధ్యక్షా, ఈ ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెబుతూ, అవునండీ, లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని అన్నారు. కాని, వాస్తవాలు చూస్తున్న వ్యక్తులుగా రూ.16,000 కోట్లు లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ కూడా రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రిగారు వేరుశనగ పంట ఎండిపోతోంది కాబట్టి దానిని ఏ విధంగానైనా బ్రతికించాలనే ఉద్దేశంతో రెయిన్‌గన్స్‌ను, వాటికి కావలసిన పైపులను, ఆయిల్ ఇంజన్లను ఇచ్చి ఆ కార్యక్రమాలను కొనసాగించమని చెప్పారు. చాల సంతోషం. మేము గ్రామాలకు వెళ్లినప్పుడు ప్రజలు కూడా సంతోషపడ్డారు. మంచి ఫలితాలు కూడా వచ్చాయి. అయితే, నేను చెప్పే సూచన ఏమిటంటే, మెటీరియల్ ఎక్కడ ఇచ్చారో, అది అక్కడే ఉండిపోయింది. అధికారుల పూల్ చేశామని చెబుతున్నారు. ఇదే విషయంలో చిత్తూరు అగ్రికల్చర్ శాఖ జాయింట్ డైరెక్టర్‌తో నేను మాట్లాడితే, మేము అన్నీ తీసుకున్నాము సార్ అని చెబుతున్నారు. కానీ, వాటిని తీసుకోవడం లేదు. ఎక్కడ ఉన్నవి అక్కడే ఉండిపోయాయి. ఇన్ని కోట్లు ఖర్చుపెట్టి ఒక మంచి కార్యక్రమం చేసిన తరువాత My request is in the interest of the Government…. మనం ఆ మెటీరియల్‌ను పూలప్ చేయవలసిన అవసరం ఉంది. పూలప్ చేయడమే కాకుండా వాటిని సక్రమంగా నిల్వ చేసి మళ్లీ రానున్న రోజులలో వాటిని ఉపయెగించుకోగలగాలి. అలా కానప్పుడు ఎవరికైతే ఆ మెటీరియల్‌ను ఇచ్చారో వారికే సబ్సిడీతో ఇచ్చివేస్తే రైతులు సంతోషపడతారు. ఆ విధంగా చేయమని మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ ద్వారపురెడ్డి జగదీశ్వర రావు (స్థానిక సంస్థలు – విజయనగరం):** అధ్యక్షా, రెయిన్‌గన్స్ చాలా మంచి కాన్సెప్ట్. ప్రభుత్వం ముందుకు వచ్చి ఇండివిడ్యువల్ ఫార్మర్‌కు కూడా వాటిని సబ్సిడీతో ఇచ్చింది. ముఖ్యంగా ఉత్తరాంధ్రా ప్రాంతంలో హార్టీకల్చర్ క్రాప్స్ ఎక్కువగా ఉన్నాయి. Individual farmer can afford. ఇంతకుముందు సభ్యులు చెప్పారు. ఇండివిడ్యువల్‌గా రైతుకు సబ్సిడీ మీద వాటిని ఇవ్వగలిగితే వాటిని కొనుక్కుని వాడుకుంటారనే విషయాన్ని పరిశీలించమని మంత్రిగారిని కోరుతున్నాను.

మా ఉత్తరాంధ్రలో నదులు ఎక్కువ ఉన్నాయి. ఎన్‌టిఆర్ జలసిరి పథకం కింద హార్టికల్చర్‌కు సంబంధించి బోర్‌వెల్ ఉంటేనే మోటార్‌లు ఇస్తామని అంటున్నారు. కానీ, అక్కడ river force ఉంటున్నాయి. Ponds ఉంటున్నాయి. రాక్ ఏరియా ఉన్నప్పుడు బోర్‌వెల్స్ పడడం లేదు. బోర్‌వెల్ ఉంటేనే మీకు స్కీము వర్తిస్తుందని అంటున్నారు. పక్కనే నీరు ప్రవహిస్తూ ఉంటుంది. Perennials rivers ఉన్నాయి. Water course ఉన్నప్పుడు కచ్చితంగా స్కీము వర్తించేట్లు చూడాలని, ఫ్లెక్సిబులిటీ పెట్టాలని, రైతులు ఇబ్బందిపడకుండా చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ జి.దీపక్ రెడ్డి (స్థానిక సంస్థలు – చిత్తూరు):** అధ్యక్షా, మన ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని తెలుసు. అదే స్ఫూర్తితో గతంలో వైజాగ్‌లో మంత్రిగారు నిర్వహించిన కార్యక్రమం కూడా చాలా బాగా జరిగింది. మంత్రిగారు మా నియోజకవర్గంలో రైతుల కొరకు ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల గురించి వివరించాలని ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వారు వచ్చిన రోజు అధికారులు దాదాపు 5,6 లారీల నిండుగా సామాన్లు తీసుకువచ్చారు. అక్కడ డిస్‌ప్లే పెట్టారు. ఫొటోలు తీసుకుని మంత్రిగారు వెళ్లిపోగానే, అదే లారీలలో ఆ సామాన్లు మళ్లీ లోడ్ చేసుకుని అధికారులు కూడ వెళ్లిపోయారు. మంత్రిగారితోపాటు వచ్చారు, వారితోపాటే వెళ్లిపోయారు, మాకు సరిగా సమాచారం కూడా ఇవ్వలేదని రైతులందరూ అంటున్నారు. ఆ శాఖలో అధికారులు రైతులకు సపోర్టుగా ఉండడం లేదు. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తూ, అధికారులు రైతులకు ఇంకా సపోర్టుగా ఉండాలని కోరుతున్నాను.

**శ్రీ బి.ఎన్.రాజసింహులు (శాసనసభా నియోజకవర్గం):** అధక్షా, మా ప్రాంతంలో వేరుశనగ పంటను ఎక్కువగా పండిస్తున్నారు. రెయిన్‌గన్స్ ఇచ్చినప్పుడు రైతులందరూ చాలా సంతోషించారు. మేము కూడా వెళ్లాము, మాతోపాటు అటవీశాఖమంత్రి శిద్ధా రాఘవరావు గారు వచ్చారు. వారితోపాటు మేము కూడా మా ప్రాంతాలన్నీ తిరిగి చూశాము. అయితే, అప్పుడు పంట చివరి దశలో ఇచ్చారు. ముందుగానే ఇచ్చి ఉంటే రైతులకు ఇంకా మేలు జరుగుతుంది. మా స్వగ్రామంలో రెండు రెయిన్‌గన్ సెట్స్ ఇచ్చారు. వాటిని పంచాయతీ కార్యాలయాల్లో దగ్గరుండి పెట్టించాము, ఎవరు కావాలంటే వారు ఉపయోగించుకునే విధంగా చేశాము. రెయిన్‌గన్స్‌కు సంబంధించిన మెటీరియల్‌ను సంబంధిత పంచాయతీ కార్యదర్శి దగ్గర పెడితే రైతులు కావలసినప్పుడు వాడుకోవడానికి అవకాశముంటుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అదేవిధంగా రెయిన్‌గన్స్‌కు సంబంధించిన లింకు పైపులు ఏవైతే ఉన్నాయో వాటిని ప్రతిరైతుకు సబ్సిడీ కింద ఇచ్చినట్లైతే రాత్రిపూట కరెంటు ఉన్నప్పుడు కూడా వాడుకునే అవకాశముంటుందని, తద్వారా రైతులకు మరింత ప్రయోజనముంటుందని మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

**శ్రీ ఆదిరెడ్డి అప్పారావు (శాసనసభా నియోజకవర్గం):** రైతులకు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ మీద ఇస్తున్న సంగతి అందరికీ తెలిసినదే. ముఖ్యంగా sprayers, chop cutters వంటి వాటిని సబ్సిడీ మీద ఇస్తూ, ఫలానా కంపెనీది, ఫలానా షాపులో తీసుకోమని నిబంధన ఉండడం వల్ల ఆ తీసుకునే వ్యవసాయ పనిముట్లలో నాణ్యత లోపిస్తున్నది. అందువల్ల ఏదైనా రిపేర్ వచ్చినా కూడా వెంటనే చేయకుండా కొంత జాప్యం చేయడంతో రైతులు ఇబ్బందిపడుతున్నారు. కాబట్టి, sprayers, chop cutters వంటి రైతులకు ఉపయోగపడే పరికరాలను సబ్సిడీగా ఇస్తూ వాళ్లకు నచ్చిన చోట కొనుక్కునే అవకాశం ఉందా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

**శ్రీ కె.ఇ. ప్రభాకర్ (స్థానిక సంస్థలు – కర్నూలు):** అధ్యక్షా, హంద్రీనీవా ద్వారా కర్నూలు, అనంతపురం జిల్లాలలోని అనేక చెరువులలో నీళ్లు నింపడం జరిగింది. గత సంవత్సరం రెయిన్‌గన్స్ ద్వారా పంటలను ఏవిధంగా కాపాడామో అందరికీ తెలిసినదే. గతంలో ఏపిఎస్ఐడిసి స్కీముల ద్వారా మొబైల్ లిఫ్టులు ఏర్పాటు చేయడం

జరిగింది. ప్రస్తుతం మొబైల్ లిఫ్టుల ద్వారా ఎండిపోయే పంటలను కాపాడడానికి ఏదైనా ప్రయత్నం చేస్తున్నారా అని మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను.

**శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి:** అధ్యక్షా, 2016-17 సంవత్సరంలో రూ.111.97 కోట్లు ఖర్చు పెట్టి 13,334 రెయిన్ గన్స్ కొనుగోలు చేయడమైంది. 3,50,000 పైప్‌లైన్లు రూ. 83 కోట్లతో కొన్నాము. ఆయిల్ ఇంజన్ల కొరకు 28.33 కోట్లు ఖర్చుచేయడమైనది. వాటి నిర్వహణకొరకు అలాగే పంటను రక్షించే నిమిత్తం మొత్తం మీద రూ.103.50 కోట్లు ఇవ్వడమైంది. అందుకు సంబంధించి జి.ఓ.ను ఇచ్చాము. 6,37,000 ఎకరాలను నీటిఎద్దడి నుండి రక్షించేందుకు తీసుకున్న చర్యలవల్ల 1,47,000 రైతులకు ఉపశమనం లభించింది. రూ.4.43 కోట్లు ఖర్చు అయింది. పైర్లు కాపాడేందుకు రూ.103 కోట్లు కేటాయిస్తే, కేవలం రూ.4.43 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టడం జరిగింది. రెండు జలఫిరంగులు, ఇరవై పైపులు, ఒక ఆయిల్ ఇంజన్ కలిసి 8 గంటలు పనిచేస్తే 5,6 ఎకరాలకు నీటిని స్ప్రే చేసేందుకు వీలవుతుందని మనం గమనించాము. ఎకరానికి 20,000 లీటర్లను ఉపయోగిస్తే 7 నుండి 10 ఎం.ఎం. వర్షంతో సమానమవుతుంది. అన్ని మండల కేంద్రాలలో రెయిన్ గన్స్, పైపులు, ఆయిల్ ఇంజన్లను పెట్టడం జరిగింది. 5 కి.మీ. లోపు ఎక్కడైనా వాటర్ సోర్సు ఉంటే దాని ద్వారా రెయిన్ గన్స్ ఉపయోగించి పైర్లను కాపాడేందుకు సిద్ధంగా ఉన్నాము. Moisture Sensors ను ఏర్పాటుచేశాము. Vassar Labs సంస్థ ద్వారా moisture stress alerts ఏర్పాటు చేశాము.

**ఉ. 11.00**

అధ్యక్షా, ఎక్కడైనా సరే నీటి ఎద్దడి వస్తే వాసర్‌ల్యాబ్స్ సంస్థవారు వచ్చి అప్రమత్తం చేస్తారు. తదనుగుణంగా వెంటనే రెయిన్‌గన్స్ వాడేవిధంగా ఏర్పాట్లు చేశాము. ఈ రెయిన్‌గన్స్‌లో కొన్ని మాత్రమే రైతులదగ్గర ఉండిపోగా, దాదాపు 95% తిరిగి కలెక్టు చేసి జాగ్రత్తచేశాము. లక్షల ఎకరాల వేరుసెనగ పంటను కాపాడాలనే ఉద్దేశంతో, డబ్బు గురించి ఆలోచించకుండా ముఖ్యమంత్రిగారు రెయిన్‌గన్స్ కోసం దాదాపు రూ.123 కోట్లు ఖర్చుపెట్టారు. అలాగే అమలుచేయడానికి దాదాపు రూ.4.43 కోట్లు ఖర్చుపెట్టాము. సుమారు రూ.1,47,262 మంది రైతులకు సంబంధించిన సుమారు 6,37,885 ఎకరాల విస్తీర్ణంలో ఆరోజు రెయిన్‌గన్స్ వాడడం జరిగిందని మీ అందరికీ తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇప్పుడు జగదీశ్‌గారు రెయిన్‌గన్స్‌ను సబ్సిడీలో ఇవ్వమని అడిగారు. చిన్న చిన్న రైతులకు స్ప్రింక్లర్స్ అండ్ డ్రిప్ ఇరిగేషన్‌కు మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు కింద మనం సబ్సిడీ కింద ఇస్తున్నాము. అదేవిధంగా, మంత్రిగారు వచ్చినప్పుడు వెనకనే సరుకు వచ్చిందనీ, వారు వెళ్ళగానే మళ్ళీ ఆ సరుకు వెళ్ళిపోయిందని గౌరవ సభ్యులు దీపక్‌గారు చెప్పారు. వారు ఏ మంత్రిగారి గురించి చెప్పారో నాకు అర్థంకాలేదు. అయితే, ఎక్కడైనా సమస్య వచ్చి పంటకు ఇబ్బంది వస్తే అయిదు కిలోమీటర్ల దూరంలో నీటి సదుపాయం ఉన్నా, ఆ నీటిని తీసుకువచ్చి రెయిన్‌గన్స్ ద్వారా

పంటలను కాపాడాలని అన్ని జిల్లాలకు స్పష్టమైన ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ఇప్పుడు విజయనగరంలో సమస్య వచ్చింది కాబట్టి ఎన్ని రెయిన్‌గన్స్ కావాలనేది వ్యవసాయశాఖకు మెసేజ్ ఇస్తే వెంటనే ఇక్కడినుంచి రెయిన్‌గన్స్‌ను అక్కడికి తరలించి ఉపయోగిస్తాము. రాష్ట్రంలో రైతులకు ఎక్కడ వాటి అవసరమున్నా వాటిని ఉపయోగిస్తాము. రెయిన్‌గన్స్‌ను పంచాయతీల్లో స్టోర్ చేసి ఉంచమని గౌరవ సభ్యులు రాజసింహులుగారు తెలిపారు. అయితే మండలస్థాయిలో ఏ గోదాములోనైనా వాటిని ఉంచడానికి అవకాశముంది కానీ పంచాయతీలో ఉంచడానికి వీలుకాని పరిస్థితి. కాబట్టి మండలంలో అందుబాటులో ఉంచే ఏర్పాట్లు చేస్తున్నామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు కె.ఇ. ప్రభాకర్‌గారు మొబైల్ లిఫ్ట్స్ గురించి ప్రస్తావించారు. ఇప్పుడు లిఫ్ట్ ఇరిగేషన్ పద్ధతి ద్వారా సేద్యం చేస్తున్నారు. పయ్యావుల కేశవ్‌గారి ప్రాంతమైన అనంతపురం జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్‌కు, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టుకు వందల కోట్ల రూపాయలతో టెండర్లు కూడా పిలవడం జరిగింది. అటువంటి పెద్ద ప్రాజెక్టును కూడా ఈరోజు మనం టేకప్ చేస్తున్నాము. అదే సమయంలో ఈ సంవత్సరం drip and sprinklers irrigation కోసం ఖర్చుపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం రూ.400 కోట్లు ఇచ్చినా, 60:40 నిష్పత్తి ప్రకారం రాష్ట్రప్రభుత్వం రూ.300 కోట్లు కేటాయించాల్సి ఉండగా, ముఖ్యమంత్రిగారు రూ.700 కోట్లు కేటాయించారు. మొత్తం రూ.1160 కోట్లను డ్రిప్ ఇరిగేషన్ కింద ఖర్చుపెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. అప్పారావుగారు చెప్పినట్లు కూడా సబ్సిడీల కింద లిబరల్‌గా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను.

**శ్రీ ఆదిరెడ్డి అప్పారావు:** సార్, డ్రిప్ ఇరిగేషన్ గురించి చెప్పలేదు.

**మిస్టర్ చైర్మన్:** డ్రిప్ ఇరిగేషన్ గురించి చెప్పారు కదా.

**శ్రీ ఆదిరెడ్డి అప్పారావు:** దానిమీద చిన్న ప్రశ్న ఉంది అధ్యక్షా. అదేంటంటే డ్రిప్ ఇరిగేషన్‌కు మనకు ఎకరాకు ఇంత అమౌంట్ అని అంచనా వేసి దానిని సబ్సిడీగా, అంటే అయిదు ఎకరాలలోపు ఉంటే ఒక అమౌంట్‌ను, అయిదు ఎకరాలు దాటితే మరొక అమౌంట్‌ను సబ్సిడీగా ఇస్తున్నాము. అయితే నీటి స్థాయి సరిగా లేనప్పుడు అంగుళం, రెండంగుళాలు వచ్చే బోర్ల దగ్గర ఒక డయాతో ఉన్న పైపులైన్లు వేస్తాము. అదే మా ప్రాంతంలో అయితే నాలుగు, అయిదు అంగుళాలు ఉన్నచోట కొంచెం పెద్దసైజు వెయ్యాల్సి వస్తుంది. ఆ పైపులు కొనేటప్పుడు అనంతపురం, కడప ప్రాంతాల్లో అయితే అంచనా తక్కువ వస్తుంది. మా ప్రాంతంలో అయితే అంచనా ఎక్కువ వస్తుంది. కానీ యూనిఫామ్‌గా అన్నిచోట్లా ఎకరాకు ఇన్ని వేల రూపాయలే అని ఇవ్వడం జరుగుతోంది. దానివల్ల తూర్పుగోదావరి ప్రాంత రైతులు మాత్రం సబ్సిడీ 50%, 80% ఇచ్చినా కాని స్వంత డబ్బులు పెట్టి ఆ పైపులు కొనుక్కోవాల్సి వస్తోంది. దానివల్ల రైతులు కొంచెం ఇబ్బంది పడ్తున్నారనే విషయాన్ని మీద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

**శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి:** మీరు ఒక రెప్రజెంటేషన్ ఇవ్వండి. దానిని ఎగ్జామిన్ చేయిస్తాము.

## ధాన్యం సేకరణ కేంద్రాల్లో రవాణా బిల్లులు

ప్రశ్న నెం. 10431 (120)

**శ్రీ సోము వీర్రాజు, ఎంఎల్‌సి.,**

గౌరవనీయులైన పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

**అ)** పశ్చిమ గోదావరి జిల్లాలోని ధాన్యం సేకరణ కేంద్రాలలో మహిళా సంఘాలకు రవాణా బిల్లులు చెల్లించడమవుతున్నదా?

**ఆ)** ఈ విషయంలో ఏవైనా అవకతవకలు చోటు చేసుకున్నాయా ?

**ఇ)** అయితే, ఆ వివరాలేమిటి ?

**గౌరవనీయులైన ధరల నియంత్రణ, వినియోగదారు వ్యవహారాలు, ఆహార మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు)**

**అ)** లేదండీ.

దాన్యం సేకరణ కేంద్రాల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల కార్పోరేషన్ లిమిటెడు తరఫున ధాన్యం కొనుగోలు చేయడానికి ఎస్‌హెచ్‌జి (మహిళా గ్రూపులు) ల పాత్రను పరిమితం చేయడమయింది. కేంద్ర ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం వారికి కమీషన్ ఛార్జీలు చెల్లించడమవుతుంది.

**ఆ)** ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**ఇ)** ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**శ్రీ సోము వీర్రాజు (శాసనసభా నియోజకవర్గం):** అధ్యక్షా, ఈ ధాన్యం కొనుగోలు రవాణా ఛార్జీల్లో పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతోంది. రైతులపేరిట గుత్తేదార్లు, మిల్లర్లు కోట్ల రూపాయలను పంచుకుంటున్నారు. నిడమానూరులో నిఘావర్గాలు ఈ విషయాన్ని నిగ్గుతేల్చాయి. రవాణాఛార్జీల బాగోతాలు కొన్ని ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాలో రవాణా ఛార్జీల పేరుతో గుత్తేదార్లు కలిపి రూ.14 కోట్లు వసూలు చెయ్యాలనుకుంటే ఎం.ఎల్.ఏల జోక్యంతో నివారించడం జరిగింది. తూర్పుగోదావరి జిల్లాలో కూడా ఇదే పరిస్థితి. అలాగే ధాన్యం సేకరణకు సంబంధించి మిల్లర్లు తమ కేంద్రానికి రావడంలేదని మహిళా సంఘాలు, రైతులు చాలా స్పష్టంగా చెప్తున్నారని ఈనాడు దినపత్రికలో వచ్చింది. ఈ అంశం గురించి పశ్చిమగోదావరి జిల్లా సివిల్ సప్లై డిపో మేనేజర్‌గారితో మాట్లాడితే వారు సమాధానం చెప్పలేని పరిస్థితి ఉంది. ఇవాళ మిల్లర్లు అధికార వ్యవస్థను మ్యానేజ్ చేసి సామాన్య మహిళలకు, రైతులకు రవాణా ఛార్జీలు చెల్లించకపోవడంవల్ల, ఒక్కొక్క జిల్లాలో ముప్పై, నలభై, యాభైకోట్ల రూపాయల అవినీతి జరుగుతోంది.

దీనిని నివారించకపోతే ఎల్లవేళలా ఇదే పరిస్థితి కొనసాగుతుందని మీద్వారా మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను. ఇది ఆవేదనతో చెప్తున్నటువంటి అంశం. మంత్రివర్యులు సమర్థులు కాబట్టి ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి. వారు పౌరసరఫరాల శాఖ మంత్రి అయిన తరువాత మంత్రిగారు చాలా కేంద్రాలను సందర్శిస్తున్నారు.

అధ్యక్షా, రవాణాకు సంబంధించిన కాంట్రాక్టర్లు చాలా పెద్ద రింగుగా ఏర్పడ్డారు. మిల్లర్లు, కాంట్రాక్టర్లు అన్నీ వాళ్ళే ఉంటున్నారు. ధాన్యం, రవాణా వాళ్ళదే. అలాగే బియ్యాన్ని ఎఫ్.సి.ఐ నుంచి సివిల్ సప్లై డిపోకి, అక్కడి నుంచి డీలర్స్‌కు ఇచ్చి మళ్ళీ వారినుండే ఈ సివిల్ సప్లైకి చెందిన రూపాయి బియ్యాన్ని వెనక్కు తీసుకువస్తుంటేనే వారంతా పట్టుబడ్డారు. కృష్ణాజిల్లాలో అయితే 14 టన్నుల బియ్యంతో పట్టుబడ్డారు. ఒక పెద్ద ర్యాకెట్ నడుపుతూ ప్రజా ధనాన్ని, రాష్ట్ర ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పుడు కూడా ఇలాంటి కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయి? వీటిపై మంత్రివర్యులు క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి (శాసనసభా నియోజకవర్గం):** అధ్యక్షా, రైతులు ధాన్యం ఇచ్చిన ఏడు రోజులలోపు వాళ్ళ అకౌంట్‌లో డబ్బులు వేయడమనేది ఒక అద్భుతమైన విషయం. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతుల్ని ఆదుకుంటున్నందుకు ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అయితే ఈ కొనుగోలు కేంద్రాల్ని మహిళా గ్రూపులు సమర్థవంతంగా నిర్వహిస్తూ ధాన్యాన్ని దళారులబారిన పడన్వికుండా, రైతులందరికీ సకాలంలో డబ్బులందే విధంగా నిర్వహిస్తున్నారు. ఈ మహిళా గ్రూపులకు ప్రతి సంవత్సరం డబ్బు ఖచ్చితంగా అందుతోంది. అయితే ఆ ధాన్యాన్ని మోసుకెళ్తున్న కళాసీలకు బస్తాకు ఒక రూపాయి చొప్పున ఇస్తారు.

**ఉ.11.10**

అధ్యక్షా, కళాసీలకు ఇవ్వవలసిన డబ్బులు సంవత్సరానికి ఒకసారి కాకుండా రెండేళ్లకి ఒకసారి అకౌంటులో పడుతున్నాయని ఆ కళాసీలు చెబుతున్నారు. దయచేసి ఆ విషయం మీద మంత్రి గారిని దృష్టి పెట్టవలసిందిగా కోరుకుంటున్నాను. అలాగే ఇది చాలా అద్భుతమైన పథకం. దీనిని పూర్తిగా స్కామ్ క్రింద మనం మాట్లాడకూడదు. ఇది ఎలా ఉంటుందంటే ఇంతకు పూర్వం అయితే పండగ ముందు ధాన్యం అమ్మాలి అంటే పండగకి ఇంటికి డబ్బులు వస్తాయోలేదో తెలియని పరిస్థితిలో రైతులు ఉండేవాళ్లు. అలాంటిది ఈరోజు ధాన్యం కొనుగోలు కేంద్రాలకి వెళ్లిన తరువాత రైతు గుండె మీద చేయి వేసుకుని ఉన్న పరిస్థితి ఈ రోజు చూస్తున్నాం. డబ్బులు వెంటనే రైతుల అకౌంటులో పడుతున్నాయి. కాబట్టి ఎక్కడో ఒక చోట తప్పు జరిగిందని రాష్ట్రం మొత్తం మీద ఈ కొనుగోలు కేంద్రాలు బాగాలేవు అనడం కరెక్టు కాదు. కొనుగోలు కేంద్రాలు అద్భుతంగా పనిచేస్తున్నాయని నేను మీ ద్వారా మంత్రి గారికి తెలియచేసుకుంటున్నాను.

**శ్రీ బుద్ధా వెంకటేశ్వర రావు:** అధ్యక్షా, సివిల్ సప్లయిస్‌కు కావలసిన పప్పులను సరఫరా చేసే వాళ్ల దగ్గర నుండి టెండర్లు పిలుస్తున్నారు. ఆ టెండర్లు సక్రమ మార్గంలో ఉండడం లేదు ఎప్పటినుంచో టెండర్లు వేస్తున్న వారు-వాళ్లలో వాళ్లు రింగ్ అవుతున్నారు. ఎవరికైతే ఆర్డరు వస్తుందో అతను అంత సరుకు సప్లై చేయలేడు. దీని గురించి మేము పాత ఎమ్.డి గారి దృష్టికి కూడా రెండు మూడు సార్లు తీసుకెళ్లాము. దానిని ఆయన ఎంక్వయిర్ చేస్తాను అని చెప్పడమే గానీ, దాని మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లితే మంత్రి గారు తప్పకుండా దీని మీద చర్యలు తీసుకుంటాం, ఇక నుంచి అలాంటివి జరగకుండా చూస్తామన్నారు.

**శ్రీ చిక్కాల రామచంద్ర రావు (స్థానిక సంస్థలు – తూర్పు గోదావరి):** అధ్యక్షా, ఈ ధాన్యం కొనుగోలు అనేది ప్రభుత్వం తరఫున డ్వాక్రా సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం అనేది చాలా మంచి కార్యక్రమం. గతంలో రైస్ మిల్లర్స్ ద్వారా, మధ్య వర్తుల ద్వారా అమ్మే రైతులు చాలా ఇబ్బందులు పడేవారు. దీని వలన రైతాంగానికి చాలా వరకు వెసులుబాటు వచ్చింది. అయితే దీనిని మంచి ఆలోచనతో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఈ కార్యక్రమం పెట్టడం జరిగింది. అయితే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరవేసే విషయంలో ఎక్కువగా మహిళా సంఘాలకు ఇస్తున్నారు. గతంలో అయితే 2015-16 సంవత్సరంలో ఈ కాంట్రాక్టులు ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టులకు ఇచ్చే వారు. కానీ ఇప్పుడు ఈ సిస్టమ్ మార్చేసి ట్రాన్స్‌పోర్టు కోసం రైతుకు మహిళా సంఘాల ద్వారా బస్తాకి రూ.32-33లు ఇస్తున్నారు. ఈ సిస్టమ్ బాగుంది. ఇందులో అవక తవకలేమి జరగడం లేదు. 2015-16 సంవత్సరంలో మా తూర్పుగోదావరి జిల్లాల్లో ఇంకా పాత కాంట్రాక్టును ఇంకా పొడిగించమంటే ఇంకా ఇవ్వలేదని తెలిసింది. ఇంకా నాలుగు కోట్లరూపాయలో ఎంతో బాకీలు కూడా ఉన్నాయి. అవన్నీ ఇంకా రికవరీ అవలేదు. అటువంటి సిస్టమ్‌ను మార్చి చాలా బాగా చేశారు. ఈ సిస్టమ్ వల్ల డబ్బులు కూడా వెంట వెంటనే రైతుల ఖతాలో పడుతున్నాయి. అందులో తేడా ఏమీ లేదు. అయితే ఈ సిస్టమ్‌ను మరింత డెవలప్ చేయాలని కోరుతున్నాను. వీర్రాజు గారు ఆరోపణలు చేస్తున్నారు. అవి ఆరోపణలంటే లేని ఆరోపణలు చేయడం కాదు. డబ్బులు వృధా అయితే మాత్రం దానిని మనం తప్పకుండా ఖండించాలి అందులో తేడాలేదు. 100 శాతం మేము ఒప్పుకుంటాం. ప్రస్తుతమున్న సిస్టమ్‌ను ఇంకా అభివృద్ధి చేయడానికి మంచి సూచనలు, సలహాలు ఇవ్వండి, తప్పులేదు. బియ్యం రీసైక్లింగ్ గురించి చెప్పారు. అది దుర్వినియోగం జరుగుతోందని నేను ఒప్పుకుంటాను. రైస్ రీసైక్లింగ్ జరుగుతుంది. మనకి ఇక్కడ రూపాయి రైస్ కొంటున్నారు అది రీసైక్లింగ్ అయ్యి వస్తుంది. దానిని కట్టడి చేయాలి. అంతేగానీ ఈ సిస్టమ్ చాలా బాగుంది. రైతులకు చాలా మద్దతు ధర వస్తుంది. దీనిని ఇంకా ప్రోత్సహించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ కత్తి నరసింహా రెడ్డి:** అధ్యక్షా, సప్లిమెంటరీ క్వశ్చన్ ఇది. ఫుడ్ కార్పొరేషన్ గోడౌన్ల నుంచి మిడ్ డే మీల్స్ కోసమని డీలర్ల ద్వారా పాఠశాలలకు, హాస్టళ్లకు, అంగన్‌వాడీ కేంద్రాలకు రైస్ సప్లై అవుతుంది. గతంలో ఒక బ్యాగు

పైన నాలుగు కేజీల నుంచి ఐదు కేజీల వరకు తేడా ఉండేది. అయితే ఈ-పోస్ విధానం వచ్చిన తరువాత ఇప్పుడది కరెక్టుగా వస్తుంది. విద్యార్థులకు సప్లై చేసే రైస్‌లో నాణ్యమైనవి ఉండేటట్లు పరిశీలించాల్సిందిగా మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

**శ్రీ బి.ఎన్. రాజసింహులు:** అధ్యక్షా, ఒక సప్లిమెంటరీ క్వశ్చన్ సార్, ఈ రోజు చిత్తూరు నియోజక వర్గంలో దాదాపు 46,100 కార్డులున్నాయి. అక్కడ 124 రేషన్ షాపులున్నాయి. ఈ మధ్యనే 950 పైగా కార్డులుండే దానిని బైఫర్‌కేషన్ చేశారు. వాటికి ఈ-పోస్ మిషన్లు లేకపోయేటప్పటికి చిన్న ఇబ్బందులున్నాయి. చిత్తూరులో 46,100 కార్డులుంటే వాటిలో 300 కార్డులకి ఆ ఫింగర్ ప్రింటులు సరిగా రావడం లేదని పెండింగ్ పెడుతున్నారు. దీని వలన వాళ్లకు రేషన్ ఇవ్వడం చాలా లేటవుతుంది. అక్కడ గ్రామాలలో అయితే ఎవరినైనా సరే వివోర్‌ఓలని గానీ, లేదా మున్సిపాలిటీలలో అయితే బిల్ కలెక్టరు ఉంటే ఫింగర్ ప్రింట్స్ పడనివారిని ఐడెంటిఫికేషన్ కోసం పెట్టి తొందరగా వాళ్లకు సరుకులు ఇచ్చే విధంగా చేయాలనేది మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. చిత్తూరు నియోజక వర్గానికి ఈ-పోస్ మిషన్‌లు అర్జెంటుగా కావాలి సార్.

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు:** అధ్యక్షా, గౌరవ సభ్యులు సోము వీర్రాజు గారు, సంధ్యా రాణి గారు, బుద్ధా వెంకన్న గారు చిక్కాల రామచంద్ర రావు గారు, నరసింహా రెడ్డి గారు, దొరబాబు గారు, అందరూ మాట్లాడారు. సోము వీర్రాజు గారు చెప్పినటువంటిది శ్రీకాకుళంలో వచ్చిన న్యూస్ కరెక్టు. కొంత అక్కడ మిస్‌యూజ్ జరిగిందనేటటువంటి దాని మీద గౌరవ సభ్యులు చెప్పినట్లు ట్రాన్స్‌పోర్టు బిల్ పెండింగ్ అలాగే ఉంచారు. పూర్తి విచారణ చేసిన తరువాతనే ఆ జిల్లాకు సంబంధించిన ట్రాన్స్‌పోర్టు అమౌంట్ ఇవ్వడం జరుగుతుంది. ప్రజెంట్ అయితే ఇప్పుడు రైతు అనుకుంటే రైతుకు-మిల్లర్ అయితే మిల్లర్లకు ట్రాన్స్‌పోర్టు అయితే ట్రాన్స్‌పోర్టర్లకు పేమెంటు చేసేటటువంటి సిస్టమ్‌ని ఈ సంవత్సరం అమలుచేస్తున్నాం. ఎందుకంటే అటువంటి అవకతవకలు జరగకుండా ఉండటానికి, ఎవరు యదార్థంగా ట్రాన్స్‌పోర్టు చేశారో వారికి పేమెంటు చేసేటటువంటి సిస్టమ్‌ని తీసుకొచ్చాం. అదేవిధంగా ఎక్కడైనా పిడిఎస్ రైస్ పక్కదారి పడుతుంటేనో, వాటిని పట్టుకోవడానికి అక్రమంగా తరలిస్తుంటేనో, ఇప్పుడు తనిఖీ విస్తృతంగా పెంచాం. పెంచి ఎక్కడికక్కడ ఎక్కడైనా అక్రమంగా పోయేటటువంటి రైస్‌ను ఇమ్మీడియట్‌గా సీజ్ చేస్తున్నాం. 6(ఏ) కేసులు పెడుతున్నాం, పెనాల్టీలు వేస్తున్నాం. వెస్ట్ గోదావరి, ఈస్ట్ గోదావరి లాంటి జిల్లాలైతే పిడిఎస్ రైస్‌ను మిల్లర్స్ కొంటే వాళ్ల అసోసియేషన్స్ కూడా పెనాల్టీలు వేసే పద్ధతిని కూడా పెట్టుకున్నారు. ఉదాహరణకి, వెస్ట్‌గోదావరిలో అయితే ఎవరైనా పిడిఎస్ రైస్ ఏ మిల్లు వారైనా కొన్నట్లుగా తెలిస్తే అసోసియేషన్ వాళ్లు రూ.2,50,000 పెనాల్టీ వేసే పద్ధతిని అక్కడ అమలుచేస్తున్నారు. అన్ని జిల్లాలు ఆ విధంగా చేస్తే పిడిఎస్ రైస్‌ను మిల్లర్స్ కొనకుండా ఉంటే ఈ పిడిఎస్ రైస్ అక్రమంగా తరలిపోయేటటువంటి మార్గాలు తగ్గుతాయి. తరలిపోవటంలేదని నేననటంలేదు. ప్రతి జిల్లాలో ఎక్కడైనా గానీ ఒకటి, రెండు జరుగుతూనే ఉన్నాయి ప్రతి జిల్లాలో, తనిఖీ విస్త ృతం చేశాం. విజిలెన్స్ దాడులు పెంచాం. పట్టుకున్నటువంటి వాటిని సీజ్ చేసి సంబంధితులకు పెనాల్టీలతోపాటు సస్పెండ్

కూడా చేస్తున్నాం. ఆ విధంగా పెట్టినటువంటి కేసులు ఇప్పడు ఆర్డీఓ కోర్టులో గానీ జేసీ కోర్టులో గానీ, కలెక్టరు కోర్టుల్లో గానీ ఉన్నాయి. అదే విధంగా కలకత్తా బ్యాగుల గురించి చెబుతూ, సోము వీర్రాజు గారు కలకత్తాలో లోడ్ అయ్యి అవి రాకుండా అక్కడక్కడే బ్యాగ్స్ ఆగిపోతున్నాయని కూడా చెప్పారు. అది కుడా స్పెసిఫిక్‌గా మీ నోటీసులో ఏమైనా ఉంటే గౌరవ సభ్యులు మా దృష్టికి తీసుకు వస్తే విచారణ జరిపిస్తాం. తప్పు చేసిన ట్రాన్స్‌పోర్టర్ మీద చర్యలు తీసుకుంటాము. ఈ బ్యాగులను జూట్ కమీషనర్ ఎలాట్ చేస్తున్నారు. అది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు. జూట్ కమీషనరే న్యూ బ్యాగ్స్ ఎలొకేషన్ చేస్తున్నారు. ఎలొకేషన్ చేసినప్పడు మీ నోటీసుకి వచ్చినటువంటిది ఏదైనా స్పెసిఫిక్‌గా గనుక ఉంటే దాని మీద కూడా విచారణ చేయించి, వారి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సెంట్రల్ గవర్నమెంటు ఆధ్వర్యంలోని జూట్ కమీషనర్‌కి పేమెంటు చేస్తున్నాం. కాబట్టి మీ దగ్గరేదైనా స్పెసిఫిక్‌గా కేసు ఉంటే తప్పకుండా దానికి కూడా విచారణ చేస్తాం.

సంధ్యా రాణి గారు చెప్పినట్లు, కళాసీలకు ఎక్కడైనా పేమెంటు రాకపోతే దానిని కూడా వెంటనే చేయడం జరుగుతుంది.

బుద్ధా వెంకన్న గారు చెప్పినట్లు, అటువంటిదేమైనా స్పెసిఫిక్‌గా ఉంటే వాటి మీద కూడా చర్యలు తీసుకుంటాం. నరసింహా రెడ్డి గారు చెప్పినట్లు స్టూడెంట్స్‌కు ఇచ్చే రైస్ గురించి ప్రభుత్వ పరిశీలనలో ఉంది. స్టూడెంట్స్‌కి మిడ్ డే మీల్స్ గానీ, అంగన్‌వాడీలకు గానీ, అన్న అమృత హస్తం వీటన్నిటికి కూడా రైస్ ప్రత్యేకించి పర్చేజ్ చేసి ఇవ్వాలా అనేటటువంటిది ముఖ్యమంత్రి గారి పరిశీలనలో ఉంది. ఇప్పడు కూడా కొన్ని జిల్లాల్లో మనకొచ్చినటువంటి రైస్‌లో స్టూడెంట్స్‌కి బెస్ట్‌వి సెలెక్ట్ చేసి ఇస్తున్నాము. వెస్ట్ గోదావరి, ఈస్ట్ గోదావరి వంటి జిల్లాల్లో బెటర్ రైస్ వచ్చినవి వారికే కేటాయిస్తున్నారు. ఇంకా అది స్టేట్ మొత్తం ఇంప్లిమెంటు చేయాలనేటటువంటిది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అదే విధంగా దొరబాబు (బి.ఎస్. రాజసింహులు) గారు చెప్పిన దానికి ఫింగర్ ప్రింట్స్ పడనటువంటి వారికి వి.ఆర్.ఓకి అథెంటికేషన్ ఇచ్చాం. సభ్యులు విలేజ్ కోట్ చేశారు కాబట్టి, తప్పకుండా అక్కడ వి.ఆర్.ఓ. రెస్పాన్సిబుల్ అన్నమాట.

**ఉ.11.20**

అధ్యక్షా, ఎందుకంటే డి.టిలకు, విఆర్‌ఓలకు అథంటికేషన్ ఇచ్చాము, ఏ డిపోలో అయినా ఎక్కడైనా వేలిముద్రలు మిస్‌మ్యాచ్ ఉంటే విఆర్‌ఓల అథంటికేషన్ ద్వారా ఇవ్వవచ్చు. గౌరవ సభ్యులు కూడా సంబంధిత డి.టి.తోగాని, విఆర్‌ఓతో కాని మాట్లాడువచ్చు, మా దగ్గర నుండి కూడా కమ్యూనికేట్ చేస్తాము. వేలిముద్రలు పడనివారికి ఫోటో ఐడెంటిఫికేషన్ కూడా తీసుకువస్తున్నాము. వేలిముద్ర, కనుపాప ద్వారా గుర్తించలేనివారి కోసం ఫోటో ఐడెంటిఫికేషన్ సిస్టమ్‌ను గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకుని వస్తున్నారు. ఈ-పోస్ విధానం ఎక్కడైనా కరెక్ట్‌గా లేకపోతే రీప్లేస్‌మెంట్ కూడా వెంటనే ఇస్తున్నాము.

**శ్రీ సోము వీర్రాజు:** అధ్యక్షా, నేను చెప్పిన కలకత్తా సంచుల దగ్గర్నుంచి, 5 జిల్లాలలో ట్రాన్స్‌పోర్ట్ దగ్గరి నుండి ట్రాన్స్‌పోర్ట్ బిల్లులలో జరుగుతున్న అవకతవకలు దగ్గర్నుంచి మరలా మనం బియ్యం డిపోలకు ఇచ్చి అంటే ఐదారు రకాల కాంట్రాక్టులు కొంత మంది చేస్తున్నారు. వారు ప్రభుత్వం యొక్క ఆలోచనను తూట్లు పొడుస్తున్నారు. ఏదైనా రుజువు అయితే మంత్రిగారు రూ.2లక్షలు ఫైన్ వేస్తామంటున్నారు. కానీ మనం ఇచ్చిన బియ్యాన్ని వాళ్లే కొని మరలా వెనక్కి తీసుకువచ్చినప్పుడు ఆ కాంట్రాక్టు విధానాన్ని పూర్తిగా రద్దు చేస్తామా కేవలం ఒకే కేసు పెడతామా అనేది మంత్రిగారు ఆలోచన చేయాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను.

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు:** అధ్యక్షా, అక్కడుండే పరిస్థితులను బట్టి, క్వాంటిటీని బట్టి బ్లాక్‌లిస్ట్‌లో కూడా పెడుతున్నాము. కేసు సీరియస్‌నెస్‌ను బట్టి ఆ కాంట్రాక్టరును బ్లాక్ లిస్ట్‌లో కూడా పెట్టడం జరుగుతోంది.

CHAIRMAN: Question Hour is over. Papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

**2.PAPERS LAID:**

1. "A copy of the following Notifications of the Andhra Pradesh Goods and Services Tax Rules, 2017, as required under Section 166 of the Andhra Pradesh Goods and Services Tax Act, 2017:

   1. G.O. Ms. No. 581, Revenue (Commercial Taxes-II) Department, dated 08.12.2017.
   2. G.O. Ms. No. 18, Revenue (Commercial Taxes-II) Department, dated 10.01.2018.
   3. G.O. Ms. No. 35, Revenue (Commercial Taxes-II) Department, dated 24.01.2018.
   4. G.O. Ms. No. 82, Revenue (Commercial Taxes-II) Department, dated 16.02.2018."

2. "A copy of the following Notifications issued, as required under Section 166 of the Andhra Pradesh Goods and Services Tax Act, 2017:

   1. G.O. Ms. No. 32, Revenue (Commercial Taxes-II) Department, dated 24.01.2018.
   2. G.O. Ms. No. 33, Revenue (Commercial Taxes-II) Department, dated 24.01.2018.
   3. G.O. Ms. No. 34, Revenue (Commercial Taxes-II) Department, dated 24.01.2018.

4. G.O. Ms. No. 36, Revenue (Commercial Taxes-II) Department, dated 24.01.2018.

5. G.O. Ms. No. 83, Revenue (Commercial Taxes-II) Department, dated 16.02.2018.

6. G.O. Ms. No. 84, Revenue (Commercial Taxes-II) Department, dated 16.02.2018.

7. G.O. Ms. No. 85, Revenue (Commercial Taxes-II) Department, dated 16.02.2018.

8. G.O. Ms. No. 86, Revenue (Commercial Taxes-II) Department, dated 16.02.2018.

9. G.O. Ms. No. 87, Revenue (Commercial Taxes-II) Department, dated 16.02.2018.

10. G.O. Ms. No. 76, Revenue (Commercial Taxes-II) Department, dated 14.02.2018.

11. G.O. Ms. No. 582, Revenue (Commercial Taxes-II) Department, dated 12.12.2017.

12. G.O. Ms. No. 583, Revenue (Commercial Taxes-II) Department, dated 12.12.2018.

13. G.O. Ms. No. 584, Revenue (Commercial Taxes-II) Department, dated 12.12.2017.

14. G.O. Ms. No. 585, Revenue (Commercial Taxes-II) Department, dated 12.12.2017.

15. G.O. Ms. No. 586, Revenue (Commercial Taxes-II) Department, dated 12.12.2017.

16. G.O. Ms. No. 587, Revenue (Commercial Taxes-II) Department, dated 12.12.2017.

17. G.O. Ms. No. 588, Revenue (Commercial Taxes-II) Department, dated 12.12.2017.

18. G.O. Ms. No. 589, Revenue (Commercial Taxes-II) Department, dated 12.12.2017.

19. G.O. Ms. No. 590, Revenue (Commercial Taxes-II) Department, dated 12.12.2017.

20. G.O. Ms. No. 591, Revenue (Commercial Taxes-II) Department, dated 12.12.2017.

21. G.O. Ms. No. 592, Revenue (Commercial Taxes-II) Department, dated 12.12.2017.

22. G.O. Ms. No. 593, Revenue (Commercial Taxes-II) Department, dated 12.12.2017.

23. G.O. Ms. No. 594, Revenue (Commercial Taxes-II) Department, dated 12.12.2017.

24. G.O. Ms. No. 595, Revenue (Commercial Taxes-II) Department, dated 12.12.2017.

25. G.O. Ms. No. 596, Revenue (Commercial Taxes-II) Department, dated 12.12.2017.

26. G.O. Ms. No. 597, Revenue (Commercial Taxes-II) Department, dated 12.12.2017.

27. G.O. Ms. No. 598, Revenue (Commercial Taxes-II) Department, dated 12.12.2017.

28. G.O. Ms. No. 599, Revenue (Commercial Taxes-II) Department, dated 12.12.2017.

29. G.O. Ms. No. 600, Revenue (Commercial Taxes-II) Department, dated 12.12.2017.

30. G.O. Ms. No. 88, Revenue (Commercial Taxes-II) Department, dated 19.02.2018.

31. G.O. Ms. No. 89, Revenue (Commercial Taxes-II) Department, dated 19.02.2018.

32. G.O. Ms. No. 90, Revenue (Commercial Taxes-II) Department, dated 19.02.2018.

33. G.O. Ms. No. 91, Revenue (Commercial Taxes-II) Department, dated 19.02.2018.

34. G.O. Ms. No. 92, Revenue (Commercial Taxes-II) Department, dated 19.02.2018.

35. G.O. Ms. No. 93, Revenue (Commercial Taxes-II) Department, dated 19.02.2018.

36. G.O. Ms. No. 94, Revenue (Commercial Taxes-II) Department, dated 19.02.2018.

37. G.O. Ms. No. 95, Revenue (Commercial Taxes-II) Department, dated 19.02.2018.

38. G.O. Ms. No. 97, Revenue (Commercial Taxes-II) Department, dated 19.02.2018.”

Now, Special mentions. Vitapu Balasubramanaym Garu.

## 3. సభా కార్యక్రమం – ప్రత్యేక ప్రస్తావనలు

**శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం:** అధ్యక్షా, నెల్లూరులో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వం ఎస్‌పిసిడిసియస్ ప్రోగ్రాం క్రింద ఒక ప్రాంతీయ కేన్సర్ కేంద్రాన్ని మంజూరు చేసింది. కానీ ఆ తరవాత ఏ కారణం వలనో అక్కడి నుండి విశాఖపట్నం తరలిపోతున్నట్లుగా తెలుస్తోంది. ఆమేరకు ఆ ఆసుపత్రికి సూచనలు అందాయి. నెల్లూరు, నెల్లూరు చుట్టుపక్కల ఉన్న జిల్లాలలో కేన్సర్ వైద్యానికి ఏ రకమైన సౌకర్యాలు లేవు కాబట్టి ఈ కేన్సర్ ఇన్‌స్టిట్యూట్‌ను నెల్లూరు వైద్య కళాశాలకు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను. అదేవిధంగా, ఆ ఇన్‌స్టిట్యూట్ రావడానికి ముందు ప్రభుత్వం చేయాల్సిన పని ఉంది, ఆ కాలేజీలో ప్రొఫెసర్ల పోస్ట్‌లను ఏర్పాటు చేయడం, అలాగే కొన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా నెల్లూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్మించదలచిన కేన్సర్ విభాగాన్ని తరలిపోకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ బొడ్డు నాగేశ్వరరావు:** అధ్యక్షా, మన రాష్ట్రంలో, దేశంలో జర్నలిస్టులు ప్రముఖమైన పాత్ర నిర్వహిస్తున్నారు. జర్నలిస్టులకు గృహనిర్మాణ పథకాన్ని అమలు చేయడం, అలాగే వారికి సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం, అలాగే అక్రిడిటేషన్ వంటి సమస్యలను పరిష్కరించడం, హెల్త్ కార్డులు అమలు చేయడం వంటివి చేయాలి. ముఖ్యంగా జర్నలిస్టుల మీద ఈ మధ్యకాలంలో దాడులు జరుగుతున్నాయి, వారికి రక్షణ లేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. కాబట్టి వాళ్లకు రక్షణ కల్పించడం, దాడులను అరికట్టడం అనేవి చేయాలని, దానితోపాటు సంక్షేమ నిధికి రూ.500కోట్లు బడ్జెట్‌లో కేటాయించాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ రాము సూర్యారావు:** అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం దేవస్థానాలకు 110 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. వాటి ఆదాయంతోనే స్వామివార్లకు పూజలు, పూజారులకు జీతాలు ఇవ్వడం జరుగుతోంది. ఆ భూముల విలువ సుమారు రూ.5కోట్లు ఉంటుంది. కానీ ప్రస్తుతం ఈ భూములు ఆక్రమణకు గురయ్యి పరాధీనంలో ఉన్నాయి. ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని దేవాలయ నిర్వహణకు ఉపయోగపడేలా చేయాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**డా. గాదె శ్రీనివాసులు నాయుడు:** అధ్యక్షా, రాష్ట్రంలో గ్రంథాలయాలు నిర్వహించడం కోసం పంచాయితీల నుండి, మున్సిపాలిటీల నుండి పన్నులలో 2% వారికి కట్టాలి. ఆ రకంగా వచ్చిన డబ్బును జిల్లా గ్రంథాలయ సంస్థలను నిర్వహించుకోవడానికి, మారుతున్న టెక్నాలజీని అప్‌డేట్ చేసుకోవడానికి, బిల్డింగులు నిర్మించుకోవడానికి విద్యార్థినీ విద్యార్థులకు, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతకు కావాల్సిన పుస్తకాలు తెప్పించేందుకు ఖర్చుచేస్తారు. కానీ ఇప్పుడు అది జరగకపోవడం వలన అన్ని బకాయిలు ఉండడం వలన గ్రంథాలయాలకు ఆ నిధులు చేరడం లేదు. ఆ బకాయిలు వెంటనే జిల్లా గ్రంథాలయాలకు చెల్లించేలా చూడాల్సిందిగా మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ కత్తి నర్సింహారెడ్డి:** అధ్యక్షా, రాష్ట్రంలో 8 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పెన్షనర్లు ఉన్నారు. వీరికి పదవ పిఆర్‌సీ ఫిట్‌మెంట్ సందర్భంగా 10 నెలల పిఆర్‌సీ బకాయిలు చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయితే ఇంతవరకూ అమలు కానందువలన వారు ఆందోళన చెందుతున్నారు. సుమారు రూ.4,000కోట్లు వారికి చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వం తక్షణమే 10 నెలల పిఆర్‌సీ బకాయిలు చెల్లించడంతోపాటు 11వ వేతన సవరణ సంఘాన్ని కూడా నియమించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి:** అధ్యక్షా, వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యాక్ట్ 1984 ప్రకారం ఖాళీగా ఉన్న వెటర్నరీ డాక్టర్స్‌ను నియమించాలి, అంతేకాకుండా ఇటీవలి కాలంలో మనకు వ్యవసాయంతోపాటు పాడి పశుసంపదల వలన మన వ్యవసాయ అనుబంధ పరిశ్రమ అత్యధికమైన లాభసాటిగా ముందుకు వెళుతోంది. ఈ పాడి పశుసంపద మీద ఆధారపడి వెనుకబడిన ప్రాంతాలు, వ్యవసాయ ప్రాంతాలు, నీటి ఆధారిత ప్రాంతాలు ఆదిశగా ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితిని బట్టి రూరల్ లైవ్ స్టాక్ యూనిట్స్ అన్నీ అప్‌గ్రేడ్ చేసి వెటర్నరీ హాస్పిటల్స్‌గా మార్చాల్సిన అవసరముంది. రాష్ట్రంలో దాదాపు 11,127 వెటర్నరీ డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గన్నవరం, తిరుపతి యూనివర్శిటీలలో వెటర్నరీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులు దాదాపు 25 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. వారి కొరత కూడా ఉంది. కాబట్టి ఆ దిశగా అవసరాలను తీర్చాల్సిన అవసరముంది. అదనంగా వెటర్నరీ డాక్టర్ల పోస్టులను మంజూరు చేయాలని స్పెషల్ మెన్షన్ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను

## 4. సభా కార్యక్రమం – అర్జీ సమర్పణ

**శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్:** అధ్యక్షా, చిత్తూరు జిల్లా రేణిగుంట మండలం, తూకివాకం గ్రామంలో 22 ఎకరాలు లే అవుటు వేస్తే 100మంది వరకూ అందులో తీసుకోవడం జరిగింది. అందులో 5.5ఎకరాలు ఎక్కువైందని వారు ఇబ్బంది పడుతున్నారు. దయచేసి ఈ పిటిషన్‌ను పిటిషన్స్ కమిటీకి రిఫర్ చేసి వారికి న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాను.

(అర్జీని సభకు సమర్పించారు)

**MR.CHAIRMAN:** Now, the House is adjourned for 15 minutes.

(Then the House adjourned at 11.27 a.m.)

**ఉ.** 11.50

(తేనీటి విరామానంతరం సభ ఉదయం గం.11.56 ని.లకు పునః ప్రారంభమైంది.)

(గౌరవ డిప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## 5. గృహ నిర్మాణంపై లఘు చర్చ

**మిస్టర్ డెప్యూటీ చైర్మన్:** గృహ నిర్మాణంపై లఘు చర్చ. శ్రీ బచ్చుల అర్జునుడు.

**శ్రీ బచ్చుల అర్జునుడు (శాసనసభా నియోజకవర్గం):** అధ్యక్షా, గృహనిర్మాణం పేదల జీవితాలకు ఒక కల లాంటిది. ఆ కలను నిజం చేసినటువంటి ప్రభుత్వం భారతదేశంలో ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం ప్రభుత్వమే. ఆ రోజున తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో ఆనాడు పేదల పట్ల ప్రేమాభిమానాలు కలిగినటువంటి స్వర్గీయ నందమూరి తారకరామారావుగారు పేదవారికి పక్కా గృహనిర్మాణాన్ని ప్రవేశపెట్టారు. అది కేవలం ఆంధ్ర రాష్ట్రానికే కాకుండా, యావత్ భారతదేశానికే ఒక సూచికగా పేదవారికి పక్కా గృహాలు నిర్మిస్తేనే వారి జీవితాలలో వెలుగు నిండుతుందనే ఒక కాన్సెప్ట్‌ని తీసుకువచ్చినటువంటి మహనీయుడు శ్రీ నందమూరి తారక రామారావు గారు.

అధ్యక్షా, ఆరోజున రూ.6,000లతో మొదలు పెట్టినటువంటి పక్కా గృహ నిర్మాణ పథకం ఆరోజుల్లోనే ఒక లక్ష గృహాల నిర్మాణాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేసినటువంటి మహనీయుడు శ్రీ నందమూరి తారక రామారావు గారు. ఈ రోజున కేంద్రంలోను, రాష్ట్రంలోను ప్రభుత్వాలు ఎక్కడ ఎన్ని మారినా కూడా ఈ పక్కా గృహ నిర్మాణ పథకానికి ఆ ప్రాధాన్యతను ఇస్తున్నాయంటే ఆరోజున శ్రీ నందమూరి తారక రామారావు గారు పేదవారికి అత్యవసరమైనటువంటి పక్కా గృహనిర్మాణాన్ని చేపట్టడమే ఆదర్శంగా మారింది. ఆ కార్యక్రమంలో భాగంగానే ఈరోజున మన ప్రభుత్వం 2022 నాటికి ప్రతి పేదవాడికి ఈ పక్కా గృహాన్ని నిర్మించి ఇవ్వాలనేటటువంటి సంకల్పంతో ఈరోజున ప్రభుత్వం ప్రణాళికా పరంగా ముందుకు వెళుతోంది. ఈ రోజున ఫిబ్రవరి 2018 నాటికి మన రాష్ట్రంలో దాదాపుగా 2,70,000 ఇళ్ళు పేదవారి గృహనిర్మాణం కొరకు పూర్తయినాయి.

అధ్యక్షా, అదేవిధంగా ఈనాడు ప్రధానమంత్రి ఆవాస్ యోజన అనుసంధానంతో ఎన్.టి.ఆర్. అర్బన్ హౌసింగ్ క్రింద 1,25,000 ఇళ్ళు నిర్మాణంలో ఉన్నాయి. మరొక 4,50,000 ఇళ్ళు ఎన్‌టిఆర్ రూరల్ హౌసింగ్ క్రింద వివిధ దశలలో నిర్మాణ కార్యక్రమంలో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో అసంపూర్తిగా ఉన్నటువంటి ఇళ్ళ నిర్మాణానికి అంటే లింటల్ లెవెల్, అలా రకరకాలుగా మధ్యలో మిగిలిపోయినటువంటి ఇళ్ళకు అదనంగా రూ.25,000లను ఈ ప్రభుత్వం దయా హృదయంతో అదనంగా కేటాయించింది. అందుకు ఈ ప్రభుత్వాన్ని అందరూ కూడా అభినందించాలి. అలా మధ్యలో మిగిలిపోయినటువంటి ఇళ్ళను ఈనాడు రాష్ట్రంలో ఆర్థిక సహాయంతో సుమారు 32,000 ఇళ్ళను పూర్తి చేసుకున్నారు. ఇది నిజంగా అభినందనీయం.

అధ్యక్షా, అలాగే ఈరోజున పట్టణ ప్రాంతాలలో 2022 నాటికి ప్రతి పేదవాడికి ఇళ్ళ నిర్మాణం చేయాలని, అందుకోసం 9 లక్షల ఇళ్ళను నిర్మాణం చేపట్టాలని, అది ఏ+2, ఏ+3న అనేటటువంటిది మరియు అది జి+2, జి+3న అనేటటువంటిది ప్రణాళిక ప్రకారం అక్కడ ఉన్నటువంటి భూమి ప్రకారం మరియు అక్కడ ఉన్నటువంటి ఒత్తిడి ప్రకారం దాదాపుగా 9 లక్షల ఇళ్ళను చేపట్టాలని ఇవాళ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

మ.12.00

అధ్యక్షా, దానికి కావలసిన డబ్బులు కూడా బడ్జెట్‌లో కేటాయించారు. ఇవాళ అదే కాకుండా ఇళ్ల స్థలాలను ఏమీ లేనటువంటి అర్హులైన పేద వారి కోసం స్థలాలను కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.575కోట్లు బడ్జెట్‌లో కేటాయించింది. పేద వారిని ఆదుకోవాలనే సత్‌సంకల్పంతో గృహ నిర్మాణానికి గత బడ్జెట్‌లో రూ.1452కోట్లు కేటాయిస్తే దానిని మూడు రెట్లు పెంచి రూ.4,752కోట్లు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగింది. ఇది పేదవాడికి ఒక వరం. పేదవారి ఆలోచనలకి అనుగుణంగా ఈ బడ్జెట్‌ని రూపొందించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని పేదవారికి 1983 నుంచి అంటే పక్కా గృహ నిర్మాణ పథకం ప్రారంభించిన నాటి నుంచి ఇవాల్టి వరకు 67,86,000 గృహాలను నిర్మించడం జరిగింది. ఒకసారి మనం చూసినట్లయితే, 2004 నుంచి 2014 మధ్య చేపట్టిన గృహనిర్మాణాల మీద చాలా పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. అప్పుడు అసలు ఎవరికి ఇళ్లు కడుతున్నారో, ఎవరు ఏమి చేశారో లెక్కలు లేని పరిస్థితి వచ్చింది. సుమారుగా 15 లక్షల ఇళ్లు కట్టకుండానే కట్టినట్లుగా కాగితాలలో చూపించి సుమారుగా రూ.4150కోట్లు దుర్వినియోగం చేయడం జరిగింది. దాని మీద విజిలెన్స్ ఎంక్వైరీ ఇప్పటికీ కొనసాగుతోంది. కాంగ్రెస్ హయాంలో పేద వారికి కట్టే ఇళ్ల నిర్మాణం విషయంలో వాళ్లు అవినీతికి పాల్పడ్డటువంటి సంఘటనలను మనం ఒకసారి గుర్తు చేసుకోవాలి. ఇవాళ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పాదయాత్ర చేసిన సందర్భంలో పేదవాడి దుస్థితిని చూసి ప్రతి ఇంటికి కూడా రూ.1,50,000లు ఇచ్చి పక్కా గృహ నిర్మాణాన్ని చేపడతానని ఆయన తెలుగుదేశం మానిఫెస్టోలో పెట్టడమే కాకుండా దానిని అమలు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు. ఇది నిజంగా అభినందించ దగిన విషయమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇవాళ కొంత మంది అన్నదమ్ములు ఒక కుటుంబంలో ఉండి వారికి సుమారుగా 700, 800 గజాల స్థలం ఉండి వాళ్లు అన్నదమ్ములుగా విడిపోయి ఇళ్లు కట్టుకోవాలంటే ప్రభుత్వం ఫీజి-బులిటీ ఇచ్చింది. 750 చదరపు అడుగుల వరకు ఒక్కొక్క లబ్దిదారుడు ఇంటిని కట్టుకోవడానికి వెసులుబాటును రాష్ట్రప్రభుత్వం ఇచ్చింది. దాని వలన లక్షలాది మంది లబ్ధిదారులు మనం ఇచ్చేటువంటి సొమ్మే కాకుండా కొంత వాళ్లు అప్పుగా తెచ్చుకొని మరింత బాధ్యతగా గృహ నిర్మాణం చేసుకుంటున్నారు. అది చాలా అభినందిచదగిన విషయం.

అలాగే 11,000 గ్రామ పంచాయతీల్లో గాంధీ జయంతి రోజున మనం చారిత్రాత్మకంగా సుమారుగా లక్ష ఇళ్లలో ఎన్‌టిఆర్ గృహ మహోత్సవాలు పేరిట ఒక్కసారిగా మనం గృహ ప్రవేశాలు చేశాము. అది రాష్ట్ర చరిత్రలోనే కాకుండా భారతదేశ స్థాయిలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో కూడా పేదవాడి కోసం లక్ష ఇళ్ల నిర్మాణం చేసి ఏక కాలంలో ఒకే రోజున గృహ ప్రవేశం చేయించడం అనేది చారిత్రాత్మకమైన విషయం. అది ప్రజల నుంచి చాలా మన్ననలను పొందింది. అది ఒక పండుగ మహోత్సవంగా జరుపుకోవడం విశేషం. ఇవాళ ప్రజా సాధికార సర్వే లెక్కల ప్రకారం రాష్ట్రంలోఇంకా 31,53,000 మంది గృహ నిర్మాణానికి అర్హత కలిగిన వారు ఉన్నారు. దానిలో నుంచి దాదాపు 21,99,000 మంది అర్హుల జాబితాను కేంద్ర ప్రభుత్వానికి మనం ప్రతిపాదించడం జరిగింది. గతంలో జరిగిన ఇబ్బందుల మీద ముఖ్యమంత్రి గారు స్వయంగా దృష్టి పెట్టి, మంత్రి గారికి ఆదేశాలు ఇచ్చి, ఈ

రోజు ఎక్కడా కూడా ఒక్క రూపాయి కూడా అవినీతి జరగకుండా పేదవాడి అకౌంట్స్‌లోకే డబ్బులు నేరుగా పడేట్లుగా చర్యలు తీసుకున్న ప్రభుత్వం ఈ తెలుగుదేశం ప్రభుత్వం. ఇవాళ జియో టాగింగ్‌ను ఏర్పాటు చేసి ఇళ్లు మంజూరు అయిన దగ్గర నుంచి, ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించిన దగ్గర నుంచి నాలుగు దశల్లో వారి అకౌంట్‌లోకి నేరుగా డబ్బులు వేస్తున్నారు. అలాగే ఆధార్‌ను కూడా అనుసంధానం చేసి, రేషన్ కార్డును కూడా దానికి జత చేసి పకడ్బందీ అయిన వ్యూహంతో గృహాలను మంజూరు చేయడమే కాకుండా ఆధార్ నెంబర్ ద్వారా మరింత క్లారిటీగా వారికి మంజూరు చేసి ఆన్ లైన్‌లో బిల్లులు చెల్లించే విధానం తీసుకురావడం ఈ ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తుంది. అంతే కాకుండా దీనిలో కూడా ఏమైనా ఇబ్బందులు ఉంటే కాల్ సెంటర్ నెంబర్ 1100ను ఇచ్చి లబ్ధిదారుల నుంచి ఏ ఫిర్యాదు వచ్చినా కూడా దానిని పరిష్కరించేందుకు త్వరిత గతిన చర్యలు ప్రభుత్వం తగిన చర్యలు చేపడతుంది. ఏదేమైనప్పకి కూడా భారతదేశంలో ఎన్నో రాష్ట్రాలు ఉండొచ్చు కానీ తెలుగు రాష్ట్రంగా నూతనంగా విభజించబడిన ఈ రాష్ట్రంలో పేదవాడి పట్ల, పేదరికాన్ని తగ్గించడం పట్ల అలాగే వారికి కావలసిన మౌలిక వసతులు కల్పించడం పట్ల ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలియచేస్తూ, ఆ విధంగా పనిచేస్తున్నటువంటి ఈ ప్రభుత్వానికి హృదయ పూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

**శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి:** అధ్యక్షా, ఈ రోజు గృహ నిర్మాణంపై మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు ప్రతి పేదవాడికి కూడు, నీడ అనేది ఖచ్చితంగా ఉండాలి. అప్పుడే సమాజంలో ఉన్నటువంటి అందరితోపాటు పేదలు, మధ్యతరగతి వారందరూ కూడా గృహం ఒక్కటి కట్టుకుంటే అందరూ సరిసమానంగా ఉంటారనే మంచి ఉద్దేశంతో గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేట్టడం జరిగింది. అయితే ఈ గృహ నిర్మాణ కార్యక్రమంలో గత ప్రభుత్వంలో జరిగినటువంటి అవకతవకలను కవర్ చేయడానికి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత రెండు సంవత్సరాల్లో నిర్మించే గృహాల మొత్తానికి జియో టాగింగ్ పెట్టి ఎక్కడెక్కడ గృహ నిర్మాణంలో అవకతకలు జరిగాయో చూసి ఆ తరువాత గృహలను మంజూరు చేయడం జరిగింది. గత ప్రభుత్వంలో దెయ్యాలు ఎలాగైతే పింఛన్లు తీసుకున్నాయో, అలాగే దెయ్యాలు కూడా ఇళ్లు తీసుకున్నాయి. ఎందుకంటే ఒక గ్రామంలో 400 రేషన్ కార్డులు ఉంటే ఆరేడు వందల ఇళ్లు మంజూరు చేయడాన్ని నేను చుశాను. ముఖ్యంగా కొండ పైన ఏవైతే గిరిజన ప్రాంతాలు ఉన్నాయో, అక్కడ అందరికీ ఇళ్లు ఇచ్చినట్లుగానే కాగితాలలో ఉంటుంది, కానీ ఎవ్వరికీ ఇళ్లుండవు. ఎందుకు, ఏమిటని జియో ట్యాగింగ్‌లో చూసినట్లయితే వారి రేషన్, ఆధార్ కార్డులను ఉపయోగించి వారి ఇళ్లను కూడా వేరే వారు భోంచేయడం జరిగింది. వాటిని పరిశీలన చేసి, ఎవరైతే అవకతవకలకు పాల్పడ్డారో వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. ఇకపై ఇలాంటివి జరగనీయకూడదని తమ ద్వారా మంత్రిగారికి తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో రూ.25,000ల నుంచి 40,000 వరకు ఆర్థిక సహాయం చేసేవారు. కానీ, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, రూ.40,000లకు గృహం కట్టుకోలేరనే ఉద్దేశంతో రూ.1,50,000లు పూర్తి సబ్సిడీ

ఇవ్వడం, అలాగే పట్టణ గృహ నిర్మాణానికి రూ.3,50,000లు ఇచ్చి దానిలో రూ.2,00,000లు సబ్సిడీ ఇచ్చి పూర్తి స్థాయిలో వారు గృహాన్ని నిర్మించుకోవడానికి పూర్తిగా సహాయం అందించే మన ముఖ్యమంత్రిగారికి, గృహ నిర్మాణ శాఖా మంత్రిగారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే ఈ రెండు సంవత్సరాల్లో ప్రతి ఇంటికి జియో ట్యాగింగ్ చేసి, జియో ట్యాగింగ్ జరుగుతున్నప్పుడే దాదాపు 9 వేల గృహాలను మంజూరు చేయడం జరిగింది. జియో ట్యాగింగ్ జరిగిన తరువాత మన రాష్ట్రంలో అత్యధికంగా 13,28,965 ఇళ్లు మంజూరు చేసిన ప్రభుత్వంగా పేదల గుండెల్లో ముఖ్యమంత్రిగారి పేరు చిరస్థాయిగా నిలిచిపోవడం జరిగింది. ఎందుకంటే NREGS ను కూడా అనుసంధానం చేసి NREGS తరపున రూ.50,000లు ఇస్తూ జియో ట్యాగింగ్ అనుసంధానం చేసిన తరువాత పేదలు చక్కగా గృహాలు నిర్మించుకోవడానికి మంచి అవకాశం కల్పించడం జరిగింది. నేను ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో ఉన్నటువంటి ఇబ్బందులను గురించి మాట్లాడదలచుకున్నాను. గిరిజన ప్రాంతాల్లో ఇంతకు పూర్వం హౌసింగ్‌కు ఇబ్బంది ఉన్నప్పుడు మన మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారకరామారావుగారు గిరిజన ప్రాంతాల్లో మెటీరియల్ పైకి వెళ్లడం కష్టమని రేకుల ఇళ్లు, చిన్న చిన్న పెంకుల ఇళ్లను మంజూరు చేయడం జరిగింది.

మ.12.10

తరువాత, రేకుల ఇళ్లు మంజూరైన తరువాత రేకులను పైకి మోసుకువెళ్లి అక్కడున్న మట్టితో గోడలను కట్టుకునేవారు. ప్రస్తుతం చాలావరకు రోడ్లు పడ్డాయి. కొన్ని గిరిజన గ్రామాలలో ఇంకా రోడ్లు పడని గ్రామాలున్నాయి. అరకు, పాడేరు, పార్వతీపురం, కురుపాం, సాలూరు ప్రాంతాలలో కొన్ని గిరిశిఖర గ్రామాలలో ఇళ్లు కట్టుకోవాలంటే మెటీరియల్ కొండపైకి వెళ్లదు. అక్కడకు మెటీరియల్ చేర్చేందుకు రవాణా సదుపాయం కూడా ఉండదు. గిరిజనులకు ఏ విధంగా ఇళ్లు కడితే బాగుంటుందో ఒక్కసారి ప్రభుత్వం ఆలోచిస్తే బాగుంటుంది. రూ.1.50 లక్షలు ఇవ్వడం కరక్టే. ఇంకా సబ్సిడీ కావాలంటే ముఖ్యమంత్రిగారు ఇస్తామనడం కూడా కరక్టే. కానీ, మెటీరియల్ కొండమీద ఒక ఎలా వెళుతుందనేది మాత్రం పెద్ద సమస్యగా తయారవుతోంది. ఐరన్, సిమెంట్ తీసుకువెళ్లాలి. మామూలుగా రూ.200 లకు పనిచేసే కూలీలను కొండమీద పనిచేయాలని అడిగితే రూ.500 ఇస్తామన్నా కూడా సిద్ధంగా లేరు. ఈ అంశంమీద దయచేసి ఒక కమిటీ వేసి గిరిశిఖర గ్రామాలలో ఏ విధంగా ఇళ్లు నిర్మించుకోవాలనేదానిపై సునిశితంగా పరిశీలించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, గిరిశిఖర ప్రాంతాలలో ఇళ్లు నిర్మించుకునేవారికి వెంటవెంటనే బిల్లులు కూడా ఇవ్వడం లేదు. ముఖ్యంగా అక్కడున్నవారెవరూ చదువుకోవడం లేదు. ఆధార్ కార్డులో ఒక్క నంబరు తప్పు పడినా కూడా ఇబ్బందవుతోంది. మైదాన ప్రాంతంలో ఇల్లు కట్టుకునేవారికి రూ.1.50 లక్షలు ఇవ్వడం పేదవారికి పండగే. దానిని నేను నూరు శాతం ఒప్పుకుంటాను. కానీ, గిరిశిఖర గ్రామాలలో చిన్న పొరపాటు జరిగినా, చాలాసార్లు పైకి ఎక్కడం, దిగడం జరుగుతుంది కాబట్టి, దానిపై దృష్టిపెట్టాలని నేను ప్రత్యేకంగా కోరుకుంటున్నాను.

విద్యార్థులు చాలామంది కిందకు వచ్చి ఆశ్రమ పాఠశాలల్లో చక్కగా చదువుకుంటున్నారు. హుద్‌హుద్ తుఫానులో ఎక్కువగా నష్టపోయింది గిరిశిఖర ప్రాంతాలవారే. ఎందుకంటే హుద్‌హుద్ సమయంలో విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం మూడు జిల్లాలకు కలిపి 10,000 ఇళ్లు మంజూరు చేశారు. తుఫాను సమయంలో ఇళ్లు పడిపోయాయి, కట్టుకుందామంటే అక్కడకు మెటీరియల్ వెళ్లదు. ఈ విధంగా కొన్ని సమస్యలు ఉన్నాయి. ప్రభుత్వం మంచి పథకం ఏర్పాటు చేసింది, అయితే అది వారికి అందడానికి కొన్ని ఇబ్బందులున్నాయి. ఏ విధంగా చేస్తే ప్రజలకు మంచి ఫలాలు అందుతాయో వాటిని పరిశీలించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

గిరిజనులే కాకుండా మైదాన ప్రాంతాలలో ఉన్నవారి విషయంలో కూడా ముఖ్యంగా బిల్స్ విషయంలో ఉన్న ఇబ్బందులను తొలగించినట్లయితే వారు త్వరత్వరగా ఇళ్లు కట్టుకుంటారు. ఎక్కడైతే స్త్రీలు గౌరవింపబడతారో, అక్కడ దేవతలు నడయాడతారు అనే నానుడిని నిజం చేస్తూ ప్రతి మహిళకు ఇల్లు కేటాయించి, ఆ మహిళ మా అన్న ఇల్లు ఇచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారిని తలచుకునే విధంగా చేయడం జరిగింది. ఈ గృహ నిర్మాణ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతి మహిళకు ఇల్లు ఇవ్వాలనే సదాశయంతో ఈ గృహనిర్మాణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రిగారికి, అలాగే గృహ నిర్మాణ శాఖ మంత్రిగారికి నా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అధ్యక్షా.

**శ్రీ బీద రవిచంద్ర (నామినేటెడ్):** నమస్కారం అధ్యక్షా, గృహనిర్మాణ కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో అనేక ప్రభుత్వాలు అమలు చేసినప్పటికీ, తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన నాడే పార్టీ సింబల్‌లోనే కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో మొదలుపెట్టడం జరిగింది. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఆనాడు అన్నగారు స్వర్గీయ నందమూరి తారక రామారావుగారు పేదలకోసం పనిచేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పేదలకి ఇల్లు నిర్మించాలని, ప్రతి ఒక్కరు ఒక రక్షిత గృహంలో ఉండాలనే ఆలోచనతో పనిచేయడం జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో 2004 నుండి 2014వ సంవత్సరం దాకా అడిగిన వారందరికీ ఇళ్లు ఇచ్చామని చెప్పారు. ఈ రాష్ట్రంలో ఇల్లు లేదనే పేదలే లేరనే ప్రచారం కూడా ఉధృతంగానే జరిగింది. కానీ, ప్రభుత్వం ఇచ్చిన గణాంకాలను చూస్తే 31 లక్షలకు పైగా ఇళ్లు నిర్మించవలసి ఉంది. ఇది ఒకవైపు. మరోవైపున ఉమ్మడి రాష్ట్రంలో రూ.4,150 కోట్లతో 14,45,000 ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ద్వారా ఆ నాటి గృహనిర్మాణ రంగంలో పెద్ద ఎత్తున జరిగిన అవకతవకలు మనందరికీ తెలిసినదే. 14 లక్షల ఇళ్లను నిర్మించకుండానే రూ.4,150 కోట్లు భోంచేసినటువంటి వారే ఈనాడు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ఈ నాలుగువేల కోట్లు ఎవరి బొజ్జలో అయితే ఉన్నాయో, బొత్సా సత్యనారాయణ గారు మాజీ మంత్రిగారు అనునిత్యం ఈ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ప్రభుత్వం త్వరగా విచారణ పూర్తిచేయించి వెంటనే చర్యలు తీసుకోవాలి. ఇంతపెద్దఎత్తున గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో గృహనిర్మాణం ఈనాడు జరుగుతుంటే సిగ్గులేకుండా ఈ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. దీనిపై త్వరగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

గృహనిర్మాణ రంగంలో 2013-14 సంవత్సరంలో రూ.70,000లో నిర్మించిన ఇళ్ల సంగతేమో గానీ, 2011-12లో రూ.55,000లతో చేపట్టిన ఇళ్లు కూడా ఈ రాష్ట్రంలో పూర్తికాలేదు. ఈనాడు పాత గృహాలకు రూ.25వేలు అదనంగా చెల్లించి నిర్మాణం చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఈనాడు ప్రభుత్వం ఇస్తున్న రూ.1,50,000 లలో రూ.95,000 లను ప్రభుత్వం పూర్తి సబ్సిడీ రూపంలో ఇస్తున్నది, మిగిలిన మొత్తం ఎంఎస్ఆర్ఇజిఎస్ ద్వారా గృహనిర్మాణం చేపడుతున్నారు. అందులో కూడా కొన్ని సమస్యలున్నాయి. వాటిని సభదృష్టికి తీసుకువస్తాను. పేమెంట్స్ విషయంలో కొన్ని సమస్యలున్నాయి. ఎంఎస్ఆర్ఇజిఎస్ ద్వారా కేంద్రం ఇస్తున్న మొత్తంలో టెక్నికల్ ఇష్యూస్ ఉన్నాయి. అవి కేంద్రం నుండి ఎప్పుడు వచ్చినా రాష్ట్రప్రభుత్వమే ముందుగా చెల్లించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. గతంలో రూ.80,000 కేటాయించిన పట్టణ గృహ నిర్మాణానికి ఈనాడు ఈప్రభుత్వం రూ.3,50,000 లు కేటాయించింది. అందులో రూ.25,000 లబ్ధిదారుడు చెల్లిస్తే కేంద్రరాష్ట్రసబ్సిడీతో పట్టణంలో రూ.3,50,000లతో ఇల్లు నిర్మించడం జరుగుతోంది. ఈనాడు రాష్ట్రంలోని ప్రతి పట్టణంలో గృహం లేని ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలనే లక్ష్యం ఈ ప్రభుత్వానిది. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో పదిలక్షల ఇళ్లు 2019 జనవరి లోపల నిర్మాణం చేయాలని ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు కృతనిశ్చయంతో పనిచేస్తుంటే అనునిత్యం ఈ రాష్ట్రప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని విమర్శిస్తున్నారు. ఇంతకుముందు సభ్యురాలు చెప్పినట్లు దెయ్యాలపేరుతో కూడా ఇళ్ల నిర్మాణం చేసినట్లు లెక్కలు చూపిస్తున్నారు. అంతకుముందు గ్రామాలలో వారు కట్టామని చెప్పిన 14,00,000 ఇళ్లకు సంబంధించి ఆయా గ్రామాలకు వెళ్లి కనీసం పేర్లు చదివితే కూడా అందుకు సంబంధించిన వారు ఎవరూ ఉండడం లేదు అధ్యక్షా. 2008-09 గానీ, 2009 నుండి 2012 దాకా గానీ ఒక్కొక్క గ్రామంలో 70 ఇళ్లు, 100 ఇళ్లు, 150 ఇళ్లు ఉంటే ఆ పేర్లు చెబితే మా గ్రామాలలో ఎవరూ ఆ పేరుతో లేరని చెబుతున్న పరిస్థితులు మనం చూస్తున్నాము. ఈనాడు జియో ట్యాగింగ్ చేసి లబ్ధిదారునికి ఆన్‌లైన్ ద్వారా పక్కాగా పేమెంట్ జరుగుతుంటే, ఎటువంటి నిర్మాణం జరగడం లేదని ఒకవైపు విమర్శిస్తున్నారు. ఈ ప్రభుత్వం పేదలను పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. ఈ సందర్భంగా నేను మంత్రిగారిని ఆ విచారణ త్వరగా పూర్తి చేయించాలని, సంబంధిత వ్యక్తులపై చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ఈ రాష్ట్ర పేద ప్రజానీకానికి వారు చేసిన నష్టం మామూలు విషయం కాదు. 14 లక్షలమందికి ఇళ్లు నిర్మించకుండానే ఇంత దోపిడీకి కారకులైన వారిని శిక్షించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

మ.12.20

**శ్రీ జి.దీపక్ రెడ్డి:** అధ్యక్షా, గృహనిర్మాణ రంగం గురించి మాట్లాడడానికి ముందు నేను ఒకటి చెప్పాలి. నాకు గుర్తుంది. చిన్నతనంలో వేసవి సెలవుల్లో మా గ్రామాలకు వెళ్ళినప్పుడు గుడిసెల్లో ఉండే ప్రజల్ని చూసేవాళ్ళం. ఆ తరువాత మొదటిసారిగా గుడిసెలన్నింటినీ పక్కా ఇంటిగా మార్చిన ఘనత ఎన్.టిరామారావుగారిది, తెలుగుదేశం ప్రభుత్వానిదే.

అధ్యక్షా, 2016-17 సంవత్సరంలో 3,00,000 గృహాలు, 2017-18 సంవత్సరంలో 3,77,000 గృహాలు, అంటే సుమారు 6,79,000 గృహాలు మంజూరుకాగా, అందులో 3,22,986 గృహాలు మాత్రమే పూర్తయ్యాయి. అంటే 47% లక్ష్యాన్ని మాత్రం ప్రభుత్వం చేరుకోగలిగింది. అదేవిధంగా, 2014 నుంచి ఇప్పటివరకూ చూస్తే, 13,28,000 గృహాలు మంజూరుకాగా, అందులో కేవలం 4,20,000 గృహాలు, అంటే 31% మాత్రమే పూర్తయ్యింది. ఈ ఫిగర్స్ చూస్తే కొంచెం బాధాకరమే. గ్రామాల్లో ప్రజలు తమకు గృహాలు ఎందుకు రాలేదని అడుగుతుంటారు. అయితే, ఈ సమస్య ఎందుకు ఇలా అయ్యిందని గమనిస్తే ఇందాక సభ్యులు చెప్పినట్లు గత ప్రభుత్వం చాలా ఎక్కువ దోపిడీ చేశారు. రకరకాల తప్పుడు పేర్లతో అమౌంట్స్ విత్‌డ్రా చేశారు. ప్రస్తుతం ఎవరైనా లబ్ధిదారుని పేరుమీద గృహం ఇవ్వాలనుకుంటే గతంలోనే అతని పేరుమీద గృహం మంజూరైనట్లు రావడం, సదరు లబ్ధిదారుడేమో తాను గతంలో గృహాన్ని పొందలేదని, తనకెందుకు గృహం కట్టించడంలేదని ప్రశ్నిస్తున్నారు. గతంలోని ఈ సమస్యలన్నీ తీర్చనిదే ఈ పథకాన్ని సక్రమంగా కొనసాగించలేము. ఈ సమస్యలన్నింటినీ చెక్ చేసి సెటిల్ చేయడానికి దాదాపు రెండు సంవత్సరాల సమయం పట్టింది.

అధ్యక్షా, గత ప్రభుత్వాలు చాలా పెద్ద దోపిడీ చేశారు. లబ్ధిదారునికి తెలియకుండానే అమౌంట్స్‌ను డ్రాచేశారు. కానీ ఇప్పుడున్న ప్రభుత్వం ప్రజలకి మంచి చెయ్యాలనే ఉద్దేశంతో రెండు సంవత్సరాలలోనే దాదాపు పది లక్షల ఇళ్ళు కట్టించాలని ఒక టార్గెట్ పెట్టుకున్నారు. ఇది ఒక గొప్ప లక్ష్యం. దానికనుగుణంగా, అందుకు బడ్జెట్‌లో ఇప్పటికే రూ.3700 కోట్లు కేటాయించారు. అదేవిధంగా, ఎ.పి హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా రూ.6200 కోట్ల వరకూ రుణాల కొరకు అనుమతులిచ్చారు. జనవరి 2019 లోపల గృహాలను పూర్తిచెయ్యాలనే కృతనిశ్చయంతో ఈ ప్రభుత్వం ఉంది. గతంలో జరిగిన అవకతవకలు జరగకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఈ ప్రభుత్వం నిశ్చయంతో ఉంది. కాబట్టి లబ్ధిదారులకే నేరుగా డబ్బులివ్వాల్సిన అవసరముంది. మధ్యదళారీలను అడ్డుకోవాలనే ఉద్దేశంతో జియోట్యాగింగ్ విధానంతో ముందుకుపోతున్నారు. అదేవిధంగా కొంతమంది తాము ఉమ్మడి కుటుంబాలుగా కలిసి కట్టుకుంటామని, కొంతమంది సైజు ఎక్కువ తక్కువ కావాలని కోరితే వాటికికూడా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

అధ్యక్షా, లబ్ధిదారులకు ఈ ప్రభుత్వం సబ్సిడీ ధరలో సిమెంట్ అందచేస్తోంది. అలాగే, లబ్ధిదారుల అకౌంట్‌లోకే నేరుగా అమౌంట్ ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ఈవిధంగా చేయడంవల్ల అవకతవకలు జరగవు. గత పది సంవత్సరాలు పరిపాలించిన ప్రభుత్వాల దోపిడీ వల్ల వీటన్నింటినీ సరిచేయడానికి కొంత సమయం పట్టి ఆలస్యమైంది. ఒకసారి సరిచేసిన తరువాత కేవలం రెండు సంవత్సరాలలో పదిలక్షల ఇళ్ళు కడ్తున్నారంటే అర్హులకు ఈ ప్రభుత్వం ఎంత మద్దతిస్తోందనే విషయం మనకు స్పష్టమవుతోంది. మాట్లాడడానికి అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ సోము వీర్రాజు :** అధ్యక్షా, ఈ రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన గృహనిర్మాణం – స్వల్ప చర్చలో మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన గృహాలకంటే తక్కువగా కేంద్రం కేటాయిస్తోందన్నారు. అయితే, దీనికి ప్రధాన

కారణమేంటంటే, 2001 సంవత్సరంలో HCS>(HOUSE CONDITION SURVEY) వారి సర్వే మూలంగానే రాష్ట్రానికి రెండు లక్షల గృహాలు మంజూరు చేయాల్సి ఉండగా, మొదటిసారిగా 1,97,000 గృహాలను మంజూరు చేశారు. ఆ తదుపరి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సాధికారిక సర్వేలో గృహాల సంఖ్య బాగా పెరిగినట్లు గుర్తించి పదిలక్షల గృహాలు అవసరమని కేంద్రానికి నివేదించారు.

అధ్యక్షా, కేంద్రం మంజూరు చేసిన 1,97,000 గ ృహాలకు సంబంధించి ఉన్న రకరకాలైన నిబంధనలను తొలగించడానికి కొంత సమయం పట్టినందున ఆ గృహాలను ఆలస్యంగా మొదలుపెట్టడం జరిగింది. వాటిగురించి అందరమూ కలిసి పనిచేశాము. అదేవిధంగా, వెంకయ్యనాయుడుగారి వద్దకు ఎవరు వెళ్ళినా గృహనిర్మాణశాఖ మంత్రిగారిని పిలిపించి మాట్లాడేవారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన గృహాలను ఈ రాష్ట్రానికి మంజూరు చేయించడంలో మేము కూడా చొరవ తీసుకుంటామని మీద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అర్బన్ హౌసింగ్‌లో భారతదేశం మొత్తానికి పది లక్షల గృహాలు మంజూరైతే, ఆంధ్ర రాష్ట్రానికే సుమారు ఆరు లక్షల గృహాలను ఆనాటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు మంజూరు చేయడం జరిగింది. అందుకు రాష్ట్రప్రభుత్వం స్థలం కేటాయించాలి. ఎక్కడెక్కడ మనకు భూములు లభ్యమవుతాయో చూసి, అక్కడ ప్రీ ఫ్యాబ్రికేటెడ్ స్ట్రక్చర్ కంపెనీలను పిలవడం, చదరపు అడుగు రూ.2200 ధరతో ఆ గృహాలను కూడా ఆరుమాసాల కిందటే ప్రారంభించడానికి అవకాశమేర్పడింది. అదేవిధంగా రెండవ దశలో ప్రారంభించాలంటే పట్టణాలలో స్థల సేకరణ విషయంలో ఇబ్బందులున్నాయి కాబట్టి కొంత సమయం తీసుకుని అయినా ఆరులక్షల ఇళ్ళను కూడా రాష్ట్రప్రభుత్వం ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నంలో ఉంది. నా ఉద్దేశం ప్రకారం ఈ ప్రీ ఫ్యాబ్రికేటెడ్ స్ట్రక్చర్ యొక్క హౌసెస్‌ను మరలా ఒక టెండరు పిలిచి వాళ్ళకు ఇచ్చే ఎమినిటీస్‌కు కూడా టెండరు పిలుస్తారనే ఆలోచన బయట వినబడుతోంది. ఇప్పటికే చదరపు అడుగు రూ.2200 చొప్పున పెట్టి, మరలా ఎమినిటీస్‌కు కూడా విడిగా టెండరు వస్తుందా? లేకపోతే ఈ రూ.2200 తోటే ఎమినిటీస్ ఇచ్చే పరిస్థితి ఉందా? రాజకీయాలకు అతీతంగా సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అనేవిధంగా పేదవారి ముంగిటిలో మనం ఈ కార్యక్రమాలను తీసుకువెళ్ళాలనేది నరేంద్రమోడీగారి లక్ష్యం. తదనుగుణంగా, ఈ రాష్ట్ర అభివృద్ధిలో, గృహనిర్మాణంలో ఈ ప్రజానీకానికి తగినంత సహాయం చెయ్యడానికి మా భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మీద్వారా తెలియజేస్తున్నాను.

మ.12.30

**శ్రీ కత్తి నరసింహా రెడ్డి:** అధ్యక్షా, గృహ నిర్మాణం పైన చర్చకు అవకాశమిచ్చినందుకు ధన్యవాధాలు. ప్రధానంగా 2022 సంవత్సరం నాటికి రాష్ట్రంలో ఇళ్లు లేని నిరుపేదలందరికి కూడా ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి ప్రభుత్వం ఒక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు పోతున్నందుకు ధన్యవాదాలు. ప్రభుత్వానికి అభినందనలు తెలియచేస్తున్నాను. ప్రత్యేకించి మన దేశంలో ధనిక, పేదల తారతమ్యం చాలా ఎక్కువగా ఉన్నది. ప్రధానంగా మనం చూస్తున్నాము.

రూ.1,50,000లు ఇంటి కోసం అర్జీలు పెట్టుకోవడం, అలాగే జన్మభూమిలో గానీ, అధికారుల దగ్గరకి గానీ, ప్రజా ప్రతినిధుల దగ్గరకు గానీ, కొన్ని వందల సంఖ్యలో వస్తున్నారు. కానీ మన దేశంలో ముంబయ్‌లో ముఖేశ్ అంబానీ గారి ఇల్లు నిర్మాణానికి పెట్టినటువంటి ఖర్చు దాదాపు రూ.6,500కోట్లు. ఒక కుటుంబం ఇంటి నిర్మాణానికి రూ.6,500కోట్లు ఖర్చు పెట్టినారు. అలాగే మన దేశంలో ప్రతి పది మందిలో ఒకరు ఇల్లు కోసం ఎదురు చూస్తున్నారు. గ్రామ ప్రాంతాలలో అయితే రూ.1,50,000ల కోసమో, అర్బన్ ప్రాంతంలో 3లక్షల కోసమో ప్రభుత్వం దగ్గరికి వచ్చేటటువంటి పరిస్థితి ఉంది. కాబట్టి ఈ అంతరం తగ్గాలి. అందరికి ఇల్లు కల సాకారం చేయాల్సినటువంటి పరిస్థితి ఉన్నది. అందులో భాగంగానే మన రాష్ట్ర ప్రభుత్వం కూడా 2014, 15, 16 సంవత్సరాలనుంచి ఇప్పటి వరకు దాదాపు 13,28,965 గృహ నిర్మాణాలను మంజూరు చేస్తే, వాటిలో పూర్తి అయినవి దాదాపు 42,541. ఇంకా నిర్మాణం పూర్తి కావలసినవి మనకొచ్చిన సమాచారం మేరకు 9,08,424 ఇళ్లు పూర్తి కావాలి. ఇవి పూర్తి చేయడానికి 2022 సంవత్సరానికి ఒక టార్గెట్ పెట్టుకున్నారు. అలాగే సకాలంలో ఇవన్నీ కూడా పూర్తి చేసే దానికి చర్యలు తీసుకోవాలని చెప్పేసి మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే గ్రామీణ ప్రాంతంలో భూమి కొనుగోలు చేసి స్థలాలు లేని వారికి కూడా ఇళ్ల నిర్మాణానికి అవకాశం కల్పిస్తామన్నారు. అలాంటి వాళ్ల జాబితాను సిద్ధం చేసి, త్వరితగతిన చర్యలు కూడా తీసుకోవాలని నేను కోరుతున్నాను. గత ప్రభుత్వంలో నిర్మాణ పరంగా ఆగిపోయినటువంటివి గానీ, మరమ్మత్తుల కోసమని రూ.650కోట్లు మంజూరు చేసింది. చాలా వరకు ఎక్కడికెళ్లినా గానీ, తిరుపతిలో గానీ, నంద్యాలకు గానీ వెళ్తే గనుక అక్కడ కొన్ని వందల ఇళ్లు కట్టినారు. అవన్నీ కంప చెట్లతో ఉన్నాయి. అలాగే గుత్తి టౌన్ లోనే రోడ్డు పక్కనే కొన్ని వందల ఇళ్లు ఉన్నాయి. అన్నీ కంప చెట్లతో నిండిపోయి ఏ ఒక్కటి కూడా గృహ ప్రవేశానికి నోచుకోనటువంటివి ఉన్నాయి. ప్రధానమైన పట్టణాలలో కూడా ఇలాంటి పరిస్థితి ఉంది. వాటికి మొట్టమొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. అలాగే గతంలో మంజూరై గోడల వరకునో, శ్లాబ్ వరకునో ఇన్‌కంప్లీట్‌గా ఉన్నటువంటి వాటిని పూర్తి చేయడానికి ఈ రూ.500కోట్లు సరిపోవు. వాటికి ప్రాధాన్యతను ఇస్తూ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడంతోపాటు అక్కడ మౌలిక వసతులు కూడా కల్పించాలి. నేను చాలా వరకు కాలనీలు తిరిగి చూశాను. ఊరికి బయట ఎక్కడో చెరువుల దగ్గరనో, అలాగే చౌడు భూముల దగ్గరనో ఇలాంటి చోట కూడా నిర్మాణం చేశారు. ఎవరూ కూడా అక్కడికి పోయేదానికి అవకాశం లేకుండా ఉంది. పట్టణాలకు దగ్గరగా గానీ ఆవాస ప్రాంతాల దగ్గర ఉండేటట్లయితే వాళ్లు కూడా గృహ ప్రవేశం చేసి చేరే దానికి అవకాశం ఉంటుంది. ఇల్లు కట్టిన తరువాత త్రాగునీరు గానీ, రోడ్లు గానీ, విద్యుచ్ఛక్తి అలాగే జనాభాకు అనుగుణంగానే దగ్గరలో ఒక పాఠశాల అందుబాటులో ఉండేటట్లైతేనే అక్కడ గృహ నిర్మాణాలు ప్రారంభించేటటువంటి చర్యలు కూడా చేపట్టాల్సిన ఆవశ్యకత ఉంది. ఇటీవల ముఖ్యమంత్రి గారు అనంతపురములో ప్రారంభించిన గృహాలు చాలా అద్భుతంగా ఉన్నాయి. అలాంటి సౌకర్యాలే మొత్తం రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు కూడా చేయాలని నేను కోరుతున్నాను. అలాగే గతంలో రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.నెం.652, 653, 654, 655 ఒక మూడు నాలుగు జీ.ఓల ద్వారా రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు కూడా ల్యాండ్ బ్యాంకు ఒకటి ఏర్పాటు చేసుకుంటే,

అక్కడ కూడా గృహ నిర్మాణానికి ప్రోత్సాహమిస్తామని చెప్పారు. చాలా ప్రాంతాలలో ల్యాండ్ బ్యాంకులు ఏర్పాటు చేసుకున్నారు. దానిపైన దాదాపు 99 శాతం వరకు ఎవరూ కూడా చర్యలు తీసుకున్నది లేదు.

రాజీవ్ స్వగృహ ఇళ్లలో మిగిలిపోయిన వాటికి కూడా ఇంతకు ముందు సభలో మాట్లాడిన మేరకు ప్రభుత్వం కూడా కొన్ని చర్యలు తీసుకుంటుంది. మిగిలిన స్థలాలను, అలాగే రాజీవ్ గృహకల్పలో నిర్మాణం జరిగి నిరుపయోగంగా ఉండే వాటిని కూడా అందుబాటులోకి తీసుకొని రావాలని నేను కోరుతున్నాను. జర్నలిస్టులకు కూడా ప్రభుత్వం అలాగే హామీ ఇచ్చింది. ఇటీవలే మంత్రి గారు వాళ్లతో కూడా చర్చలు జరిపారు. ఆ హామీల ప్రకారం జర్నలిస్టులకు కూడా ఇంటి కలను నిజం చేయాలని చెప్పి మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే గ్రామీణ ప్రాంతాలలో ఇంటికి మనం పర్మిషన్ ఇచ్చేటపుడు సోలార్ సిస్టమ్‌కి గానీ, అలాగే గ్రీనరీకి గానీ, నీటి పొదుపుకు గానీ ఆ గృహ నిర్మాణంలోనే ఏర్పాటు చేసుకోవాలని కండిషన్స్ పెట్టి, మనం గనుక అవకాశమిస్తే పచ్చదనానికి పచ్చదనం, అలాగే వర్షపు నీటిని కూడా నిల్వచేసుకునే దానికి అవకాశంగా ఉండేటట్లుగా కూడా ఉంటాయి. అలాంటి చర్యలు కూడా తీసుకునేటట్లుగా నిబంధనలల్లో మార్పులు చేయాలని చెప్పేసి కూడా మీకు మనవి చేసుకుంటున్నాను. అన్నిటికంటే ముఖ్యంగా క్వాలిటీ కావాలి అధ్యక్షా. ఇప్పుడు కొత్త టెక్నాలజీ వచ్చింది. ఆ కొత్త టెక్నాలజీని కూడా గృహ నిర్మాణానికి అందిపుచ్చుకుని, ఎక్కువ కాలం నాణ్యంగా ఉండేటట్లుగా నిర్మించాలని కూడా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం:** అధ్యక్షా, ఒక నాగరిక సమాజానికి మంచి ఇంటిలో నివసించడమనేది ఒక లక్షణం. ఇల్లు అందరికీ ఉండడమూ లేదా అందివ్వడమూ అనేది వాళ్ల కలను సాకారం చేయడం, వాళ్లకేదో ప్రివిలేజ్ కల్పించడమో అనే దృక్పథంతో కాదు చూడాల్సింది. ఆరోగ్యవంతంగా ఒక కుటుంబం జీవించాలంటే ఒక మంచి వాతావరణంలో, సురక్షితమైన, శుభ్రమైన వాతావరణంలో జీవించడమనేటటువంటిది కనీస అవసరం. అందువల్ల ఆరోగ్య హక్కులో భాగంగానే ఇంటిని కూడా చూడాలే తప్ప, ఇళ్లు కట్టివ్వడమనేది ప్రభుత్వాల దయా దాక్షిణ్యాలుగా చూపించడమనేటటువంటిది కాదు. ఇది పౌరుల హక్కు అందువల్ల ఆ హక్కును కల్పించి తీరాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాలకు ఉంది.

రెండవది, పట్టణాలలో ఈ రోజు మనం చూస్తే పట్టణీకరణ చాలా పెద్ద ఎత్తున జరుగుతున్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి. కానీ పట్టణీకరణ ఏ రూపంలో జరుగుతోంది? ప్రతి పట్టణం పెద్ద పెద్ద మురికి వాడలకు నిలయంగా ఉంటుంది. గ్రామాలలో అయితే గాలి, నీరు కాస్త శుభ్రంగా ఉంటుంది–అది కూడా లేనట్టుగా పట్టణాలలో ఉండే వాళ్లకి, వాళ్ల చుట్టు పక్కలున్న వాళ్లందరికి కూడా తీవ్రమైన అనారోగ్యాన్ని, అనిశ్చితిని కలిగించేటటువంటి పద్ధతిలో ఈ పట్టణాలు పెరుగుతున్నాయి. అందువల్ల పట్టణాలలో ఈ రకమైన పరిస్థితి రాకుండా ఎప్పటికప్పుడు గృహ నిర్మాణాన్ని చేయటమనేటటువంటిది ఆ పట్టణ నిర్మాణంలోనే వ్యూహంగా ఉండాలి. ఎక్కడికెళ్లినా చాలా బాధాకరమైన పరిస్థితి. నిజంగా మనుష్యులు ఇలాంటి చోట కూడా నివసిస్తున్నారా? వీళ్లకి ఎన్ని వైద్యశాలలు పెడితే ఏం ఫలితం? మరొకటి

చేస్తే ఏం ఫలితం ? ఇలాంటి చోట నివసించేటటువంటి వాళ్లు ఏమీ ఇంతకంటే ఒక్క అంగుళం పైకి ఎదగగలరు అని అనిపించేటువంటి పరిస్థితులు బాధాకరంగా కనిపిస్తాయి. అందువల్ల పట్టణ గృహ నిర్మాణం అనేటటువంటిది ఒక పెద్ద విషయం. ఏదో ఒక కుటుంబానికి, వ్యక్తికి ఇల్లు ఇవ్వడమనేంత చిన్న విషయం కానే కాదు. ఆవైపునుంచి దీనిని చూడాల్సిఉంది. ఎక్కడ నగరీకరణ ఎక్కువ జరుగుతుందో అక్కడ ఈ గృహ నిర్మాణం అనేటటువంటిది అంతే పెద్ద ఎత్తున మరో రూపంలో గానీ జరగక పోయినట్లయితే ఇదొక రాచపుండుగా మారిపోయేటటువంటి ప్రమాదం ఉంది. ఆంధ్రప్రదేశ్‌కి ఈ ప్రమాదం మరికొంత ఎక్కువగా ఉంది.

గతంలో కట్టినటువంటి ఇళ్లను గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. మా నెల్లూరు పట్టణంలో ఒక పెద్ద గృహ సముదాయాన్ని కట్టారు. ఒక్క దాంట్లో అంటే ఒక్క దాంట్లో కూడా ఒక్కరంటే ఒక్కరు కూడా చేరలేదు. భయంకరమైన అవినీతి. అంతవరకు నిజమే అందరం ఒప్పుకుంటాం. అయితే మీకు అధికారం వచ్చి నాలుగేళ్లయినా కూడా వాళ్లనెందుకు తాకలేక పోయారు ? శిక్షించలేక పోయారు ? ఎందుకు చేయలేక పోయారు ? వాళ్లు చేశారు, వాళ్లు చేశారు అంటే సరిపోతుందేమిటీ ? కానీ నిర్భయంగా కట్టిన వాళ్లందరూ ఇప్పుడిళ్లు కట్టే దాంట్లో కూడా భాగస్వాములనేది అంతే వాస్తవం. ఇది బాధా కరమైనటువంటి విషయం. ఇంకా రెండు మూడు విషయాలు మాత్రమే మాట్లాడి సెలవు తీసుకుంటాను. ఒకటి చాలా నిరుపేదలుగా ఉండి, ప్రభుత్వం కట్టేటటువంటి ఇళ్లకు కావలసిన ప్రాథమిక అవసరాలైన స్థలం కూడా లేకపోతే మీరు శాంక్షన్ చేసినా వాళ్లు ఆ పునాది కూడా కట్టుకోలేరు.

మ.12.40

అధ్యక్షా, పునాదులకు కావాల్సిన నిధులు కూడా వాళ్ల దగ్గర ఉండవు, వాళ్లు తెచ్చుకోలేరు. మేము మా జిల్లాలో ఒక ఊరిలో యానాదులవి 14 ఇళ్లు తగలబడితే వాళ్ల దగ్గరకు వెళ్లాము. వాళ్లకు ఇళ్లు శాంక్షన్ అయ్యాయి. వారిని అడిగితే ఇళ్లయితే శాంక్షన్ అయ్యాయండి అన్నారు. మరి ఎందుకు కట్టుకోలేదంటే అది అయ్యే పని కాదన్నారు. ఇలాంటి వాళ్లకు సంబంధించి మీ దగ్గర మరొక వ్యూహం ఉండాలి. నాకు ఆశ్చర్యం కలిగించిన అంశమేమంటే స్వచ్ఛ భారత్ క్రింద వారందరికీ టాయిలెట్స్ కట్టించారు. కానీ వారికి ఉండడానికి చోటు లేదు, వారి ఇళ్లు తగలబడిపోయాయి. మా ఉపాధ్యాయులందరం కలిసి చందాలు వేసుకుని తలా ఒక బీరువా కొనిచ్చారు. బీరువాలు పంచడానికి వాళ్ల దగ్గరకు వెళ్లాము. వాళ్లని బీరువాలు ఎక్కడ పెట్టుకుంటారని అడిగాను, వాళ్లు చాలా నిర్భయంగా చాలా సులభంగా మరుగుదొడ్లు కట్టించారు కదా సార్ అక్కడ పెట్టుకుంటామన్నారు. అందులో ఎలా పెట్టుకుంటారు లెట్రిన్ సీటు ఉంటుంది కదా అంటే మేము కాంట్రాక్టరుతో మాట్లాడుకుని ఆ సీటు లేకుండా చేసుకుంటాము అన్నారు. ఇది వాస్తవం. ఇందులో వాళ్లను తప్పుపట్టడానికి లేదు, కాంట్రాక్టరును కూడా తప్పు పట్టడానికి లేదు. వాళ్లు ఒక కఠోరమైన జీవనం గడుపుతున్నారు. అలాంటి వాళ్ల విషయంలో ఇప్పుడు మనం పెడుతున్న పథకాలు ఫిట్ కావు. అందువల్ల వాటికి ప్రత్యేకమైన విధానం ఉండాలి. వాళ్లను భాగస్వాములను చేసి అవసరమైతే దాతల్ని, స్వచ్ఛంద సంస్థలను కూడా ముందుకు తీసుకుని వచ్చి ఒప్పించి మనమే పూర్తిగా ఇళ్లను కట్టించి వాళ్లను అందులో చేర్పించే ఒక

విధానం ఉండాలి. ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి సెక్షను గిరిజనులలో చాలా ఎక్కువగా ఉంటుంది. వాళ్లవైపు నుండి కూడా ఆలోచించమని నేను కోరుతున్నాను.

అలాగే పట్టణాలలో దూరంగా ఇళ్లు కట్టించేప్పుడు అందరూ పాచి పనులు చేసుకునేవాళ్లు ఉదయం లేచిన వెంటనే మరలా పట్టణాలలోకి రావాల్సి ఉంటుదనే విషయాన్ని గమనంలో పెట్టుకోవాల్సిన అవసరముంది. మన నగరం శుభ్రంగా ఉండాలని కోరుకుంటాము. శుభ్రంగా ఉండాలంటే వీళ్లందరూ బయటకు వెళ్లాలి. వీళ్లందరూ అనాగరికులు, అపరిశుభ్రంగా ఉండేవాళ్లు, వీళ్లు ఉంటే మన నగరాలు శోభాయమానంగా ఉండవని చెప్పి బయటకు పంపిస్తున్నాము బాగానే ఉంది, వాళ్లు లేకుంటే మాత్రం మనకు తెల్లారదు. ఇది వాస్తవం. మరి అలాంటప్పుడు వాళ్లు పట్టణాలలోకి వచ్చేందుకు ఒక రవాణా సౌకర్యం ఏర్పాటు ఉండే విధంగా కూడా జాగ్రత్తగా ప్లాన్ చేయాలని నేను తెలియజేస్తున్నాను.

అలాగే బహుళ అంతస్తుల భవనాలు గత ప్రభుత్వంలో కట్టారు, ఇప్పుడు కొత్తగా వచ్చిందేమీ కాదు. కాకపోతే కాలం గడిచే కొద్ది ఇంకా కొంచెం మెరుగ్గా కట్టడం జరుగుతోంది. తిరుపతిలో పెద్ద బహుళ అంతస్తు భవనం కట్టారు. నాలుగవ అంతస్తులో ఒక రిక్షా తోలే అతనికి ఇస్తారు, అతను ఏదో ఒక కోడిని పెంచుకోవాలని అనుకుంటాడు. నాలుగవ అంతస్తులో ఉండి కోడిని ఎలా పెంచగలడు? అందువల్ల దాదాపు 90%మంది ఆ ఇళ్లలో చేరినవారు, లేదా ఇళ్లు తీసుకున్న వాళ్లు ఆ ఇళ్లను వదిలేసుకుని మరలా మురికి కాలవల దగ్గరకు రావడం అనేది జరిగిపోతున్న పరిస్థితి వస్తోంది. బహుళ అంతస్తుల భవనాలు కట్టేటప్పుడు ఒకస్థాయి ఉన్నవాళ్లకు మాత్రమే అవి ఇచ్చి, మిగతా వారికి క్రింద ఇళ్లు కడితే తప్ప కుదరదని అనిపిస్తోంది.

అలాగే ఆధునిక నిర్మాణ పద్ధతులు వచ్చాయి. చాలా సంతోషం. మేము కూడా వాటిని స్వాగతిస్తున్నాము. కానీ, ఒక గృహ నిర్మాణం అనేది ఎంతోమందికి ఉపాధి కల్పించే అంశం. ఇటుకలు తయారు చేసేవారికి, బేలర్లకు, కూలీలకు మిగతా వారికి ఉపాధి దానిచుట్టూ ఉంది. ఈ ఉపాధిని మొత్తం మనం తీసేసి ఇళ్లు కట్టడం అనే దానిని ఆధునికమైన పద్ధతిలో నిర్మించేందుకు ఒక కాంట్రాక్టరుకు ఇవ్వడం ద్వారా ఈ ఉపాధి కాస్తా పోలేదా అని నేను ప్రశ్నిస్తున్నాను. కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టేటప్పుడు ఈ వేల కోట్ల రూపాయలలో కొన్ని వందల కోట్ల రూపాయలైనా పేదలకు చేరే ఒక ఆర్థిక వ్యూహం కూడా ఇళ్ల నిర్మాణంలో ఉండడం అనేది అవసరమని నేనైతే అభిప్రాయపడుతున్నాను. చాలా పెద్దయెత్తున ఇళ్లు కట్టడమనేది చాలా సంతోషం. మధ్యతరగతికి సంబంధించి చిన్న చిన్న ఉద్యోగాలు చేసే వారు ఈ పథకాలలోకి రావడం లేదు. అంతేకాదు, వాళ్లు అంతకంటే కొంచెం మంచి ఇళ్లు ఉండాలని కోరుకుంటారు. ఒక పట్టణంలో ఇంటికి స్థలం కొనాలంటే వారి జీవిత కాలమంతా అయిపోతుంది. ఆ పరిస్థితులలో పట్టణాలకు బయట ఉండే స్థలాలను కొంచెం అభివృద్ధి చేసి మధ్యతరగతి వాళ్లకు కూడా కొంత ధర నిర్ణయించి ఇస్తే వాళ్లు కూడా ఇళ్లు నిర్మించుకునేందుకు బ్యాంకులు లోన్లు ఇస్తాయి కాబట్టి ఆ రూపంలో వీళ్లను కూడా చూడాలని నేను అభిప్రాయపడుతున్నాను. ఆ రకమైన పథకమేదీ ఇందులో లేకపోవడం అనేది బాధాకరం.

నిరుపేదలు ఎవరైతే ఉన్నారో వాళ్లకు ఇళ్లను ఏవిధంగా అందించాలనే దాని మీద మరి కొంచెం జాగ్రత్తగా ప్లాన్‌చేయాలని కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

**డా. ఏ.యస్. రామకృష్ణ:** అధ్యక్షా, గృహనిర్మాణంపై మాట్లాడేందుకు అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఈ గృహనిర్మాణానికి చాలా ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. ఇల్లు కట్టి చూడు, పెళ్లి చేసి చూడు అని సాధారణంగా మనం అనుకుంటూ ఉంటాము. మరి అన్ని రాష్ట్రాలలో ఉన్నట్లుగా ఈ రాష్ట్రంలో కూడా సొంత ఇళ్లు లేని పేదవాళ్లు చాలామంది ఉన్నారు. సొంత ఇల్లు అనేది ఒక కల. ఈరోజు ఇల్లు కట్టాలంటే ఎంతకష్టమైన పనో అందరికీ తెలుసు. ఇళ్ల నిర్మాణానికి చోటు కావాల్సి ఉంటుంది. ఇళ్లు కట్టుకోవడానికి అనుమతులు పొందాల్సి ఉంటుంది. దానికి అనేకమైన అవసరాలు ఉంటాయి. ఎన్నో కష్టాలు పడితేగాని, జీవితంలో ఒక్కసారి మాత్రమే ఇల్లు కట్టుకోవడానికి అవకాశముంటుంది. అందుకని ప్రతి పేదవాడికి ఇల్లు కట్టి ఇవ్వాలనేది ఈ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఒక కుటుంబం ఉండడానికి స్థలం ఎంత కావాలి, ప్లింత్ ఏరియా ఎంత కావాలి అనేది పరిశీలిస్తే కొంత మంది ఇళ్లు చూసినట్లయితే చాలా ఆశ్చర్యం వేస్తుంది. ఇందాక గౌరవసభ్యులు నరసింహారెడ్డి గారు చెప్పినట్లు అంబానీ రూ.6000కోట్లతో ఇంటిని కట్టించాడట. అలాగే శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి గారి ఇంటి గురించి అందరికీ తెలుసు. బెంగళూరులో ఎన్ని ఎకరాల స్థలంలో ఆయన ఇల్లు ఉంది, ఎన్ని కోట్లతో ఇల్లు నిర్మించారు, అలాగే హైదరాబాదులో లోటస్‌పాండ్‌లో ఆయన ఇల్లు ఎలా ఉంది అనేది కూడా మనందరికీ తెలుసు. మరి దీనిని బట్టి బాగా డబ్బు ఉన్న కుబేరులకు ఇళ్ల పట్ల అంత ఆసక్తి ఉంటే సామాన్యులకు కూడా కనీసం ఉండడానికి ఇల్లు ఉండాలని అనుకోవడం సహజమైన కోరిక. మరి ఈ కోరికను తీర్చాలనే ఉద్దేశంతో శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాముఖ్యతనివ్వడం అనేది చాలా మంచిది.

1983వ సంవత్సరంలోనే అప్పటి మన రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు ఒక్కో ఇంటికి దాదాపు రూ.6,000/-ఖరీదుతో ఒకలక్షపక్కా ఇళ్లను మంజూరు చేయడం జరిగింది. అప్పటి నుండి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఈ గృహ నిర్మాణానికి అత్యంత ప్రాముఖ్యతనివ్వడం జరిగింది. అప్పటి నుండి ఇప్పటివరకూ చూసినట్లయితే 67.88లక్షల గృహాలు నిర్మించడమనేది జరిగింది. ఈరోజు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఇందాక పెద్దలు చెప్పినట్లుగా అంతిమంగా 10 లక్షల ఇళ్లు పూర్తి చేయాలని, 2018 చివరి నాటికి దాదాపు 5 లక్షల ఇళ్లు పూర్తి చేయాలని తీర్మానించుకోవడం జరిగింది. అంతేకాకుండా ఈ బడ్జెట్‌లో కూడా గృహ నిర్మాణానికి అత్యధికంగా నిధులు కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా మీద్వారా ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేసేదేమంటే – నాకు బాగా గుర్తు, ఒక టీచర్స్ మీటింగులో రిటైర్ అయిన టీచర్స్‌కు కూడా ఇళ్ల నిర్మాణం చేస్తామని ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు. అది సాకారం కావాలని టీచర్స్ కూడా కోరుకుంటున్నారు. ఎందుకంటే ముఖ్యమంత్రి గారు చెప్పిన మాట పత్రికలలో కూడా వచ్చింది. ఈ సందర్భంగా ఒక టీచర్ ఎమ్మెల్సీగా నేను ఏం కోరుకుంటున్నానంటే కొత్త రాజధాని అమరావతిలో టీచర్స్ భవన్ అనే పేరుతో ఒక భవనం ఏర్పాటు చేస్తే బాగుంటుంది. గతంలో ఉమ్మడి

ఆంధ్రప్రదేశ్‌లో టీచర్స్‌కు ప్రత్యేకమైన భవనం లేదు, ఎన్.జి.ఓ.లకు ఒక భవన్ ఉంటుంది, ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు సొంత భవనాలు ఉన్నాయి. కానీ టీచర్స్‌కు మాత్రం ప్రత్యేకంగా ఒక భవనం కూడా లేదు. అమరావతి అనేది ప్రపంచంలోనే పేరుగాంచిన నగరంగా ఆవిర్భవించబోతోందనే విషయం మనందరికీ తెలుసు. దానికి సంబంధించిన చర్యలు ఇప్పుడు మొదలవుతున్నాయి. ఈ కొత్త రాజధానిలో ప్రైమరీ స్కూల్ టీచర్స్‌కు, సెకండరీ స్కూల్ టీచర్స్‌కు లేదంటే ఉన్నత విద్యలో పనిచేసే అధ్యాపకులందరికీ రాజధానికి వచ్చినప్పుడు ఉండేందుకు వీలుగా టీచర్స్ భవన్ నిర్మించాలని మీద్వారా మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. సదరు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకే నేను మాట్లాడడం జరిగిందని తెలియజేస్తూ, ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.12.50

**శ్రీ గౌనివారి శ్రీనివాసులు:** అధ్యక్షా, చాలా సంతోషం. బీదవారికి సంబంధించినటువంటి గృహనిర్మాణ పథకం పైన మాట్లాడే అవకాశం కలగజేశారు, చాలా సంతోషం. ఎన్‌టిఆర్ గారు రాకముందు పరిస్థితి, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక పరిస్థితిని ఒకసారి గుర్తుకు తెచ్చుకుంటే – సూర్య చంద్రాదులు ఇళ్ళల్లో కాపురం ఉండే పరిస్థితి ఉన్నది. 1947వ సంవత్సరంలో మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, 1956వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పటికీ, ఆ రోజు పరిపాలించినటువంటి నాయకులు, ప్రభుత్వాలు కట్టినటువంటి ఇళ్ళను ఒకసారి గుర్తుకు తెచ్చుకుంటే – హంపి శిథిలాలను అయినా చూసి మనం సంతోషపడవచ్చు. కానీ, ఈ యొక్క రాతికూసాలు, దానిపైన వేసినటువంటి తాటాకులు వెళ్ళిపోయిన పరిస్థితిలో వాటిని చూసి మేము బాధపడిన పరిస్థితులను కూడా గుర్తుకు తెచ్చుకుంటూ, 'ఈ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు' అనే నినాదంతో వచ్చినటువంటి మహనీయుడు శ్రీ నందమూరి తారకరామారావు గారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా శాశ్వత గృహనిర్మాణ పథకాన్ని తీసుకురావాలనే ఉద్దేశం ఆయనకు రావడం, ఆరోజున ఎన్నికల మేనిఫెస్టోలో ఫ్లాగ్‌లో పెట్టినట్లు బీదవారి గుడిసెలను చూపెట్టారు. అటువంటి గుడిసె స్థానంలో ఒక శాశ్వత గృహ నిర్మాణం చేయాలనేటటువంటి సంకల్పంతో ఆరోజు శ్రీ నందమూరి తారకరామారావు గారు, ఈరోజున మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ కాల్వ శ్రీనివాసుగారు, అధికారులు అందరూ చాలా చక్కగా కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు. ఇది చాలా మంచి కార్యక్రమం. దీనికి నేను ప్రభుత్వానికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తూ, కొన్ని సూచలను తెలియజేయదలచుకున్నాను.

అధ్యక్షా, ఈ మధ్య నేను గౌరవ మంత్రిగారి కార్యాలయంలోకి వెళ్ళాను. అక్కడ టేబుల్ పైన ఒక మంచి ప్రణాళికను పెట్టుకున్నారు. నేను దానిని చూసి ఫోటో కూడా తీసుకున్నాను. సార్, ఈవిధంగా కాలనీలు కడితే చాలా బావుంటుంది. వీటిల్లో అన్ని సౌకర్యాలు కలగజేసేవిధంగా మీరు మంచి ప్లాన్ చేశారు. ఈవిధంగా చేస్తే బావుందంటే, సైట్లు మనకు కావాలి కదా అని సార్ అన్నారు. ఇన్ని వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చుపెట్టేటప్పుడు గతంలో

సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా భూములను కొనుగోలు చేసి, పేదవారికి ఇళ్ళ పట్టాలను 5 సెంట్లో, పది సెంట్లో ఇచ్చేవారు. తరువాత కాలంలో అది 2సెంట్లు, 3 సెంట్లకు కూడా తగ్గించడం జరిగింది. ఆవిధంగా అక్కడ నిర్మాణాలను చేపడితే బావుంటుంది. గతంలో ఉన్నటువంటి విధానాన్ని కనుక పునరుద్ధరిస్తే, బావుంటుందనే సూచనను తమ ద్వారా ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అదేవిధంగా ఈ గృహనిర్మాణ పథకానికి ఆద్యుడైనటువంటి శ్రీ నందమూరి తారకరామారావుగారి విగ్రహాన్ని కూడా ఆ కాలనీలలో పెట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే, పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి మురికి వాడలలోని ప్రజలు చాలా పేదరికంలో ఉన్నారు. వీరి గురించి చాలామంది సభ్యులు కూడా మాట్లాడారు. అటువంటి వారికి మనం ఏ విధంగానైనా సరే స్థలాలను ప్రక్కకు తీసి, వారికి కూడా ఇళ్ళ నిర్మాణం చేపట్టే విషయం కూడా టేకప్ చేయాలని తమ ద్వారా ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, తమ ద్వారా ఒక విషయాన్ని తెలియజేయదలచుకున్నాను. ఈ మధ్య మండలాలలో పర్యటనలు చేసినప్పుడు శాంతిపురం మండలంలో ఇళ్ళ నిర్మాణాలు కావాలని చెప్పి దాదాపు 2,605 అర్జీలు వచ్చాయి. వాటిని నేను హౌసింగ్ డిపార్టుమెంటు వారికి ఇచ్చి, దానిని సర్వే చేసి వాటి వివరాలను ఇవ్వమంటే, అందులో 520 మంది మాత్రం అర్హత కలిగిన వారని, మిగిలిన వారు అనర్హులని వారి వివరాలను నాకు ఇచ్చారు. అందులో నేను బ్రేకప్ అయిన వారి వివరాలను చూస్తే, 20 శాతం మాత్రమే అర్హులుగా వచ్చారు. 47 శాతం అనర్హులుగా అయ్యారు. వారు ఎందుకయ్యారంటే – ఇందిరమ్మ ఇళ్ళను వారు నిర్మించుకున్నట్లు, దాంతో డబ్బుల్లో పొరపాట్లు జరిగినట్లు, దాంతో వారికి ఇప్పుడు **6point validation** లో వాళ్ళకు ఇళ్ళు వచ్చేటటువంటి అవకాశం లేదని చెప్పడం జరిగింది. కానీ, అందులో చాలామంది బీదవారు ఉన్నారు. నేను తమ ద్వారా గౌరవ మంత్రివర్యులను రిక్వెస్ట్ చేసేది ఏమిటంటే – దీనిపైన కూడా గౌరవ ముఖ్యమంత్రిగారితో మాట్లాడి ఎవరైతే నిజమైన బీదవారు ఉన్నారో, ఆ బీదవారిని గుర్తించి వారికి సరైన న్యాయం చేయాలని తమ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే పదే పదే ముఖ్యమంత్రిగారు చెప్పేది ఏమిటంటే 80 శాతం తృప్తి ప్రజలలోను, బీదవారిలో రావాలని అంటున్నారు. కాబట్టి, అటువంటి బీదవారికి ఇళ్ళు కట్టించే విషయంలో పొరపాటు జరిగి ఉంటే, అంటే ఎవరో మధ్యవర్తులు పొరపాటు చేసి ఉంటే, వాటిని సరిచేసి ఆ బీదవారికి సరైన న్యాయం చేసి వారికి ఇళ్ళు నిర్మించి ఇస్తే బావుంటుందని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఆనాడు సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో శ్రీ నందమూరి తారక రామారావుగారు చెపితే, సమసమాజ స్థాపన చేస్తూ, ఆనందకరమైన సమాజాన్ని చూడాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చాలా మంచి కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో ఈ గృహనిర్మాణ పథకం అనేది ఒక బ్రహ్మాండమైన కార్యక్రమం. ఈరోజున దానికోసం ప్రభుత్వం రూ.2 లక్షలను కేటాయిస్తోంది కాబట్టి, ఈ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోంది. దీనిని ఇంకా కొనసాగించే విషయంలోను, బాగా చేసే విషయంలో

కూడా ముందుకు పోవాలని కోరుతున్నాను. దీనికోసం ఒక ట్రైనింగ్ ప్రోగ్రాంని లబ్ధిదారులకు పెట్టి, ఆ కాలనీల్లో పచ్చదనం పెంచుకోవడం, వర్షపు నీటిని ఏ విధంగా నిల్వ చేసుకోవాలి, మరుగుదొడ్లకు సంబంధించిన నిర్మాణం తదితర అంశాలపైన వారికి ఒక శిక్షణ ఇస్తే బావుంటుందని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. కాబట్టి, వారందరినీ ఒకచోట కూర్చోబెట్టి గృహనిర్మాణ శాఖ ద్వారా మాట్లాడిస్తే బావుంటుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. నాకు మాట్లాడడానికి ఈ అవకాశం కల్పించిన మీకు హృదయపూర్వకంగా నమస్కరిస్తూ, నేను విరమించుకుంటున్నాను.

**శ్రీ చిక్కాల రామచంద్రరావు:** అధ్యక్షా, పేద వర్గాలకు ఇళ్ళు, గూడు కల్పించాలనే ఉద్దేశం మీద తెలుగుదేశం ప్రభుత్వంలో శ్రీ నందమూరి తారక రామారావు గారు ఆ రోజున పక్కా గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అంతకు ముందు ప్రభుత్వంలో ఉండే ఇళ్ళు గాలికి ఎగిరిపోయేలాగా వర్షాలకు నానిపోయి, కూలిపోయేలాగా ఉండే ఇళ్ళు ఉండేవి. అటువంటివి కాకుండా, మంచి పక్కా ఇళ్ళను పేదవారికి నివాసయోగ్యంగా ఉండేవిధంగా అంటే గాలికి ఎగిరిపోయే ఇళ్ళు కాదు, పక్కాగా ఉండాలనే ఉద్దేశం మీద అప్పుడు ఈ పక్కా గృహ నిర్మాణ పథకం అనేది చేపట్టడం జరిగింది. అప్పుడు నేను 1983వ సంవత్సరంలో ఎం.ఎల్.ఎ.గా ఉన్నప్పుడు చాలామంది పేదవారికి ఇళ్ళు ఇచ్చే ఏర్పాట్లు చేయించాము. ఇది చాలా మంచి కార్యక్రమం. ఎందుకంటే, సామాన్యులకు కనీసం తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, ఉండడానికి ఇల్లు ఈ మూడు అంశాలు ఉండాలనేది మనం మానవ హక్కుగా పరిగణిస్తున్నాము. వీటన్నింటిని ప్రభుత్వం కల్పించవలసిన బాధ్యత ఉందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అయితే ఇటువంటి పథకానికి 2004వ సంవత్సరం తరువాత నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు రమారమి సుమారు 14 లక్షల ఇళ్ళవరకు అవి ఎక్కడ ఉన్నాయో కూడా తెలియనటువంటి పరిస్థితి ఉన్నది. దానికి ఇంచుమించుగా రూ.4,000 కోట్లు దుర్వినియోగం అయినట్లుగా రికార్డులు చెబుతున్నాయి. ఇప్పటికీ ఆ ఇళ్ళు ఎక్కడ ఉన్నాయో మనకు తెలియదు. తద్వారా ఎంతోమంది హౌసింగ్ డిపార్టుమెంటులో అధికారులు సస్పెండ్ అయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈనాడు అలాంటి అవకతవకలు జరిగిన విధానాలను చూసి, అటువంటివి కాకుండా, ఒక పద్ధతి ప్రకారంగా, పారదర్శకతతో ఈనాడు పక్కా గృహాలను నిర్మించాలని, పేదవారికి ఇచ్చేటటువంటి ఇళ్ళు ఎక్కడా కూడా మిడిల్‌మెన్ విధానం రాకూడదని, ఆ నిధులు అన్నీ వారి వారి ఖాతాలలోనే పడాలని, వాటికి ఆధార్ నెంబరును అనుసంధానం మరియు జియో ట్యాగింగ్ చేయడం కూడా జరుగుతోంది. ఇందుకు సంబంధించి నాలుగు దఫాలుగా బిల్లులను ఇచ్చే ఏర్పాట్లను ఈ ప్రభుత్వం చక్కగా చేస్తోంది. ఇది చాలా మంచి కార్యక్రమం.

అధ్యక్షా, ఇటువంటి విధానంలో అంటే గతంలో ఎప్పుడూ ఎవరూ పెట్టని విధంగా ముఖ్యమంత్రిగారు ఎక్కడా కూడా పేదవారికి ఇచ్చే గృహాలలో అవినీతి జరగకూడదని, గతంలో ఇలా జరగడం దురదృష్టకరమని అన్నారు. ఈ ప్రభుత్వ హయాములో ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాకూడదని, పేదవారు ఉండకూడదని, సామాన్యులకు నష్టం జరగకూడదనే ఆలోచనతో ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇటువంటి దానిలోనే చెప్పాలంటే

ఈ సంవత్సరం దాదాపుగా 5 లక్షల ఇళ్ళ వరకు పేదవారికి నిర్మించి ఇవ్వడం జరిగింది. రాబోయే సంవత్సరంలో మరొక 5 లక్షల ఇళ్ళను కూడా నిర్మించి ఇస్తామని చెప్పడం జరిగింది. అంటే, 10 లక్షల ఇళ్ళు ఇవ్వడం జరుగుతోంది. ఇంచుమించు ఈ సంవత్సరంలో రూ.4,321కోట్లను కేటాయించడం జరుగుతోంది. మనకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ద్వారా నైతేనేమి ఏ రకంగానైనా కూడా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో దాదాపుగా 6 రకాల గృహనిర్మాణ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది. అందులో మనకు కేంద్రప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు చాలా తక్కువగా వచ్చాయి. 2011వ సంవత్సరంలో సమగ్ర సామాజిక సర్వేను చేస్తే, దానికి 5,79,000ల మందికి ఇళ్ళను నిర్మించాలని,అయితే అందులో అర్హత గల వారు దాదాపు 2,10,000 మందికి మాత్రమే ఇళ్ళను ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం క్రింద మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొంది.

అధ్యక్షా, మన రాష్ట్రంలో ముఖ్యమంత్రిగారు ప్రజాసాధికారక సర్వేను నిర్వహిస్తే అందులో 31,53,000ల మందికి పేదవారికి ఇళ్ళు లేవు. అందులో అర్హత గల పేదవారు సుమారు 20,99,000ల మందికి ఇళ్ళు కావాలని మనకు ఒక అంచనా వచ్చింది. వీటన్నింటిని కేంద్రప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఈ విధంగా మనకు భారీఎత్తున కేంద్రం నుంచి ఇళ్ళు రావలసి ఉంది. మనకు గతంలో ఎంతో భారీ నష్టం జరిగింది. అయితే, గతంలో కంటే మనకు ఇళ్ళు ఇప్పుడు బాగానే ఇస్తున్నారు, బాగానే జరుగుతోంది. పాత బిల్లులు కూడా ఇస్తున్నారు. గతంలో పాత ఇళ్ళు అంటే బేస్‌మెంట్ లెవెల్లో ఉన్న ఇళ్ళకు మరియు వివిధ స్థాయిల్లో నిర్మాణ దశలో ఉన్న ఇళ్ళకు కూడా అంటే రమారమి 2,79,000 ఇళ్ళ వరకు ఈ ప్రభుత్వం అదనంగా రూ.25,000లను మంజూరు చేసింది. ఇది చాలా గొప్ప విశేషం. 2014వ సంవత్సరం కంటే ముందు ఏవైతే ఇళ్ళను నిర్మించి మధ్యలోనే ఆపేశారో, ఆ ఇళ్ళకు కూడా ఈ ప్రభుత్వం అదనంగా డబ్బులు ఇస్తోందంటే ఇది చాలా గొప్ప విశేషం.

అధ్యక్షా, తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేదేమిటంటే – ఈ ఇళ్ళకు సంబంధించిన బిల్లులు నాలుగు దఫాలుగా ఇస్తున్నారు. వాటిలో ఒక బిల్లు మాత్రం సరిగ్గా రావడం లేదని మా దృష్టికి వచ్చింది. అది ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. బిల్లులు మాత్రం ఆలస్యంగా వస్తున్నాయని అన్నారు. వాటిని త్వరగా పేదవారికి ఇప్పించే ఏర్పాట్లు చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. గతంలో కంటే ప్రస్తుతం బిల్లులు బాగా వస్తున్నాయి కానీ, ఈ బిల్లు మాత్రం సక్రమంగా రావడం లేదని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి, ప్రభుత్వానికి కూడా తెలియజేస్తున్నాను. అంతేగాకుండా లెవెలింగ్ ఆఫ్ హౌస్ సైట్స్ డెల్టా ప్రాంతంలో ఎక్కువగా ఉన్నాయి. వీటివలన అక్కడ ఇళ్ళు కట్టుకునే విధానం లేదు. వాటికి సంబంధించి కూడా తగిన ప్రణాళికను వేసుకుని ఎక్కడైతే ఈరకమైన ఇళ్ళకు డబ్బులు ఇవ్వాలో దానికి కూడా ఇవ్వాలని తమ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, మరొక విషయం ఏమిటంటే, స్థలాలు లేనటువంటి పేదవారికి కూడా ఏ రకంగా చేయాలనేది పెద్ద సమస్య అయిపోతోంది. ఎందుకంటే, స్థలాలు ఉన్నవారికి ఇళ్ళు కట్టిస్తున్నారు కానీ, అసలు స్థలం, ఇల్లు లేని నిరుపేదలకు సంబంధించి కూడా ఈ ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. వారికి సంబంధించి ప్రత్యేకమైన కాలనీని

ఏర్పాటు చేసి, వారందరికీ కూడా ఇళ్ళస్థలాలను కేటాయించి, ఇళ్ళను నిర్మించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ధన్యవాదములు.

మ.01.00

**శ్రీమతి పోతుల సునీత (శాసనసభా నియోజకవర్గం):** మన పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు 1983లోనే పేదవారికి ఉండటానికి ఇల్లు, కట్టుకోవడానికి బట్ట, తినడానికి తిండి అనే నినాదంతో ప్రజల్లోకి వచ్చి అన్ని పేద వర్గాల వారికి ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చి వాళ్లందరికి ఎంతో లబ్ధి చేకూర్చి నటువంటి నాయకుడు నందమూరి తారకరామారావు గారు. ఆయన అడుగు జాడలలోనే నడుస్తున్నటువంటి మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ప్రతి పేదవాడికి కూడా ఇల్లు అనేది ఒక కల, ఒక ఆశ కాబట్టి ఆ కలని, ఆశని కలలాగా, ఆశలాగా ఉండకూడదని ప్రతి పేదవారికి ఇల్లు ఉండాలని మన గౌరవ ముఖ్య మంత్రి గారు ఈ మూడు సంవత్సరాల కాలంలో కొన్ని లక్షలమందికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, 2022 నాటికి ప్రతి పేదవాడికి ఇళ్లు నిర్మించాలని ముందుకు వెళుతున్నారు. చేనేతకారులకు కూడా వర్క్ షెడ్డు నిర్మాణానికి రూ.70,000లు అదనంగా కేటాయించవలసిన అవసరం ఉంది. ఇంతకు ముందు వరకే మన గౌరవ సభ్యులు విటపు బాల సుబ్రహ్మణ్యం గారు చెప్పినట్లు ఇప్పటికి కూడా కొన్ని ప్రాంతాల్లో గిరిజనులు, ఎస్సీలు ఇంకా చాలా పేద వర్గాల వారికి ఇళ్ల స్థలాలు లేని పరిస్థితులు ఉన్నాయి. ఇళ్ల స్థలాలు లేని వారందరికి ఇళ్లు నిర్మించి ఇస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఒక రకంగా చెప్పాలంటే మధ్యతరగతి వారందరికి ఇళ్ల స్థలాలు ఉన్నాయి. వారందరికి మన ప్రభుత్వం ఒక సిస్టమ్ ప్రకారంగా జియో ట్యాగింగ్ విధానాన్ని తీసుకొచ్చి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా జరగకుండా పకడ్బందీగా నీతివంతంగా ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలనే సదుద్దేశంతో మన గౌరవ ముఖ్యమంత్రి గారు పని చేస్తున్నారు. ఎందుకంటే గత 10 సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇళ్ల పేరు చెప్పి కొన్ని వేల కోట్ల రూపాయలు ధనార్జన చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. పేదవారి దగ్గర డబ్బులు అయితే తీసుకున్నారు కానీ, ఇళ్లు మాత్రం నిర్మించలేదు. ఈ రోజు అలాంటి వారికి చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఈ రోజు తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి స్థాయిలో గృహాలు నిర్మించాలని బడ్జెట్‌ను కేటాయించింది. కాబట్టి అలాంటి వారు కూడా గృహాలను నిర్మించుకోవాలనే ఆశ ఉంటుంది. అలాంటి వారి గురించి కూడా మనం కొంచెం ఆలోచించాలి. చాలా చోట్ల మాకు వినతులు కూడా వస్తున్నాయి. వాళ్లు ఆశగా ఉండకూడదు. హరిజనులు, ఎస్టీలలో ఇళ్ల స్థలాలు లేని వారు చాలా మంది మన రాష్ట్రంలో ఉన్నారు. వారందరికి ఒక ప్లాన్ ప్రకారం కాలనీని ఏర్పాటు చేసి ఇళ్లు నిర్మించి ఇస్తే చాలా బాగుంటుంది. అలాగే మున్సిపాలిటి, అర్బన్ ప్రాంతాల్లో ఈ రోజు మనం అపార్ట్‌మెంట్స్ చక్కగా కట్టించి ఇస్తున్నాము, అది చాలా మంచి పరిణామం. పట్టణాలకు దూరంగా నిర్మించడం వల్ల వారి రాకపోకలకు కొంచెం ఇబ్బందులుంటాయి. దూరంగా పనులు చేసుకునే వారికి బస్సు సౌకర్యం కల్పిస్తే బాగుంటుంది. మన ముఖ్యమంత్రి గారు పేదవారిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఒక లక్ష్యం పెట్టుకొని పెద్ద స్థాయిలో చేస్తున్నారు కాబట్టి ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే కొన్ని మౌలిక వసతులైన కరెంట్ స్థంభాలు, త్రాగునీటి సౌకర్యం కల్పిస్తే చాలా బాగుంటుందని మంత్రి గారికి చిన్న సూచనను ఇస్తూ ముగిస్తున్నాను.

**శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి:** అధ్యక్షా, ఈ రోజు గృహ నిర్మాణంపై షార్ట్ డిస్కషన్ జరగడం, దానికి మీరు అనుమతించడం చాలా సంతోషం. సొంత ఇంటి సాకారం పేద వాడి నుంచి మధ్య తరగతి వారి వరకు కూడా ఒక పెద్ద వరంగా భావిస్తుంటారు. ఇంట్లో ఉన్న మహిళలు కూడా మనకంటూ ఒక ఇల్లు ఉండాలి కదా అని అంటూ ఉంటారు. నాతో కూడా నా భార్య నిన్న కూడా అన్నారు. అది వేరే విషయం అనుకోండి.

ఈ రోజు గృహనిర్మాణ శాఖా మంత్రి కాల్వ శ్రీనివాసులు గారు ఒక మంచి ప్రకటన చేశారు. గత ప్రభుత్వంలో వారి పేరుతో బిల్లులు మంజూరు చేయించుకుని వారికి ఇప్పుడు ఇళ్ళు లేకపోతే ఎంక్వైరీ చేసి వాళ్లకు మేము ఇళ్లు కట్టిస్తామని చెప్పడం చాలా సంతోషం. ఈ సందర్భంగా వారిని నేను అభినందిస్తున్నాను. మన ముఖ్యమంత్రి గారు నాలుగు సంవత్సరాల్లో దాదాపు 9 లక్షల ఇళ్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ దీర్ఘ లక్ష్యాన్ని ఛేదించడానికి కూడా ఆనాటి కేంద్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి వెంకయ్య నాయుడు గారు ఇతోధికంగా లక్షలాది ఇళ్లు మంజూరు అవ్వడానికి అవకాశం కల్పించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు ఈవెన్ చిన్న చిన్న పల్లెటూర్లలో కూడా ప్రభుత్వ భూములను పరిశ్రమలకు ఇచ్చేసిన తరువాత, ఈ భూములన్ని సంపన్నుల చేతుల్లో ఉన్నాయి. రైతులు, మధ్య తరగతి రైతులు, పేదలు, బడుగులు, బలహీనులు, ఎస్సీలు, ఎస్టీలు, ముఖ్యంగా మైనార్టీలు వీరు ఇళ్లు కట్టుకోవడానికి 175 గజాల స్థలంలో, 750 అడుగుల్లో ప్లాన్ ప్రకారం అనుమతి ఇచ్చారు. అటువంటి స్థలం కూడా లేని వారు చాలా మంది ఉంటున్నారు. ఇప్పటివరకు కూడా ఈ పరిస్థితి ఉన్నది. అందువల్ల ఇంటి జాగాలను కేటాయిండంలో ఇళ్ల స్థలాలను కేటాయించడంలో ఒక ప్రత్యేకమైన ఆలోచన చేయాలి. పట్టణ ప్రాంతాల్లో గానీ, మధ్య తరగతి పట్టణాల్లో గానీ, లేదంటే మండల హెడ్ క్వార్టర్స్‌లో గానీ, పల్లెటూర్లలో గానీ ఇంటి స్థలం లేక ఇల్లుకు నోచుకోని వాళ్లు ఎవరైనా ఉన్నారా అనే దాని మీద సర్వే జరిపిస్తే బాగుంటుందని ఈ సందర్భంగా అభిప్రాయపడుతున్నాను. గతంలో నందమూరి తారక రామారావు గారు ఇళ్లు నిర్మించి ఇచ్చినప్పుడు ఆ పథకం చాలా విజయవంతమైంది. కిరణ్ కుమార్ రెడ్డి గారి కంటే ముందు తరం వారు దాదాపు 8 లక్షల ఇళ్లు కట్టించారు. వాటిపై అనేక ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. తిరుపతి పట్టణంలో దామినీడు ప్రాంతంలో గానీ, మొన్న మన ముఖ్యమంత్రి గారు ఈ మధ్యకాలంలో అలిపిరిలో ప్రారంభించిన మల్టీ పర్పస్ భవనాలు అన్నీ చాలా అద్భుతంగా ఉన్నాయి. కానీ వీటన్నింటిలో ఎవరు ఉంటున్నారు, ఎవరు చేరుతున్నారు, అసలు వారు నిజమైన లబ్ధిదారులేనా అని విచారణ జరిపించాలి. తిరుపతిలో చూసినా, నెల్లూరులో చూసినా, కావలిలో చూసినా ఎక్కడ చూసినా అనేక మంది ఇంకా ఫ్లాట్‌ఫాం పైనే పడుకొని ఉంటారు. మరి వారి సంగతి ఏమిటని దానిపై దర్యాప్తు జరపాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఆ కాలంలో ఇళ్లు పూర్తి కాకుండా మధ్యలో ఆపేసి ఇంక మేము కట్టుకోలేమని చేతులు ఎత్తి వేసిన ఇళ్లు కూడా చాలా ఉన్నాయి. వాటన్నింటిని సర్వే చేయించి వాటికి పూర్తి స్వరూపాన్ని కల్పించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. మన ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పోరేషన్ వాళ్లు ఇచ్చిన లేటెస్టు రిపోర్టు ప్రకారం బేస్‌మెంట్ లెవలల్లో 2014 నుంచి ఇప్పటి వరకు 18,565 పూర్తయినవి.

మ.01.10

ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఇచ్చిన తాజా నివేదికల ప్రకారం బేస్‌మెంట్ లెవల్‌లో 2014వ సంవత్సరం నుండి ఇప్పటివరకూ 18,565 ఇళ్లు పూర్తయ్యాయి. రూఫ్ లెవల్‌లో ఉన్నవి 12,963, రూఫ్ వరకూ పూర్తిచేసినవి 4,28,844 ఉన్నాయి. అన్ని నియోజకవర్గాల్లో ఉన్న లెక్కల ప్రకారం ఐఎస్ఎల్ లావెట్రీతో కట్టిన ఇళ్లు 96,784 తో ఒక మంచి దిశగా ఈ కార్యక్రమం కొనసాగుతున్నది. అయితే అన్ని సౌకర్యాలతో సంపూర్ణంగా పూర్తయిన ఇళ్ల సంఖ్యకు చూస్తే మాత్రం కొంత బాధాకరంగా ఉంటుంది. Below 75,000. వీటన్నింటికీ రకరకాల కారణాలున్నాయి. ఇప్పటికీ గ్రామాలలో ప్రతి పేదవాడికి ఒక ఇల్లు ఇస్తాము, ప్రాంతాలతో, కులాలతో, మతాలతో, రాజకీయ పార్టీలతో సంబంధం లేదని మనం అనుకుంటున్నాము. అయితే, గ్రామాలలో అవ్వనో, తాతనో ఇంట్లో ఉంచి బ్రతుకు తెరువుకోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లి సాయంత్రానికి తిరిగి వస్తున్నారు. అటువంటి వాటిని జన్మభూమి కమిటీలు రికమండ్ చేయలేదని చాలా హౌసెస్ పెండింగ్‌లో ఉన్నాయి. చిత్తూరు జిల్లా గుర్రంకొండలో పసలవాండ్లపల్లె పంచాయతీలో ఒక ఇంట్లో ఒక అవ్వ మాత్రం ఉంది. ఆ ఇంట్లో ఉన్న మిగతావారు పనికోసం బయటకు వెళ్లి సాయంత్రానికి తిరిగి వస్తుంటారు. అందుకని వాళ్లకు ఇల్లు మంజూరు చేయలేదు. అప్పుడు నేను అది గమనించి సంబంధిత హౌసింగ్ అధి కారుల దృష్టికి తీసుకువెళ్లాను.

అధ్యక్షా, సిమెంట్ రేట్లు పెరిగిపోయాయి. ఆఖరికి ఇసుక కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది. సిమెంట్ పరిశ్రమలు 12 శాతం తక్కువ రేటుతో హౌసింగ్‌కు ఇచ్చే ఒప్పందం కూడా ఉన్నది. మరి ఆ ప్రకారం సిమెంట్ ఇస్తున్నారా అని మంత్రిగారిని నేను అడుగుతున్నాను. ఇల్లు కట్టుకునేవారికి డిపార్ట్‌మెంట్‌వారే సిమెంట్ ఇస్తే బాగుంటుంది. గ్రామాలలో ఇళ్లు కట్టుకునేవారికి రూ.1,50,000లు పెంచారు, సంతోషమే. అయితే ప్రస్తుత పరిస్థితులకు ఆ మొత్తం సరిపోదు. దానిని రూ.5,00,000 కు పెంచాలని కోరుతున్నాను. పట్టణ ప్రాంతాలలో రూ.5,00,000లు ఏదైతే మంజూరు చేశారో దానిని పెద్దమనసుతో రూ.7,50,000 లు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను.

హౌసింగ్ విభాగంలో సిబ్బంది కొరత ఉన్నది అధ్యక్షా. ఏ.ఈ. పోస్టులు భర్తీ కావడం లేదు. వర్క్ ఇన్‌స్పెక్టర్ల విషయమైతే పూర్తిస్థాయిలో కొరత ఉన్నది. వీళ్లు లేనందువల్ల ప్లానింగ్, ప్రపోజల్స్, డిజైన్స్, సైట్ ఇన్స్పెక్షన్, బేస్‌మెంట్ లెవల్లో పూర్తి అయినప్పటికీ బిల్లులు రాని పరిస్థితులు ఉన్నాయి కాబట్టి, ఈ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నాను. తిరుపతిలో కూడా జర్నలిస్టులకు ప్లాట్స్ ఇచ్చారు. నెల్లూరులో అలాగే ఇతర పట్టణ ప్రాంతాలలో కూడా జర్నలిస్టులకు ఇళ్లను మంజూరు చేయాలని కోరుతున్నాను. మధ్యతరగతి ప్రజలు కూడా ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ ఇళ్లుకట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారు. వారికి కూడా మంజూరు చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం మంజూరు హౌసింగ్‌కు మంజూరు చేస్తున్న అమౌంట్‌ను రివైజ్ చేయాలని కోరుతున్నాను. ఇప్పటికి కూడా కర్నూలు, చిత్తూరులో కొన్ని కొన్ని ప్రాంతాలలో ఆరోపణలు వస్తున్నాయి. వాటిపై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసినప్పుడే పారదర్శకమైన గృహనిర్మాణం జరుగుతుందని

ఈ సందర్భంగా అభిప్రాయపడుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను.

**శ్రీ రాము సూర్యారావు:** అధ్యక్షా, హౌసింగ్ విషయంపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు నా కృతజ్ఞతలు. పేదలు కష్టపడతారు కానీ, స్థలాలు కొనుక్కోలేరని భారతదేశానికి స్వతంత్ర్యం వచ్చిన తరువాత మొట్టమొదటగా కమ్యూనిస్టులు పేదలకు ఇళ్ల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అటు తరువాత దానిని దివంగత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రాబల్యంలోకి తీసుకువచ్చి విస్తృతంగా ఇళ్ల స్థలాలు ఇవ్వడం మొదలు పెట్టారు. ఆ తరువాత సభ్యులందరూ చెప్పినట్లుగా ఇంటి స్థలాలు కాదు, ఇళ్లే కట్టించి ఇస్తే మంచిదని కీ.శే. ఎన్.టి. రామారావుగారు గృహనిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆనాటినుండి నేటివరకూ కూడా ఇంటి స్థలాలను ఇవ్వడమే కాకుండా ఇళ్లు కట్టించి ఇవ్వడం ప్రారంభమయింది. చాలా సంతోషం. ఆ విధంగా అనేక ప్రభుత్వాలు ఇళ్లు కట్టించాయి. కానీ, ఇంతకుముందు సభ్యులు చెప్పినట్లు దురదృష్టవశాత్తు అసలైన పేదలకు ఇళ్లు లేవు. నోరున్నవాడిదే రాజ్యమనే చందంగా ఎవరైతే పలుకుబడి గలవారున్నారో, ఎవరికైతే ఇళ్లున్నాయో వాళ్లకే ఇళ్లు వస్తున్నాయి. నేను మా శిష్యులతో అలాగే, ప్రజా సంఘాలతో తిరిగినప్పుడు ఎవరైనా తమకు ఇల్లు లేదని అంటే నేను జోక్‌గా ఒక ఇల్లు ఉంటేనేగానీ ఇల్లు రాదు కదా అని అనేవాడిని. చాలా సందర్భాలలో ఆ విధంగానే జరుగుతున్నది. మనప్రభుత్వం ముఖ్యంగా చంద్రబాబునాయుడు గారు అసలైన పేదలకు ఇళ్లు ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నారు. అందువల్ల అధికారులు, ప్రజాప్రతినిధులు దానిపట్ల శ్రద్ధ వహించి అసలైన పేదలను గుర్తించి వారికి ఇళ్లు నిర్మింపచేస్తే అది ఒక రకంగా పుణ్యమని నేను మనవిచేస్తున్నాను. ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లినట్లు అవుతుందని భావిస్తున్నాను.

ప్రభుత్వం కట్టే ఇళ్లలో ఎంతవరకూ లబ్ధిదారులు నివసిస్తున్నారో చూడాలి. అవి వారికి అనుకూలంగా ఉన్నాయా లేదా అనే విషయాలను పరిశీలించాలి. ఇంతకుముందు బాలసుబ్రహ్మణ్యం గారు చెప్పినట్లు ఇళ్లు నిర్మించేటప్పుడు ముఖ్యంగా టాయిలెట్లు ఎంతవరకూ అనుకూలంగా ఉన్నాయని ఆలోచిస్తే, చాలావరకు లోపభూయిష్టంగా ఉన్నాయి. వాటిని సరిచేసి వారు నివసించేందుకు మరియు సుఖమైన జీవనం గడిపేట్లు చేయాలి. అందువల్ల ప్రతివారు నిజాయితీతో నిజమైన పేదవారికి సేవచేసేట్లు ఇళ్లనిర్మాణం చేయాలని, ముఖ్యమంత్రిగారు ఏదైతే ఆశిస్తున్నారో, వారి ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా పేదలకు ఇళ్లు నిర్మించాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డి గూడెం వేగవరం వెళ్లి ఒక నులకమంచం మీద కూర్చుని ఆయన పరిస్థితులను తెలుసుకున్నారు. చాలామంది ప్రజాప్రతినిధులు వారు చెప్పినవి కాకుండా, మందీ మార్బలంతో, డప్పు వాయిద్యాలతో ఊరంతా తిరుగుతూ అసలైన పేదల ఇళ్లకు వెళ్లకపోవడం వల్ల అసలైన పేదలకు ఆ ఫలాలు అందకపోవడం జరుగుతోంది. మనముఖ్యమంత్రిగారు ఏవిధంగా ప్రతి పేద వారి ఇంటికి వెళ్లి వ్యకిగతంగా చూస్తున్నారో, ఆ విధంగా ప్రజాప్రతినిధులు కూడా వెళ్లి చూసి అసలైన పేదలకు ఆ ఫలాలు అందేలా చేయాలని, ఇళ్ల నిర్మాణం కూడా ఆ విధంగా జరగాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**మిస్టర్ డెప్యూటి చైర్మన్ :** హౌసింగ్ మినిస్టర్ గారూ, మాట్లాడండి.

**శ్రీ కాలవ శ్రీనివాసులు:** ధన్యవాదాలు అధ్యక్షా. చాలా సంతోషం. చాలామంది మేధావులు, అనుభవజ్ఞులు, నిత్యం ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలలో మమేకం అవుతూ వాటి పరిష్కారానికి తమవంతు కృషి చేస్తున్న గౌరవ సభ్యులు ఎంతోమంది పేదవాడి సొంత ఇంటి కలలను నిజంచేసే కార్యక్రమం మీద సుదీర్ఘంగా మాట్లాడడం, అనేక సలహాలు, సూచనలు చేయడం సంతోషం. 13 మంది సభ్యులు వారి వారి అభిప్రాయాలను, ఆలోచనలను సభతో పంచుకోవడం ఆహ్వానించదగిన విషయమని నేను భావిస్తున్నాను.

మ.01.20

అధ్యక్షా, పెద్దలు చెప్పినట్లు భారతదేశంలో పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని సంకల్పించిన మహానుభావుడు స్వర్గీయ నందమూరి తారక రామారావుగారు. అప్పటిదాకా దేశంలో, రాష్ట్రంలో అనేక ప్రభుత్వాలను, అనేకమంది ముఖ్యమంత్రులను చూశాము కానీ ప్రభుత్వమంటే కొన్ని కుటుంబాలకు, లేదా కొంతమంది వ్యక్తులకే పరిమితమై పేదవారికి, ప్రభుత్వానికి నేరుగా ఎక్కడా సంబంధ, బాంధవ్యాలు లేని సమయంలో ప్రభుత్వమంటే పేదవాడి గుడిసెముందు ఉండాలని, వారి కనీస సౌకర్యాలు తీర్చగలిగేదిగా ఉండాలని ప్రగాఢంగా విశ్వసించిన నాయకులు నందమూరి తారకరామారావుగారు. అందువల్లే 1983వ సంవత్సరంలో ఆయన ప్రారంభం చేసిన ఈ గృహనిర్మాణ కార్యక్రమం అంచెలంచెలుగా ఎదిగి ఈరోజు దేశానికే ఒక ఆదర్శవంతమైన కార్యక్రమంగా నిలుస్తోంది.

అధ్యక్షా, 1983-84 సంవత్సరంలో కేవలం 6000 యూనిట్ ధరతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఈరోజు గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ.1,50,000, పట్టణ ప్రాంతాలలో అయితే రూ.3,50,000 వరకూ చేరుకుందంటే దీనికి మూల కారకుడు, ఆద్యుడు, బాధ్యుడు నందమూరి తారకరామారావుగారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని మీద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో అనేకమంది పేదలు నేటికీ పక్కా ఇళ్ళు లేక ఇబ్బంది పడుతున్న సందర్భాలు మనం చూస్తున్నాము. కానీ, సాధ్యమైనంతవరకూ ఈ రాష్ట్రంలో 2020 సంవత్సరం నాటికి అర్హులైనవాళ్ళందరికీ పక్కా ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని, అందరినీ వాళ్ళ భార్యా పిల్లలతో స్వంత ఇంట్లో ఆనందంగా గడిపే అవకాశం కల్పించాలని చంద్రబాబునాయుడుగారు ఒక మహత్కార్యాన్ని చేపట్టారు. నేను ఎందుకు మహత్కార్యమంటున్నానంటే సాధారణంగా ఇన్ని వేల కోట్ల రూపాయలు ఒక కార్యక్రమం కోసం, పేదవాళ్ళ కోసం ఖర్చు పెట్టడం చాలా అరుదుగా జరుగుతూ ఉంటుంది. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇది ఒక పవిత్రమైన యజ్ఞంలాగా, ఈరోజు వేల కోట్ల రూపాయల ప్రజల ఆస్తులు మనం సృష్టిస్తున్నామంటే జన జీవనాన్ని ఉన్నత ప్రమాణాలవైపు నడిపించడానికి ఇదొక కీలకమైన ఇంధనమనే చెప్పాలి.

అధ్యక్షా, నందమూరి తారకరామారావుగారు చెప్పినట్లు కూడు, గుడ్డ, గూడు కనీస సౌకర్యాలు. ఇవి లేకపోతే ఏ మనిషీ, ఏ కుటుంబమూ ఆనందంగా ఉండదు. అర్ధాకలితో అలమటిస్తే అది అభ్యుదయ సమాజమని అనిపించదు.

ఈరోజు కేజీ బియ్యానికి ఒక రూపాయే తీసుకుని ఒక మనిషికి నెలకు అయిదు కేజీలవరకూ ఇస్తున్నామన్నా, పేదవాడికి రూ.1,50,000తో స్వంత ఇంటి కలను నిజం చేస్తున్నామన్నా అది తెలుగుదేశంపార్టీకి, పేదవాడికి ఉన్న అవినాభావ సంబంధం, విడదీయరాని బంధమే. ఆదినుంచి అలాగే కొనసాగుతోంది. ఈ దేశంలో చంద్రబాబునాయుడుగారిని మీ జీవిత లక్ష్యం ఏంటి అని ఎవరైనా అడిగితే, పేదరికం లేని సమాజ నిర్మాణమే నా జీవితాశయమని ఆయన ఎప్పుడూ చెప్తుంటారు.

అధ్యక్షా, మనం సాంకేతిక విజ్ఞాన వినియోగంలో ఎన్నో అద్భుతాలు సృష్టిస్తూ, ఎన్నో ఫలితాలను సాధిస్తూ, అనేక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుడుతున్నాము. పరిపాలనా సంస్కరణల విషయంలోఆధునిక, సాంకేతిక విజ్ఞానాన్ని జోడించి ప్రభుత్వాన్ని నడిపిస్తున్న తీరును చూసి దేశమంతా మనవైపు చూస్తోంది. అయినా ప్రపంచానికే ఆదర్శమైన మూలలను మరచిపోకుండా, ఎక్కడా కూడా వాటిని వదిలిపెట్టకుండా, ఇదొక పవిత్ర కార్యక్రమంలా ఈరోజు ఈ ప్రభుత్వం పేదవాడి సంక్షేమం, పేదవాడి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నదనే విషయాన్ని నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, ఒక పెళ్ళి చేయాలన్నా, ఒక ఇల్లు నిర్మించాలన్నా ఆ కుటుంబం పడే బాధ, వారు జీవితకాలంలో సంపాదించుకున్న సొమ్ముతో ఆ కలను నెరవేర్చుకునే క్రమంలో తద్వారా పొందే ఆనందం వర్ణనాతీతం. ఆ నిజమైన ఆనందంలో ఈ ప్రభుత్వం పాలు పంచుకోవాలనీ, ఆ ఆనందాన్ని పేదవాడికి కలిగించాలనే దృక్పథంతో మహానుభావుడు ఎన్.టి.రామారావుగారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తే 2004-05 సంవత్సరంలో యూనిట్ ధర రూ.25,000గా ఉంటే, 2011-12కు రూ.45,000కు, 2013-14కు రూ.70,000కు పెంచారు. అంటే తెలుగుదేశం ప్రభుత్వం రావడానికి ఒక సంవత్సరం ముందు మాత్రమే యూనిట్ ధర రూ.45,000 నుంచి రూ.70,000 వరకూ పెరిగిందనే విషయాన్ని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ రూ.70,000 యూనిట్ ధరను రూ.1,50,000 చేయడం జరిగింది. గతంలో రూ.70,000 యూనిట్ ధరలో రూ.20,500 సబ్సిడీగాను, రూ.47,500 లబ్ధిదారునికి అప్పుగాను ఇచ్చి, మిగిలిన రూ.2000ను లబ్ధిదారుని వాటాగా ఉంచేవారు. పేదవారికి తెలియకుండానే గృహాలు వచ్చాయని రికార్డుల్లో ఉండి, నేలమీద కనబడేది కాదని చాలా మంది సభ్యులు చెప్తున్నారు. ఇలా 14,00,000 ఇళ్ళు రాష్ట్రంలో అసలు కనిపించడంలేదనీ, అసలు ఉన్నాయో, లేదో తెలియడం లేదని, దాదాపు రూ.4200 కోట్లు దుర్వినియోగమైందని చాలామంది ఆందోళన వ్యక్తంచేసిన సందర్భాలను మనం చూశాము. కానీ విచిత్రమేమంటే ఆ పేద వాడికి తెలియకుండానే అతని పేరుతో ఈ అప్పు మాత్రం మిగిలింది. అప్పు అతని పేరుతో రికార్డుల్లో ఉందనే విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, యూనిట్ ధరని ఈరోజు రూ.1,50,000కి పెంచడమేగాకుండా, ఎక్కడా ఒక్కరూపాయి కూడా లబ్ధిదారుడి వాటాకానీ, బ్యాంకురుణంకానీ లేకుండా చేసిన ప్రభుత్వం చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వమని నేను మీకు మనవి చేస్తున్నాను. ఎందుకంటే చాలామంది సభ్యులు యూనిట్ ధర పెంచమని అడిగారు. దానికి నేను ఈ గణాంకాలు మీద్వారా సభ్యులకు మనవి చేయదలచుకున్నాను. చాలా రాష్ట్రాల్లో ఇంత యూనిట్ ధర లేదు. ఉన్నా ఇన్ని లక్షల ఇళ్ళు నిర్మించడం సాధ్యంకాలేదే, 2014 సంవత్సరంలో చంద్రబాబునాయుడుగారు అధికారంలోకి వచ్చిన తరువాత నుంచి ఇప్పటివరకూ 4,20,541 గృహాలకోసం రూ.4592.99 కోట్ల వరకూ ఖర్చు చేశాము. మొత్తం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ గృహనిర్మాణ సంస్థ ద్వారా కానీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ద్వారా కానీ 3,28,965 గృహాలకొరకు దాదాపు రూ.20,000 కోట్ల ఖర్చుతో పూర్తిచెయ్యడానికి ప్రభుత్వం సంకల్పించింది. ఇప్పటిదాకా సుమారు 4,20,541 గృహాలను పూర్తిచేసి రూ.4,592 కోట్ల వరకూ ఖర్చుచేశాము. ఈ ఒక్క సంవత్సరంలోనే మంచి ప్రగతిని సాధించగలిగాము. సుమారు మూడు లక్షల గృహాలు ఈరోజుకి ఇంకా పెరిగి ఉంటాయి. ప్రతి నెలా 30,000కు తక్కువ కాకుండా ఇళ్ళు నిర్మించే బాధ్యతను తీసుకున్నాము. ఇందులో కొన్ని ఇబ్బందులు, సాంకేతికంగా కొన్ని సమస్యలు ఉన్నాయి. బిల్లుల చెల్లింపులో కూడా కొంత జాప్యం జరుగుతున్న మాట వాస్తవమే. కానీ అవన్నీ సాంకేతికపరమైన సమస్యలే కానీ ఇంకేదీ కాదు. మూడు శాతానికి లోబడే ఇలాంటి సమస్యలున్నాయి. సుమారు మూడు లక్షల గృహాలు పూర్తిచేశాము. సుమారు రూ.3200 కోట్ల వరకూ ఖర్చు చేశాము. అలాగే రూ.400 కోట్ల ఉపాధి హామీ నిధులను అనుసంధానం చేసి వాటిని కూడా ఖర్చు చేయడం జరిగింది. మొత్తం వ్యయం తీసుకుంటే సుమారు రూ.650 కోట్ల వరకూ ఖర్చు అయ్యి ఉంటుంది. ఆ బిల్లులన్నీ మనకు రావాల్సి ఉంది కాబట్టి దీంట్లో కొంత తక్కువగా చూపెట్టడం జరిగింది. గత సంవత్సరం గృహనిర్మాణ శాఖకు కేటాయించిన మొత్తం రూ.1714.87 కోట్లు. కానీ ఇప్పటికే రూ.3200 కోట్లు మనం ఖర్చు చేశాము.

మ.01.30

అధ్యక్షా, కానీ ఇప్పటికే సుమారు 3లక్షల ఇళ్లు పూర్తి చేసి రూ.3,200కోట్లు ఖర్చు చేశాం. ఈ సంవత్సరం అయితే మాకు బడ్జెట్ రెట్టింపు చేశారు. ఎందుకు చేశారంటే ప్రజల అవసరాలనిమిత్తం. ముఖ్యంగా పేదవాళ్ల అవసరాలకోసం. వాళ్ల అవసరాలు తీర్చాలి, వాళ్లకు మరింత పెద్ద ఎత్తున మనం సహాయం అందించాలనే ఉద్దేశంతోనే ఈ సంవత్సరం అత్యధికంగా మా బడ్జెటును రెట్టింపు చేసి రూ.3240.52కోట్ల రూపాయలు ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ఇది కాకుండా మా మిత్రులు దీపక్ రెడ్డిగారు చెప్పినట్లుగా ఇంకా రూ.6,000కోట్ల దాకా మాకు వివిధ సంస్థలు హడ్కో గానీ, బ్యాంకుల ద్వారా రుణం తెచ్చుకొని మరి వాటిని ఈ కార్యక్రమం కోసం వెచ్చించడానికి వెసులుబాటు కల్పించారని కూడా మీ ద్వారా నేను మనవి చెస్తున్నాను. అంటే ఎప్పుడూ లేనంతగా అంటే.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ పుట్టినప్పటినుంచి ఇంత బడ్జెట్ కేటాయించలేదు. ఇది 1979 సంవత్సరంలో ఏర్పాటైతే 1983-84 సంవత్సరాల నుంచి కార్యక్రమాలు వేగం పుంజుకుంటే మరి ఇప్పటి దాకా ఈ 13 జిల్లాల ఖర్చు చూసుకుంటే

ఎప్పుడూ కూడా రూ.2,300కోట్లు దాటిన సందర్భం ఏ సంవత్సరంలో కూడా లేదు. ఈ సంవత్సరమే రూ.3,000కోట్లు దాటించాం. అంటే సకాలంలో బిల్లులు చెల్లించడం ద్వారా లేదా అత్యంత పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా లక్షలాది మంది పేదలకు ఈ కార్యక్రమాన్ని వర్తింపచేస్తున్నాం. ఈ రోజు గ్రామీణ ప్రాంతాలలో ఉండే పేదలకు న్యాయం జరుగుతుందనే విషయాన్ని కూడా మీకు నేను మనవి చేస్తున్నాను. చాలా మంది సభ్యులు మరి అనేక ప్రశ్నలు, లేదా సూచనలు ఇవ్వడం జరిగింది. గతంలో అర్థాంతరంగా ఆగిపోయిన ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడానికి అదనంగా రూ.500కోట్లు కేటాయించడం జరిగింది. దాని వల్ల ఈ రోజు రెండు లక్షల ఇళ్లు మనం పూర్తి చేసుకోవడానికి కూడా అవకాశం ఏర్పడుతుంది. ఎందుకంటే వివిధ కారణాల వల్ల, గతంలో ఆ ప్రభుత్వం కేటాయించి ఉండవచ్చు కానీ రూ.70,000 యూనిట్ ధరతో కొన్ని ఉన్నాయి, అంతకు ముందు కేవలం రూ.45,000 యూనిట్ ధరతో కొన్ని ఉన్నాయి. ఇలా తక్కువ యూనిట్ ధరతో మంజూరై, రకరకాలైన కారణాలతో అర్థాంతరంగా నిలిచిపోయిన సుమారు 4,40,000ల ఇళ్లలో ఇప్పటికి 2లక్షల ఇళ్లు కంప్లీట్ చేశాం. ఇంకా 2,40,000ల ఇళ్లుంటాయి. కనీసం 2లక్షల ఇళ్లనైనా ఈ సంవత్సరంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో అదనంగా రూ.500కోట్లు కేటాయించడం జరిగింది. అంటే ఏ దశలో ఆ ఇంటి నిర్మాణ కార్యక్రమం ఆగిపోయి ఉంటుందో అక్కడి నుంచి మిగతా నిర్మాణానికి ఇవ్వాల్సిన డబ్బును ఇస్తూనే అదనంగా రూ.25,000లు ఇవ్వడానికి ముఖ్యమంత్రి గారు అంగీకరించి, రూ.500కోట్లు దాని కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించడం ద్వారా మరి ఆ కార్యక్రమాలను కూడా ముందుకు తీసుకెళ్లడం సాధ్యపడుతుందనే విషయాన్ని మీ ద్వారా సభ్యులకు నేను మనవి చేస్తున్నాను. దీని వల్ల కూడా చాలా మంది మా ఇల్లు పూర్తి కాలేదే మాకు ఈ జన్మలో సొంత ఇంటి కల నెరవేరలేదే అనే బాధ నుంచి వాళ్లను బయటకు తీసుకు వచ్చి వాళ్లకి ఒక మంచి అద్భుతమైన అవకాశాన్ని ఇవ్వడం జరిగిందనే విషయాన్ని కూడా మీకు నేను మనవి చేస్తున్నాను.

అట్లాగే ఈ సంవత్సరం సుమారు 5,64,000ల గృహాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మరి ఇందులో భాగంగా 2019, జనవరి నాటికి మొత్తం మీద 10 లక్షల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ముఖ్యమంత్రి గారు మమ్మల్ని ఆదేశించారు. అట్లాగే పట్టణ గృహనిర్మాణ సంస్థ టిడ్కో (AP Township and Infrastructure Development Corporation) ద్వారా కూడా మరో 5లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. వాటిని కూడా 2019, జనవరి నాటికి పూర్తి చేయాలనేది ప్రభుత్వం సంకల్పం. ఆ రకంగా ఈ గృహనిర్మాణ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలలో అట్లాగే పట్టణాలలో, నగరాలలో చాలా పెద్దఎత్తున కొనసాగుతున్న అంశాన్ని మీకు నేను మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ఇంకా మనకు సహకరించి ఉంటే ఇంకా చాలా పెద్దఎత్తున ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవడానికి అవకాశం ఉండేది. కానీ, దురదృష్టవశాత్తు మనకి కేంద్రం నుంచి రావలసిన సహాయం సక్రమంగా అందని సందర్భంలో ఆ వివరాలను మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. 2011 సంవత్సరంలో సామాజిక ఆర్థిక కుల గణన పేరుతో అప్పటి ప్రభుత్వం చేపట్టిన ఒక సర్వే ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 5,85,808 మంది మాత్రమే ఈ ప్రభుత్వ ఇళ్లకు

అర్హులుగా ఉన్నారు. వాళ్లకు ఇళ్లు నిర్మించి ఇస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హులందరికి ఇళ్లు నిర్మించినట్లవుతుందని ఒక లెక్క తీసుకొచ్చి, దానినే ప్రామాణికంగా తీసుకొని ఆ ప్రాతిపదికనే ఇప్పుడు మమ్మల్ని ప్రతిపాదనలు పంపించమని కేంద్ర ప్రభుత్వం అడుగుతుంది. దీని వల్ల మనకు తీరని నష్టం వాటిల్లుతున్న విషయాన్ని కూడా మీ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇందులో కేవలం 1,23,112 ఇళ్లు మాత్రమే ఇప్పటి దాకా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. దీని వల్ల మన రాష్ట్రం మీద అధిక భారం పడుతుంది. కేంద్రం కూడా మన రిస్క్‌కి వచ్చి 2022 సంవత్సరం నాటికి మరి అర్హులందరికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కేంద్రం సంకల్పం కూడా. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు కూడా దేశంలో ఉండే అర్హులైన పేదలందరికి 2022 సంవత్సరం నాటికి పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని ఒక వాగ్దానం చేశారు. ఎందుకంటే 2016, నవంబరు 25 తేదీన ఆగ్రాలో ఆయన ఈ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కార్యక్రమాన్ని ప్రారంభం చేస్తూ, దేశ ప్రజలకు ఒక హామీ ఇచ్చారు. ఈ దేశంలో ఉన్న అర్హులైన నిరుపేదలందరికి కూడా కేంద్ర ప్రభుత్వం పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తుందని ఒక హామీ ఇచ్చారు. ఒక భరోసా ఇచ్చారు. అందులో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం దగ్గర ఉన్న లెక్కల ప్రకారం సుమారు నాలుగు కోట్ల ఇళ్లు ఈ దేశంలో నిర్మించి ఇవ్వాల్సి ఉంటుందని ఒక లెక్క వాళ్ల దగ్గర ఉంది. అయితే వాళ్లు విధించుకున్న లక్ష్యం 2019, మార్చి నాటికి దేశంలో కోటి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే 2018, మార్చి అంటే ఈ నెలకు కేంద్ర లక్ష్యం 50లక్షల ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే లక్ష్యమైతే, ఇప్పటి దాకా కేవలం 35లక్షల ఇళ్లు మాత్రమే నిర్మించినట్లు మనకు కేంద్ర ప్రభుత్వ లెక్కల ద్వారా తెలుస్తుంది. దేశమంతా 35లక్షల ఇళ్లు నిర్మించుకుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పట్లో 2011 సంవత్సరంలో జరిగిన సామాజిక, ఆర్థిక, కుల గణన వల్ల జరిగిన నష్టం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేవలం 23,000 మంది మాత్రమే ఇళ్లను పూర్తి చేసుకోగలిగారు. దాని వల్ల మనకు చాలా నష్టం వచ్చిందనే విషయాన్ని కూడా మీకు నేను మనవి చేస్తున్నాను. ఎందుకంటే, మనకి ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన గ్రామీణ్ రూపంలో 2016-17 సంవత్సరంలో 72,885 ఇళ్లు మంజూరయ్యాయి. 2017-18 సంవత్సరంలో 48,058 ఇళ్లు మంజూరయ్యాయి. రెండూ కలుపుకుంటే 1,20,943 ఇళ్లు మాత్రమే. దీని వల్ల మనకు చాలా నష్టం వచ్చింది. అదే పక్క రాష్ట్రాలు, చాలా ఇతర రాష్ట్రాలకు పెద్ద ఎత్తున ఇళ్లు మంజూరవుతున్నాయి కానీ, మన దగ్గరకొచ్చేటప్పటికి చాలా సమస్య అవుతుంది. దీని వల్ల మనకు నష్టం వాటిల్లుతుంది. అప్పట్లో పట్టణాభివృద్ధి శాఖా మంత్రిగా గౌరవనీయులు వెంకయ్య నాయుడు గారు ఉండడం వల్ల, మన రాష్ట్రానికి పెద్ద ఎత్తున పట్టణ ప్రాంతాలలో ఉండే పేదలకు ఇళ్లు మంజూరయ్యాయి. దాంట్లో భాగంగా అర్బన్ ప్రాంతాలలో నివసించే పేదలకు సుమారు 5లక్షల పైచిలుకు ఇళ్లను మంజూరు చేశారు. బిఎల్‌సీలో (బెనిఫిషియరీ ల్యాండ్ కన్‌స్ట్రక్షన్) అంటే సొంత స్థలం కలిగివుండి, ఇల్లు నిర్మించుకోడానికి ముందుకొచ్చే పేదలకు 2016-17 సంవత్సరంలో 73,041ఇళ్లు మంజూరైతే మరి ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా 31,400 ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది.

మ.01.40

అలాగే 2017-18వ సంవత్సరంలో మన రాష్ట్రానికి 1,26,939 ఇళ్లు పట్టణ ప్రాంతాలలో ఉండే పేదలకు మంజూరయ్యాయి. రెండూ కలిపితే 1,58,340 ఇళ్లను మంజూరు చేశారు కానీ నిధుల విడుదలలో తీవ్రమైన జాప్యం చేస్తున్నారు. దీనివలన కూడా పట్టణాలలో గృహనిర్మాణం చాలా కుంటుపడే ప్రమాదముంది. రాష్ట్రప్రభుత్వం ఎన్.టి.ఆర్. గృహ నిర్మాణం పేరుతో ప్రతి సంవత్సరం రెండు లక్షల ఇళ్లను నిర్మించేందుకు ఒక యూనిట్ ధర రూ.1.50లక్షలు అయితే అందులో రూ.95,000/-లు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది, మిగిలిన రూ.55,000/-ను ఉపాధి హామీ పథకం నిధులను అనుసంధానం చేసుకుంటున్నాము. అంటే ఇటుకల తయారీకి, గృహ నిర్మాణాలలో పాల్గొనే కూలీలకు ఇచ్చే డబ్బులు, అలాగే మరుగుదొడ్లు నిర్మించడానికి కూలీలకు ఇచ్చే డబ్బును ఉపాధి హామీలో ఇచ్చే నిధుల ద్వారా రూ.55,000/- సమకూర్చుకుని, రూ.95,000/- పూర్తిగా రాష్ట్రప్రభుత్వమే సబ్సిడీ రూపంలో ఇస్తున్నది.

ఇంత తీవ్రమైన ఆర్థిక సమస్యలున్నా, ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతూ ఉన్నా, పేదవారికి ఎక్కడా తక్కువ చేయకూడదనే ఒక మహోన్నతమైన ఆశయంతో ముఖ్యమంత్రి గారు ఈ గ్రామీణ గృహ నిర్మాణ కార్యక్రమానికి ఒక్కొక్క ఇంటికి రూ.95,000/- ఇస్తున్న విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను. కేంద్రం వాటా పట్టణాలలో **Beneficiary led construction Programme** క్రింద సుమారు రూ.3,000కోట్ల రూపాయలు రావాల్సి ఉంటే మనం ఇప్పటికే రూ.1018కోట్లను విడుదల చేయమని అడిగాము. అక్టోబర్‌లోనే యు.సి.లు కూడా సమర్పించాము. ఇప్పటికే రూ.500 కోట్లు ఖర్చు చేశాము. పట్టణ ప్రాంతాలలో బియల్‌సి పథకం క్రింద నిర్మిస్తున్న ఇళ్లకు రూ.500 కోట్లు ఖర్చు చేస్తే రూ.1000కోట్లు ఇవ్వమని అడిగాము. ఎందుకంటే వాళ్లు డబ్బును రిలీజ్ చేస్తే ఆ డబ్బులతో గృహనిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించాల్సిన అవసరముంటుంది. అలాంటి సందర్భంలో మన రాష్ట్ర నిధుల నుండి డబ్బులు ఇచ్చి, రూ.500కోట్లు ఖర్చు చేసి కేంద్రం విడుదల చేయాల్సిన రూ.3,000కోట్లలో మొదటి విడతగా రూ.1018కోట్లు అడిగితే వాళ్లు కేవలం రూ.181కోట్లు ఇచ్చారు. అంటే నిధుల విడుదలలో ఇంత తీవ్రమైన అలక్ష్యం జరిగితే పేదల సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా సాగుతున్న ఈ అద్భుతమైన కార్యక్రమానికి అడ్డంకులు, అవాంతరాలు ఎదురయ్యే ప్రమాదముందని కూడా మీద్వారా మనవి చేస్తున్నాను. ఇది చాలా బాధాకరం, మనకు హక్కుగా రావాల్సిన డబ్బులు, మంజూరు చేసిన నిధులు ఇవ్వమని అడిగినా కూడా తీవ్రమైన అలక్ష్యం ప్రదర్శిస్తున్నారని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ జీవన ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, పట్టణాలలో పేదలకు ఉండాల్సిన ఆరోగ్య విషయంలో, సామాజికంగా వారి హోదా గురించి చెప్పారు. ఇవన్నీ చాలా అవసరం. ఎందుకంటే ఒక ఆదర్శవంతమైన రాష్ట్రం, సమాజం ఆంధ్రప్రదేశ్‌లో ఆవిష్కృతం కావాలంటే ప్రధానమైన అంశాలైన పౌష్టికాహారం అందుతుందా లేదా, అలాగే అతనికి కనీస జీవన ప్రమాణాలు ఉన్నాయా లేవా అనేదానిమీద

ఆధారపడి ఉంటాయి. ఆ జీవన ప్రమాణాలకు అత్యంత కొలమానమైన అంశం సొంత ఇల్లు. ఒక పూట భోజనం లేకపోయినా సరే సొంత ఇంటిలో హాయిగా ఆనందంగా నిద్రపోయే అవకాశముంటుంది. అలాంటి అత్యంత ప్రధానమైన ఇళ్లను ఎవరికోసం నిర్మిస్తున్నామంటే అత్యంత నిరుపేదలు, సమాజంలో తరతరాలుగా దశాబ్దాల కాలంగా ప్రభుత్వ సహాయానికి నోచని వాళ్లు, ఇప్పుడిప్పుడే ప్రభుత్వ అవకాశాలను అందిపుచ్చుకుని వాళ్ల జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకోవడానికి ముందుకు వస్తున్న అభాగ్యులు, బడుగు బలహీన వర్గాల కోసం నిర్మిస్తున్నాము. అందులో రిజర్వేషన్ల ప్రకారం దళితులకు, గిరిజనులకు ఇచ్చిన శాతం కన్నా ఎక్కువగా ఈ ఇళ్ల నిర్మాణంలో వాళ్లు లబ్ధిదారులు అవుతున్నారనే విషయం కూడా మీద్వారా గౌరవ సభ్యులకు మనవి చేయదలచుకున్నాను.

2016-17వ సంవత్సరం నుండి 2017-18వ సంవత్సరం వరకూ ఈ మూడు సంవత్సరాల కాలంలో మొత్తం 6 లక్షల ఇళ్లు రాష్ట్ర ప్రభుత్వం తరపున మంజూరు చేశాము. అందులో 5,59,531 ఇళ్లను లబ్ధిదారులను ఎంపిక చేసి కేటాయించడం జరిగింది. అందులో ఎస్సీలకు 17.1% రిజర్వేషన్లు అమలు చేయాల్సి ఉంటే 95,679 ఇళ్లు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ మేము 1,25,494 ఇళ్లను మంజూరు చేశాము, ఆ శాతం 22.4% అనేది మీద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను. అలాగే ఎస్టీలకు వాళ్ల వాటా క్రింద 5.33% వాటా ఉంటే 29,823 ఇళ్లు వాళ్లకు రావాల్సి ఉండగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాలలోని గిరిజనుల కోసం 40,170ఇళ్లు అంటే 7.17% ఇళ్లను కేటాయించడం జరిగింది. దీనిద్వారా ఎస్సీలకు కేటాయించిన 1,25,494 ఇళ్ల ద్వారా రూ.1882.41కోట్ల ఆస్తులు దళితులకు సొంతం కాబోతున్నాయనే విషయాన్ని కూడా మీద్వారా గౌరవ సభ్యులకు నేను మనవి చేస్తున్నాను. అలాగే గిరిజనులకు 40,170ఇళ్లు మంజూరు చేయడం ద్వారా వారికోసం ఈ రాష్ట్రంలో రూ.602కోట్ల విలువ చేసే ఆస్తులను మేము సృష్టించి ఇస్తున్నాము. ఎందుకంటే సమాజంలో ఈ ప్రగతి ప్రయాణం ఇలాగే కొనసాగితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధికి అసలు, సిసలు చిరునామాగా మారాలి, అలా మారుతుందని ప్రగాఢంగా విశ్వసిస్తున్న నాయకుడు శ్రీనారా చంద్రబాబు నాయుడు గారు. ఆ రకంగా పని చేస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అనే విషయాన్ని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే సందర్భంలో మరొక విషయాన్ని చాలామంది గౌరవ సభ్యులు సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. 2004-14వ సంవత్సరాల మధ్య నిర్మించిన ఇళ్లలో అంటే ఆ మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 41.12లక్షల ఇళ్లు నిర్మిస్తే 2015 ఏప్రియల్ 18వ తేదీ నాటికి ఒక సర్వే చేశాము. జియో ట్యాగింగ్ చేశాము, ఆధార్ అనుసంధానం చేశాము, అందులో 14.4లక్షల ఇళ్లు భూమిమీద కనిపించడం లేదు. కేవలం ప్రభుత్వ బుక్కులలో, అధికారుల లెక్కలలో ఉన్నాయి తప్ప నేలమీద ఆ ఇళ్లు కనిపించడం లేదంటే ఆ ఇళ్లు నిర్మించకుండానే ఎవరో బినామీల పేరుతో అవి స్వాహా చేసి ఉండొచ్చు తప్ప అవి వాస్తవంగా పేదలకు ఆ రకమైన సహాయం చేరలేదనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. దీనివలన రూ.4,150కోట్లు ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని కూడా ప్రాథమికంగా ఒక అంచనాకు వచ్చి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కూడా కొంత ప్రయత్నం చేసింది. అయితే ఇందులో సమస్య ఏమంటే ఆరోజున్న ఇందిరమ్మ కమిటీలు

రేషన్ కార్డులు ఫోటోస్టాట్ తీసుకుని, లేదంటే వారి పేర్లు రాసుకుని, వాళ్ల పేరుతో బిల్లులు చేసుకున్నారు. బిల్లులు చేసుకున్న తరవాత విషయం తెలిసిన కొంతమందికి రూ.5,000/-, రూ.10,000/- ఇవ్వడం జరిగింది. కానీ మొత్తంమీద పేదలకు చాలా చోట్ల న్యాయం జరగకుండా తీవ్రమైన కుంభకోణం జరిగింది. ఒకరకంగా ప్రజాధనాన్ని కొంతమంది దళారులు, అప్పుడున్న కొంతమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దుర్వినియోగం చేశారు.

మ.01.50

అధ్యక్షా, అయితే సమస్య ఎక్కడ వచ్చిందంటే, గౌరవ సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారు కూడా దీని గురించి అడిగారు. మీ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతోంది. పాత ప్రభుత్వంలో చేసిన తప్పులే మీరు ఇప్పుడు చెప్పుకుంటూ పోతారా, అందుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. అది చాలా సమంజసమైన విషయం. కానీ, ఇందుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవడానికి వస్తున్న అడ్డంకులు ఏమిటంటే – ఎవరైతే దళారులు ఉన్నారో, ఎవరైతే ఆ రోజున అధికార పార్టీ నాయకులుగా చెలామణి అయ్యి, వారి పేరుతో పెద్దఎత్తున డబ్బులు కాజేశారో, వాళ్ళ మీద చర్యలు తీసుకోవడానికి చట్టపరంగా, సాంకేతికంగా సాధ్యం కావడం లేదు. దీనిని సమగ్రంగా విచారణ చేసి, బాధ్యులమీద తగిన చర్యలు తీసుకోవాలని శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి ఆదేశాలు ఇచ్చింది. ఈ మొత్తం విధానాన్ని ఆ శాఖకు అప్పచెప్పింది. కానీ, వాళ్ళు కొన్ని జిల్లాలలో తిరిగి పరిశీలన చేశారు. ఇందులో వాళ్ళు దాదాపు 149 గ్రామాలకు వెళ్ళి, దాదాపు 12,089 ఇళ్ళను పరిశీలన చేస్తే అందులో 1262 ఇళ్ళకు సంబంధించి అక్రమాలు జరిగాయని నిర్ధారించారు. అట్లాగే 190 మంది ఇందులో ఇన్‌వాల్వ్ అయ్యారని కూడా నిర్ధారించారు. అలాగే వీటిల్లో రూ.8.4కోట్లు దుర్వినియోగమైందని లెక్క కూడా తేల్చడం జరిగింది. అయితే, ఇందులో ఎవరైతే దళారులు ఉన్నారో వారు ఎక్కడా అధికార పూర్వకంగా ప్రభుత్వ రికార్డుల్లో వాళ్ల పేర్లతో డ్రా చేయలేదు.

అధ్యక్షా, అలాగే అక్కడ గ్రామాలలో, మండలాలలోని ఇందిరమ్మ కమిటీల సభ్యులతో సంతకాలు చేయించుకున్నారు. అలాగే, కొంతమంది అమాయకులైన లబ్ధిదారులతో సంతకాలు చేయించుకున్నారు. ఇప్పుడు ఆ లబ్ధిదారుడికి ప్రభుత్వ ధనం చేరలేదు. అందుకు చర్యలు తీసుకోవాలంటే ఆ లబ్ధిదారుడి మీద తీసుకోవాలి. లేదా అమాయకంగా ఉన్న ఆ డ్వాక్రా మహిళల మీద చర్యలు తీసుకోవాలి. లేదా ఇందులో సహకరించిన గృహనిర్మాణ సంస్థ అధికారుల మీద చర్యలు తీసుకోవాలి. వారి మీద చర్యలు తీసుకోవడానికి అవకాశం లేదు కాబట్టి, గృహనిర్మాణ సంస్థ అధికారుల పైన సుమారు 42 మందిని ఈ విషయంలో డిస్మిస్ చేయడం జరిగింది. అలాగే, ఈ అంశాలకు సంబంధించి 23 మందిని తాత్కాలికంగా తొలగించడం కూడా జరిగింది. అలాగే, మరొక ఇద్దరికి వాళ్ళ గ్రేడ్‌ను తగ్గించడం జరిగింది. ఇందులో దాదాపు 554 కేసులు నమోదయ్యాయి. 113 మంది హౌసింగ్ అధికారుల మీద క్రిమినల్ కేసులను నమోదు చేయడం జరిగింది. అలాగే ఇతర శాఖలలోని 15 మంది అధికారుల పైన కూడా కేసులను నమోదు చేయడం జరిగింది. అప్పుడు ఉన్న 90 మంది పి.ఓల మీద, 25మంది లబ్ధిదారుల మీద కూడా

కేసులను నమోదు చేయడం జరిగింది. రికార్డెడ్‌గా కొంతమంది అనధికారులు 55 మందివరకు దొరికితే వాళ్ళ మీద కూడా కేసులను నమోదు చేయడం జరిగింది.

అధ్యక్షా, ఇందులో సమస్య ఏమిటంటే – విజిలెన్స్ విభాగం కూడా ఇన్ని లక్షల ఇళ్ళను ప్రత్యక్షంగా తిరిగి ఆ లబ్ధిదారులతో వివరాలన్నీ సేకరించి, జరిగిన అక్రమాలను తేల్చడం ప్రాక్టికల్‌గా సాధ్యం కాదు కాబట్టి, దీనిని మేము ముందుకు తీసుకువెళ్ళలేమని వాళ్ళు కూడా నిస్సహాయత వ్యక్తం చేసిన విషయాన్ని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. కానీ, ఎక్కడికక్కడ ఆధారాలు దొరికి ప్రతి సందర్భంలో కూడా చర్యలు తీసుకోవడానికి ఈ ప్రభుత్వం ఎప్పుడూ కూడా వెనుకాడడం లేదు. అలాగే, అట్లాంటి అక్రమాలు ఏ సందర్భంలోనూ, ఎక్కడా పునరావృతం కాకూడదనే ఒక సదుద్దేశంతో అడుగడుగునా ఈ రోజున నూతన సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించుకుని జియో ట్యాగింగ్ ద్వారా అంటే పునాది దశ నుంచి నాలుగు దశలలో జియోట్యాంగింగ్ చేసి ఏ ఊర్లో ఏ లబ్ధిదారుడికి ఏ గృహ నిర్మాణ కార్యక్రమం ఏ దశలో ఉందో ఎక్కడ నుంచైనా చూసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాము. అలాగే, వర్క్ ఇన్‌స్పెక్టర్ దగ్గర నుంచి ఎం.డి. దగ్గర వరకు అందరూ ఆ ప్రోగ్రెస్‌ని మానిటర్ చేసుకుంటూ, అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా, జవాబుదారీతనంగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నాము. దీనివలనే ఈరోజు అక్రమాలు పూర్తిగా నివారించగలుగుతాము. ఎక్కడా ఆరోపణలు రాకుండా జాగ్రత్తలు తీసుకోగలుగుతున్నాము. ఇంకా ఎక్కడైనా, ఎవరైనా అక్రమాలకు పాల్పడినా, లేక లబ్ధిదారుల అమాయకత్వాన్నో, బలహీనతల్నో ఆసరాగా చేసుకుని, అక్కడ ఎవరైనా వాళ్ళతో డబ్బులు తీసుకున్నా ఎందుకంటే నేరుగా ఎవరూ మధ్యదళారులు కానీ, లబ్ధిదారులు కాకుండా, రెండో వ్యక్తికి ఒక్క రూపాయి జమ అయ్యే అవకాశం ఈ కార్యక్రమంలో లేదు. నేరుగా ఆ లబ్ధిదారుని ఖాతాకే మేము డబ్బులను చెల్లిస్తున్న నేపథ్యంలో ఆ లబ్ధిదారులు ఎవరైనా అమాయకులు ఉంటే, వారి అవసరాన్నో, అమాయకత్వాన్నో ఆసరాగా తీసుకుని డబ్బులు తీసుకుంటే అటువంటి వాటిని మా దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు తీసుకుంటామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. తమ ద్వారా గౌరవ సభ్యులకు చెప్పేది ఏమిటంటే, జన్మభూమి సందర్భంలోను, ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ వీటిని విస్తృతంగా ప్రచారం చేస్తున్నాము.

అధ్యక్షా, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక అద్భుతమైన వేదికను 1100 క్రియేట్ చేశారు. ఇది ప్రజలే ముందు అని ఒక వేదికను ఏర్పాటు చేశారు. అందులో ఎవరైనా సరే. వాళ్ళు ఆ లబ్ధిదారుడి పేరు లేదా గృహం మంజూరైన నెంబరు, దాని వివరాలతో ఫిర్యాదు చేస్తే, వెంటనే ఆ ఫిర్యాదు హౌసింగ్ విభాగానికి వస్తుంది. మేము దానిమీద తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. కాబట్టి, ఎక్కడా కూడా అక్రమాలకు తావులేని విధంగాను, అత్యంత పారదర్శకంగాను ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోంది. ఇంకా ఏమైనా అక్కడక్కడా ఇబ్బందులు ఉన్నా వాటిని కూడా పరిష్కరిస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఉపాధి హామీ నిధుల బిల్లుల విడుదలలో కొంత జాప్యం జరుగుతున్న మాట వాస్తవమే. వాటికి సంబంధించి ఈ మధ్యనే డబ్బులు కూడా ఇస్తామని అన్నారు. అలాగే, ఇటుక నిర్మాణాలకు

సంబంధించి కొంతవరకు బిల్లులు పెండింగులో ఉన్నాయి. ఈ మధ్యనే వాటిని విడుదల చేస్తామని చెప్పారు. ఆ నిధులు అందిన వెంటనే వాళ్ళకు కూడా బిల్లులను చెల్లించడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇవే కాకుండా చాలాచోట్ల అంటే గోదావరి జిల్లాలలో స్థలాల చదునుకు సంబంధించి మరి గౌరవ సభ్యులు అడిగారు. దానిని కూడా జిల్లా కలెక్టర్లకు ప్రతిపాదనలను పంపించమని చెప్పాము. అలాగే, గ్రామీణ ప్రాంతాలలో స్థలాలు లేని నిరుపేదలు చాలా మంది ఉన్నారు, వారి గురించి ఈ ప్రభుత్వం ఏమి ఆలోచించిందని అడిగారు. మొట్టమొదటిసారిగా ఈ గృహనిర్మాణ శాఖకు ఈ బడ్జెట్‌లోనే స్థలాల సేకరణకు లేదా చదునుకు, మౌలిక సదుపాయాల కల్పనకు దాదాపు రూ.500కోట్లు ప్రత్యేకంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చారు. తద్వారా ఆ నిధులను వినియోగించుకోవడం ద్వారా వేలాది మంది పేదలకు అంటే వాళ్ళకు స్థలం లేకపోయినా స్వంత ఇంటి కలను నెరవేర్చే దిశగా ఈ ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అదేవిధంగా పట్టణ ప్రాంతాలలో కూడా స్థలాలు లేని పేదలకు ఏహెచ్‌పి అనే కార్యక్రమం ద్వారా మునిసిపల్ శాఖా మాత్యులు శ్రీ పి. నారాయణ గారి సారథ్యంలో నడుస్తోంది. సుమారు నాలుగు లక్షల పై చిలుకు ఇళ్ళ నిర్మాణాన్ని ఇప్పటికే ప్రారంభం చేశారు. ఏ కార్యక్రమం ద్వారానైనా సరే ఏదో ఒక రూపంలో ప్రతి పేదవాడికి స్వంత ఇంటి కలను సాకారం చేయాలి, నిజం చేయాలి, పేదల ముంగిళ్ళల్లో సంతోషాలు నింపాలి, వాళ్ళ కుటుంబాలలో నిజమైన ఆనందాన్ని నింపాలనే ఒక దృఢ సంకల్పంతో ఉదాత్తమైన ఆశయంతో, ఉన్నతమైన లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళుతున్నాము. తప్పకుండా ఈ కార్యక్రమంలో నేను గౌరవ శాసనమండలి సభ్యులను కూడా మనస్ఫూర్తిగా ఈ సందర్భంగా తమ ద్వారా అభినందిస్తున్నాను.

అధ్యక్షా, ఈ మధ్యకాలంలో పెద్దఎత్తున పునాదుల శంకుస్థాపనను అంటే భూమిపూజను చేశాము. ఈ పక్షోత్సవాల పేరుతో 26-02-2018 నుంచి 12-03-2018 వరకు అంటే 15 రోజుల పాటు పెద్దఎత్తున గృహ నిర్మాణ కార్యక్రమాలను ప్రారంభం చేశాము. అందులో చాలామంది ఎం.ఎల్.సి.లు 11 మంది, ఎం.ఎల్.ఎ.లు అయితే 77 మంది, 12 మంది మంత్రులు కూడా ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు. వీరితోపాటు సుమారు 3,000 మంది స్థానిక సంస్థల ప్రతినిధులు, వివిధ హోదాలలో పనిచేస్తున్న అనేకమంది నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇవన్నీ పెద్దఎత్తున మన రాష్ట్రంలో పండగ వాతావరణం లాగా జరిగింది. అక్టోబరు 2వ తేదీన లక్ష ఇళ్ళను ఒకే రోజున ప్రారంభం చేసుకోవడం ఒక చరిత్ర. ఇది గిన్నిస్ రికార్డు. ఆ గిన్నిస్ రికార్డులో కూడా ఎక్కించాలని మేము ప్రతిపాదనలు పంపించాము. ఇలా పెద్దఎత్తున ఈ గృహనిర్మాణ కార్యక్రమాలను చేస్తున్నాం.

అధ్యక్షా, వచ్చేనెల ఏప్రిల్ 20వ తేదీన సుమారు 1,68,000 గృహాలను అదనంగా ప్రారంభం చేసుకోవాలని కూడా మేము భావిస్తున్నాము. దానికి నేను తమ ద్వారా గౌరవ సభ్యులందరికీ మనవిచేస్తున్నాను. పేదవారి కుటుంబంలో నిజమైన ఆనందాన్ని నింపే అసలు సిసలైన పండగ కాబట్టి, అందరూ కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు

కావాలని, అవుతారని ఆశిస్తూ, కోరుకుంటున్నాను. ఇంత మంచి అవకాశం నాకు ఇచ్చిన అధ్యక్షుల వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**మిస్టర్ డిప్యూటి చైర్మన్** : తిరిగి రేపు మార్చి 24, 2018 నాడు ఉదయం గం. 10.00లకు సమావేశమగుటకై సభను వాయిదా వేయడమైనది.

(The House then adjourned at 1.58 p.m. to meet again at 10.00 a.m. on Saturday, the 24th March, 2018.)

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.**